మన సమగ్ర

# ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY








| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| రాజన్న సిరిసిల్ల | బుధవారం | 09.09.2026 | సంపుటి : 01 | సంచిక : 251 | పేజీలు : 12 | వెల : 2/- |
| RAJANNA SIRICILLA | WEDNESDAY | 09.09.2026 | Volume : 01 | Issue :251 | Pages : 12 | Cost : 2/- |





# మీ తల్లిని కాదు.. నా తల్లిని అన్నారు

- ఆవేశం మీకు కాదు.. నాకుండాలి హరీశ్‌రావుపై స్పీకర్ ఆగ్రహం
- మహిళా ఎమ్మెల్యేలపై దాడికి సమాధానం ?చెప్పాలన్న బీఆర్ఎస్
- ఘటనపై పూర్తి నివేదిక కోరామన్న శ్రీధర్ బాబు
- నివేదిక వచ్చిన తర్వాత చర్యలుంటాయన్న స్పీకర్
- స్పీకర్ పై వ్యాఖ్యలకు సమాధానం చెప్పాలన్న కాంగ్రెస్
- స్పీకర్ అంటే తమకు చాలా గౌరవం ఉందన్న హరీశ్ రావు
- తాతా మధు స్పీకర్‌ను ఉద్దేశించి అలా మాట్లాడలేదు
- స్పీకర్ అలా భావిస్తే విచారం వ్యక్తం చేస్తున్నామన్న హరీశ్
- పోలీసులపై కేటీఆర్ దాడి చేశారన్న మంత్రి సీతక్క
- ఈ వివాదాలను ఇంతటితో ఆపాలన్న ఏలేటి
- శాసన సభలోవాడీ వేడి చర్చ

# కేసీఆర్ హత్యకు కుట్రలు : కేటీఆర్



- ఎర్రవెల్లి టూ బోయిన్‌పల్లివరకు రాజకీయ కాక
- కేసీఆర్ ఫామ్‌హౌస్‌ను ముట్టడించిన కాంగ్రెస్ నేతలు
- అడ్డుకున్న పోలీసులు..?మాజీ సీఎం వ్యవసాయ క్షేత్రం చుట్టూ పహారా
- కేసీఆర్‌కు రక్షణగా కదిలిన బీఆర్ఎస్ శ్రేణులు
- రెండు పార్టీల పరస్పర నిరసనలతో ఉద్రిక్తత
- బీఆర్ఎస్ ముఖ్యనేతలను అరెస్టు చేసిన పోలీసులు
- పోలీసుల అదుపులో కేటీఆర్, హరీశ్‌రావు, తదితరులు..సాయంత్రానికి విడుదల
- పాలక, ప్రతిపక్షాలకు వేర్వేరు నిబంధనలా?: హరీశ్‌రావు

**హైదరాబాద్: సెప్టెంబర్ 08 :** అసెంబ్లీ సమావేశాల ప్రారంభం నేపథ్యంలో సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బ్లాక్ టీషర్ట్స్‌తో మొదలెట్టిన నిరసన.. అటు ఇటు తిరిగి చివరకు మంగళ వారం కేసీఆర్ ఫామ్‌హోస్‌ను కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు ముట్టడించే వరకు వెళ్లింది. ఇరుపార్టీల కార్యకర్తల ఆందోళనలతో ఎర్రవెల్లి రణక్షేత్రంగా మారింది. దళితుడైన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మర్కుక్ మండలం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రాన్ని ముట్టడించారు. కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఎర్రవెల్లికి తరలివచ్చారు. మర్కుక్ మండలం వరదరాజ్‌పూర్ గ్రామం వైపు నుంచి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున ఫామ్‌హౌస్ వైపు కదిలారు. పార్టీ జెండాలు పట్టుకుని, డప్పుల మోతల మధ్య కార్యకర్తలు నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. 'కేసీఆర్ డౌన్ డౌన్' అంటూ ఎర్రవల్లి పరిసరాలు రాజకీయ నినాదాలతో మార్మోగాయి. కాగా వరదరాజపూర్ చౌరస్తాలో కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు పోటాపోటీగా రేవంత్‌రెడ్డి, కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేయడంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది.

**భారీగా పోలీసుల మోహరింపు**

కాంగ్రెస్ కార్యకర్తలు ఫామ్‌హౌస్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు భారీగా మోహరించారు. ఫామ్‌హౌస్ పరిసర ప్రాంతాల్లో ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేసి కాంగ్రెస్ శ్రేణులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. నిరసనకారులు ముందుకు వెళ్లకుండా పోలీసులు పలు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించారు.

**గజ్వేల్‌లో సైతం ఉద్రిక్తత**

కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు, పార్టీ శ్రేణులు గజ్వేల్ నుంచి డప్పులతో ఫామ్ హౌస్ వైపు పెద్దఎత్తున బయల్దేరారు. దాంతో పోలీసులు వారిని ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. అలాగే కేసీఆర్‌కు రక్షణగా వెళ్తున్న మిగతా2లో...

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు..



**హైదరాబాద్ 08 :** తెలుగు రాష్ట్రా ల్లో మంగళవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు, ఉరు ములతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హె చ్చరించింది. తెలంగాణలో అనేక జిల్లాల్లో ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్, ఉత్తర జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకా శం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో మెరుపులు, బలమైన గాలులతో కూడిన వర్షాలు, ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మత్స్య కారు లు తీరప్రాంతంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్-2026

- పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి




## ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌లకు సస్పెన్షన్

● సెషన్ మొత్తానికి సస్పెన్షన్ వేటు ● ఇద్దరు ఎమ్మెల్సీలపై చర్యలకు తీర్మానం




## స్పీకర్‌ను పరామర్శించిన సిఎం రేవంత్..




## శాఖలను సమూలంగా మార్చాలని అధిష్ఠానానికి చెప్పా...

- నాకు మంత్రి పదవి ఇవ్వడం అధిష్ఠానం నిర్ణయం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి




## తెలంగాణలో 17 మంది డిఎస్‌పిల బదిలీ



# మీ తల్లిని కాదు.. నా తల్లిని అన్నారు

**హైదరాబాద్, సెప్టెంబర్ 08** :రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో సోమవారం ఉదయం జరిగిన ఘటనలపై మంగళవారం కూడా సభలో వాగ్యుద్ధం జరిగింది. ఆవేశం మీకు కాదు.. నాకు ఉండాలి అంటూ..ఒక దశలో స్పీకర్ ప్రసాద్‌కుమార్.. హరీశ్‌రావుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండో రోజు సభ ప్రారంభమైన వెంటనే నల్లబ్యాడ్జీలతో బీఆర్ఎస్ సభ్యులు హాజరయ్యారు. సీనియర్ మహిళా సభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిని అవమానించిన పోలీసులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సభ్యులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే.. తిరిగి వారిపైనే అక్రమ కేసులు పెట్టారని ఆవేశంగా మాట్లాడారు. రాష్ట్రంలోని యావత్ మహిళలపై జరిగిన దాడిగా దీన్ని పరిగణిస్తున్నామన్నారు. " కలియుగ దుశ్శాసనుడిలా రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. గౌరవ సభ.. కౌరవ సభగా మారింది. ఆనాడు కౌరవులకు పట్టిన గతే రేపు.. కాంగ్రెస్ పార్టీకి పడుతుంది" అని తీవ్రంగా విమర్శించారు.స్పీకర్ ప్రసాద్ కుమార్ జోక్యం చేసుకుని.. హరీశ్‌రావు వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపారు. "మహిళా సభ్యులంటే సభతో పాటు నాకు కూడా గౌరవం ఉంది. మీరు చెబితే నేను వినట్లేదా.. ఎందుకంత ఆవేశం. మీకు కాదు ఆవేశం.. నాకు ఉండాలి. నీ తల్లిని అనలేదు.. నా తల్లిని అన్నారు" అని భావోద్వేగానికి గురయ్యారు. సబితా ఇంద్రారెడ్డి, సునీత, కోవా లక్ష్మి పట్ల తనకు కూడా గౌరవం ఉందన్నారు. నాకున్న ఎనిమిది మంది అక్కా చెల్లెళ్లతో పాటు వారు కూడా తన సోదరీమణులేనని పేర్కొన్నారు. మహిళా సభ్యులపై దురుసు ప్రవర్తనకు సంబంధించి నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామని స్పీకర్ స్పష్టంచేశారు. శాసనసభ వ్యవహారాల మంత్రి డి.శ్రీధర్ బాబు మాట్లాడుతూ... మహిళా సభ్యులపై జరిగిన ఘటనపై రిపోర్ట్ ఇవ్వాలని స్పీకర్ పోలీసులను ఆదేశించారని వివరించారు. మహిళల పట్ల గౌరవం మాకూ ఉందన్నారు. తప్పు జరిగితే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. స్పీకర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే బీఆర్ఎస్ సభ్యులు ఎందుకు ఖండించలేదని నిలదీశారు. స్పీకర్‌ను బెదిరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సభను ఎలా నడపాలనే అంశంపై బెదిరింపు ధోరణిలో మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ ఇలా చేయొద్దు.. అలా చేయొద్దు అని చెప్పడానికి వాళ్లెవరు..?అని ప్రశ్నించారు. అనుకుంటే.. భావిస్తే ఏంటి.. వీడియోల్లో స్పష్టంగా కనిపిస్తోంది కదా?అని హరీశ్‌రావును ఉద్దేశించి ప్రశ్నించారు... మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడిపై నివేదిక ఇవ్వాలని స్పీకర్ ఆదేశించారు.. స్పీకర్‌పై జరిగినదాన్ని పక్కనపెట్టాలని చెప్పటంతోనే ఆ ఘటనను వీరు ఎంత లైట్‌గా తీసుకుంటున్నారో అర్థమవుతుందని చెప్పారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా పోలీసుల ముందు బట్టలు విప్పాల్సిన అవసరమేంటని బీఆర్ఎస్ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ ను దూషించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సోమవారం అసెంబ్లీ గేట్ దగ్గర మహిళా ఎమ్మెల్యేలను ముందు పెట్టింది ఎవరూ.. మహిళా పోలీసుల ముందు బట్టలు విప్పింది ఎవరని ప్రశ్నించారు. స్పీకర్‌ను ఆయన తల్లిని దూషించి ఇప్పుడు లేదని దబాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలీసులపై దాడులు చేయడం సబబేనా అనినిలదీశారు. అసెంబ్లీలో రూల్ తెచ్చిందే మీరు.. మీరే పాటించరా అని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లకారం భాషతో సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇక, తమ చీర లాగారు.. కొట్టారని బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు చెబుతున్నారు.. నిజంగా మహిళా సభ్యులపై దాడి జరిగితే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై కూడా కేసులు పెడతామని చెప్పారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ స్పీకర్‌ను అవమానిస్తే సహించబోమన్నారు. ముందు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఆ వ్యాఖ్యలపట్ల వారికి కనీస పశ్చాత్తాపమే లేదన్నారు. స్పీకర్ పదవిని అవమానించడం అంటే రాజ్యాంగ వ్యవస్థనే అవమానించడమన్నారు. మహిళా ప్రజాప్రతినిధులు మాకు కూడా సోదరీమణులే.. వారిపై దాడిని ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించమని చెప్పారు. ఒకవైపు మహిళలపై జరిగిన ఘటనపై విచారణ కోరుతూ.. మరోవైపు స్పీకర్‌పై వ్యాఖ్యలను సమర్థించడం ఏ న్యాయం?అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో అణగారిన వర్గాల ప్రజలు కూడా ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు. దళిత వర్గానికి చెందిన వ్యక్తి స్పీకర్ స్థానంలో ఉండడాన్ని బీఆర్ఎస్ జీర్ణించుకోలేక పోతోందా?అని ప్రశ్నించారు. చట్టసభల గౌరవాన్ని కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే ఇలా వ్యవహరించడం బాధాకరమన్నారు. దళిత సంఘాలు, ప్రజాసంఘాలు స్పీకర్‌పై వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తు న్నాయని గుర్తు చేశారు. ఇదే అంశంపై ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్యే అనురిద్‌రెడ్డి మాట్లాడారు.బీజేపీ సభ్యులు 22ఏపై చర్చించాలని పట్టుబట్టారు. ప్రజా సమస్యలు చర్చకు రావాలని డిమాండ్ చేశారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ పోడియం ముందు బైటాయించారు. మంత్రి జోక్యం చేసుకుని ఆ అంశంపై ప్రత్యేక చర్చ ఉందని చెప్పారు. వారు, వీరు కలిసి లోపాయికారి ఒ ప్పందంతో స్పీకర్‌పై జరిగిన దాడిని పక్కదారి పట్టిస్తున్నారనిబీజేపీసభ్యులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

# ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌లకు సస్పెన్షన్

**హైదరాబాద్,సెప్టెంబర్ 08** : తెలంగాణ రాజకీయాల్లో అసెంబ్లీ ఆవరణలో చోటు చేసుకున్న వివాదం మరో కీలక మలుపు తిరిగింది. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిపై శాసనమండలి సస్పెన్షన్ వేటు వేసింది. ప్రస్తుత వర్షాకాల సమావేశాలు ముగిసే వరకు ఇద్దరినీ మండలి నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటించారు. ఇద్దరు ఎమ్మెల్సీలను సస్పెండ్ చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు శాసనమండలిలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఆ తర్వాత శాసనమండలి ఛైర్మన్ మూజువాణి పద్ధతిలో ఓటింగ్ నిర్వహించారు. తీర్మానానికి ఆమోదం లభించిన తర్వాత తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిని ప్రస్తుత సెషన్ మొత్తానికి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత మండలి సమావేశాన్ని వాయిదా వేశారు. స్పీకర్‌పై ఎమ్మెల్సీలు చేసిన వ్యాఖ్యల వ్యవహారాన్ని శాసనసభ కూడా తీవ్రంగా పరిగణించింది. తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ తీర్మానం చేసింది. తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ తీర్మానాన్ని శాసనసభలో ప్రవేశపెట్టారు. స్పీకర్ పదవికి గౌరవం తగ్గించేలా వ్యాఖ్యలు చేయడాన్ని శాసనసభ ఖండించింది. సభా మర్యాదలకు విరుద్ధంగా వ్యవహరించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. మహిళల ఎదుట అనుచితంగా ప్రవర్తించారనే ఆరోపణలను కూడా సభ ఖండించింది.

బీఆర్ఎస్ సభ్యుల ప్రవర్తనకు ఆ పార్టీ అధినేత కేసీఆర్ బాధ్యత వహించాలని, స్పీకర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని తీర్మానంలో పేర్కొన్నారు. అసెంబ్లీ ఆమోదించిన తీర్మానాన్ని శాసనమండలి ఛైర్మన్‌కు పంపించారు. దీనిపై మండలిలో మంత్రి శ్రీధర్‌బాబు మరో తీర్మానం ప్రవేశపెట్టగా.. మూజువాణి ఓటింగ్ అనంతరం ఇద్దరు ఎమ్మెల్సీలపై సస్పెన్షన్ నిర్ణయం వెలువడింది. అసెంబ్లీ ఆవరణలో జరిగిన ఘటనకు సంబంధించి తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిలపై పోలీసులు కేసు నమోదు చేశారు.

మంగళవారం ఉదయం వారిని అదుపులోకి తీసుకుని విచారించిన తర్వాత కోర్టులో హాజరుపరిచారు. అయితే నాంపల్లి కోర్టు పోలీసుల రిమాండ్ అభ్యర్థనను తిరస్కరించింది. వ్యక్తిగత పూచీకత్తుతో విడుదల చేయాలని ఆదేశిస్తూ.. ఒక్కొక్కరు రూ.10 వేల పూచీకత్తుతో పాటు రెండు ష్యూరిటీలు సమర్పించాలని సూచించింది. కోర్టు ఆదేశాల మేరకు ష్యూరిటీలు సమర్పించిన తర్వాత ఇద్దరు ఎమ్మెల్సీలు విడుదలయ్యారు.

కోర్టు నుంచి విడుదలైన తర్వాత ఇద్దరు ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిలు శాసనమండలికి హాజరయ్యారు. వారు సభలోకి రావడంపై అధికారపక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తాతా మధు, నవీన్ రెడ్డిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీలు డిమాండ్ చేశారు. ఈ పరిణామాల మధ్యే సస్పెన్షన్ తీర్మానం మండలి ముందుకు వచ్చింది. తమ పార్టీ ఎమ్మెల్సీలపై సస్పెన్షన్ వేటు వేయడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకించింది. తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిలను నిబంధనలకు విరుద్ధంగా సస్పెండ్ చేశారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మండలి ఆవరణలో ఆందోళన చేపట్టారు. సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బైఠాయించారు. ప్రభుత్వం తమ పార్టీ నేతలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

## కేసీఆర్ హత్యకు

# కుట్రలు : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులను సైతం పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గజ్వేల్, ప్రజ్ఞాపూర్, శ్రీగిరిపల్లి, గణేష్‌పల్లి, అల్లిరాజ్ పేట్, సింగరాయపల్లి చౌరస్తా, గౌరారం, పాములపర్తిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు నిరసనకు దిగారు. దీంతో పోలీసులు ఇరు పార్టీల శ్రేణులను చెదరగొట్టారు. **కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యేల అడ్డగింత** ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంగళవారం అసెంబ్లీ నుంచి ఎర్రవెల్లికి బయల్దేరడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసేందుకు వెళ్తున్న వారిని హకీంపేట, బొల్లారం వద్ద పోలీసులు అరెస్టు చేశారు. కేటీఆర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మర్రి రాజశేఖర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, పద్మారావుగౌడ్, కాలేరు వెంకటేశ్, గూడెం మహిపాల్‌రెడ్డి తదితరులను బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, మాణిక్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి తదితరులను జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు విషయం తెలియడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పోలీసు స్టేషన్లకు తరలివచ్చారు.హకీంపేట వద్ద బీఆర్ఎస్ నేతలు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి పర్యవేక్షణలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. మాజీ ముఖ్యమంత్రి నివాసం వద్ద భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా అరెస్టు చేసినట్టు పోలీసు అధికారులు తెలిపారు.

**ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలి : కేటీఆర్**
ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తే ప్రభుత్వం సమాధానం చెప్పకుండా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై దాడులు, అరెస్టులకు పాల్పడుతోందని కేటీఆర్ ఆరోపించారు. బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ వద్ద ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించిన తీరును ఖండించారు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, మహిళలకు రూ.2,500, ఆడపిల్లలకు స్కూటీలు వంటి హామీలు ఏమయ్యాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. హామీల అమలుపై అసెంబ్లీలో ప్రశ్నించాలని కేసీఆర్ తమకు సూచించారని తెలిపారు. సోమవారం అసెంబ్లీలోకి వెళ్లకుండా అడ్డుకున్నారని, మంగళవారం కేసీఆర్‌ను కలిసేందుకు ఎర్రవెల్లి వెళ్తుంటే అడ్డుకున్నారని విమర్శించారు. రానున్న రోజుల్లో ప్రజలే ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారన్నారు.

**పాలక పక్షానికి.. ప్రతిపక్షానికి వేర్వేరు నిబంధనలా? : హరీశ్‌రావు** పాలక పక్షానికి, ప్రతిపక్షానికి వేర్వేరు నిబంధనలు ఉన్నాయా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ నాయకులను ఎర్రవెల్లి వెళ్లకుండా అడ్డుకుంటూ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను మాత్రం అనుమతిస్తున్నారని ఆరోపించారు. తమ పార్టీ అధినేత కేసీఆర్‌ను కలిసే హక్కు తమకు ఉందని, ఎర్రవెల్లి వెళ్లకుండా ఎందుకు అడ్డుకుంటున్నారో పోలీసులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులతో ఆయా పోలీస్‌స్టేషన్ల వద్ద పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరి నాయకులను వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు.

## స్పీకర్‌ను పరామర్శించిన సిఎం రేవంత్..

**హైదరాబాద్: సెప్టెంబర్ 08** :అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఆయన ఛాంబర్‌లో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు కలిసి పరామర్శించారు. సోమవారం అసెంబ్లీ ఎదుట జరిగిన పరిణామాల నేపథ్యంలో స్పీకర్‌ను సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కలు కలిశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు స్పీకర్‌ను వ్యక్తిగతంగా దూషించటంతో స్పీకర్ గడ్డం ప్రసాద్ సోమవారం కంట తడి పెట్టుకున్న దృశ్యాలు చూసి ముఖ్యమంత్రి ఆవేదన చెందారు. మంగళవారం అసెంబ్లీకి రాగానే స్పీకర్ ఛాంబర్‌కు వెళ్లిన సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టిలు స్పీకర్‌ను పరామర్శించి, ఓదార్చారు. సోమవారం జరిగిన సంఘటనలపై వారిద్దరూ విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అండగా ఉంటుందని, బాధ్యులపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటుందని స్పీకర్‌కు వారు హామీనిచ్చారు.


## శాఖలను సమూలంగా మార్చాలని అధిష్ఠానానికి చెప్పా...

**హైదరాబాద్,సెప్టెంబర్ 08** :తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో కేబినెట్ విస్తరణ, మంత్రుల శాఖల మార్పుపై ఊహాగానాలు షికారు చేస్తున్న వేళ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. గాంధీ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం కేబినెట్‌లో ఉన్న మంత్రుల శాఖలన్నింటినీ సమూలంగా పునర్వ్యవస్థీకరించి, కొత్త శాఖలను కేటాయించాలని తాను కాంగ్రెస్ హైకమాండ్‌కు స్పష్టమైన సూచన చేసినట్లు వెల్లడించారు. పీసీసీ అధ్యక్షుడిగా తన పరిధి మేరకు పార్టీ ప్రయోజనాల కోసం ఈ సలహా ఇచ్చానని... దానిపై తుది నిర్ణయం తీసుకోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధిష్ఠానం చేతిలోనే ఉందన్నారు. ఇక తనను మంత్రివర్గంలోకి తీసుకునే అంశంపై స్పందిస్తూ... ఆ విషయాలన్నీ అధిష్ఠానం నిర్ణయానికే వదిలేశానని తెలిపారు. ప్రస్తుతం పార్టీని బలోపేతం చేసే బాధ్యత కలిగిన పీసీసీ అధ్యక్షుడిగా నిరంతరం పనిచేస్తున్నానని పేర్కొన్నారు.

## బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్-2026


**హైదరాబాద్,సెప్టెంబర్ 08** : తెలంగాణ విశిష్ట సంస్కృతి, సంప్రదాయాలకు సజీవ ప్రతీక అయిన బతుకమ్మ పండుగ ప్రాశస్త్యాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడంతో పాటు యువతలోని సృజనాత్మక ప్రతిభను వెలికితీసేందుకు నిర్వహిస్తున్న 'బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ 2026'ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, రోడ్లు-భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎఫ్‌డీసీ ఎండీ జి. ముకుంద రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ రాజ్ కొండా, సెట్విన్ మాజీ ఛైర్మన్ గిరిధర్ రెడ్డిలతో కలిసి సచివాలయంలో ఈ ఛాలెంజ్ అధికారిక పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ... షార్ట్ ఫిలింలు, బతుకమ్మ పాటలు, సృజనాత్మక వీడియోల ద్వారా తమ ప్రతిభను చాటుకోవాలనుకునే యువ ఫిలిం మేకర్లకు ఈ ఛాలెంజ్ ఒక అద్భుత వేదికగా ఉపయోగపడుతుందన్నారు. బతుకమ్మ విశిష్టత, తెలంగాణ సంస్కృతి, జానపద కళలు, సంప్రదాయాలతో పాటు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రతిబింబించేలా షార్ట్ ఫిలింలను రూపొందించవచ్చని తెలిపారు. ఈ పోటీల్లో యువ దర్శకులు, విద్యార్థులు, ఔత్సాహిక కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటాలని ఆకాంక్షించారు.

## గణేశ్ మండపాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి: సజ్జనార్



**హైదరాబాద్,సెప్టెంబర్ 08** : గణేష్ మండపాలు ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్ స్పష్టం చేశారు. గణేశ్ మండపాల వివరాలను ఉత్సవ నిర్వాహకులు ముందస్తుగానే ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. నిర్వాహకులు పోలీస్‌పోర్టల్. టిఎస్‌పోలీస్.జిఓవి.ఇన్/ ఇన్‌డెక్స్. హెచ్‌టిఎం పోర్టల్‌ను సందర్శించి తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. చివరి నిమిషం వరకు వేచి చూడకుండా అధికారిక పోర్టల్ ద్వారా సమాచారం అందించి హైదరాబాద్ సిటీ పోలీస్ కు సహకరించాలని కోరారు. మండపాల ఏర్పాటు, నిమజ్జన వివరాలు ముందుగానే తెలిస్తే ఆయా ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, తగిన భద్రతాను పోలీసులు ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు.

## తెలంగాణలో 17 మంది డిఎస్‌పిల బదిలీ



**హైదరాబాద్,సెప్టెంబర్ 08** : రాష్ట్ర పోలీసు శాఖలో 17 మంది డిప్యూటీ సూపరింటెండెంట్స్ ఆఫ్ పోలీస్ (డిఎస్‌పి)లకు బదిలీలు, పోస్టింగులు కల్పిస్తూ డిజిపి సి.వి ఆనంద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ బోర్డు సిఫారసుల మేరకు ఈ బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బదిలీ అయిన అధికారులను సంబంధిత యూనిట్ అధికారులు వెంటనే రిలీవ్ చేసి, కొత్త పోస్టింగ్ ప్రదేశాల్లో విధుల్లో చేరేలా ఆదేశాలు జారీ చేశారు. వెయిటింగ్‌లో ఉన్న డిఎస్‌పి కె. బాలకృష్ణారెడ్డిని మల్కాజిగిరి సైబర్ క్రైమ్స్ ఏసిపిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న ఎస్.జీ. శివశంకర్‌ను డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.ఎస్‌కె. అబ్దుల్ రహ్మాన్‌ను జయశంకర్ భూపాలపల్లి డిసిఆర్‌బి ఫంక్షనల్ వర్టికల్స్ డిఎస్‌పిగా నియమించారు. ఏ. రవి కుమార్‌ను జగిత్యాల డిసిఆర్‌బి ఫంక్షనల్ వర్టికల్స్ డిఎస్‌పిగా పోస్టింగ్ ఇచ్చారు. బి. నందిరామ్ నాయక్‌ను డిజిపి కార్యాలయంలోని డిజి కంట్రోల్ రూమ్ డిఎస్‌పిగా, బి. సోమ్నారాయణ్ సింగ్‌కు టిజిపిఏ డిఎస్‌పిగా పోస్టింగ్ ఇచ్చారు. జె. వెంకటేశ్వర్‌రావును మెదక్ డిసిఆర్‌బి ఫంక్షనల్ వర్టికల్స్ డిఎస్‌పిగా, బి. కిషన్ కుమార్‌కు హైదరాబాద్ సిటీ సెక్రటేరియట్ సెక్యూరిటీ ఏసిపిగా పోస్టింగ్ ఇచ్చారు. ఎల్. రమేశ్ కుమార్‌ను హైదరాబాద్ సిటీ సిటిసి ఏసిపిగా నియమించారు. ఎన్. శ్రీనివాస్‌రెడ్డికిసంగారెడ్డి డిసిఆర్‌బి ఫంక్షనల్ వర్టికల్స్ డిఎస్‌పిగా పోస్టింగ్ ఇచ్చారు.కదరు వెంకట్‌రెడ్డిని టిజిపిఏ డిఎస్‌పిగా నియమించారు. కొమట్ల సుబ్బరామిరెడ్డికి హైదరాబాద్ సిటీ సిసిఎస్ అండ్ డిడి ఏసిపిగా పోస్టింగ్ ఇచ్చారు. ఎస్. సుదర్శన్‌ని హైదరాబాద్ సిటీ సిసిఎస్ అండ్ డిడి ఏసిపిగా నియమించారు. ఎన్. శంకర్‌కుహైదరాబాద్ సిటీ సెక్రటేరియట్ సెక్యూరిటీ ఏసిపిగా పోస్టింగ్ ఇచ్చారు. పీ. విజయ్ కుమార్‌ను వెస్ట్ జోన్ రోడ్ సేఫ్టీ డిఎస్‌పిగా నియమించారు. కె. భాస్కర్‌కు టిజిపిఏ డిఎస్‌పిగా పోస్టింగ్ ఇచ్చారు. ఎం. వెంకట నర్సయ్యను సిఐడి డిఎస్‌పిగా నియమించారు. కొత్తగా పోస్టింగ్ పొందిన అధికారులు తమ రిలీవ్ అనంతరం వెంటనే విధుల్లో చేరి, సంబంధిత ఉన్నతాధికారులకు ఛార్జ్ రిపోర్టులు సమర్పించాలని డిజిపి ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

ప్రజావాణి
తెలుగు దినపత్రిక
బుధవారం, సెప్టెంబర్ 09, 2026


# ఆర్థికంగా మహిళలు అభివృద్ధి చెందాలి

- గ్రామ సర్పంచ్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు సత్యనారాయణ
- నర్సాయపల్లిలో ఉచిత కుట్టుమిషన్ కేంద్రం ప్రారంభం




**మద్దూరు సెప్టెంబర్ 8, ప్రజా వాణి,**మాస్ వెల్ఫేర్ మినిస్ట్రీస్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మండలంలోని షాలేము ప్రార్థన మందిరం నరసాయపల్లి గ్రామ సర్పంచ్ మండల ఫోరం అధ్యక్షుడు శనిగరం సత్యనారాయణ,సంఘ సేవకులు అందె విజయ్ కుమార్ మరియు చేర్యాల మండల బిఆర్ఎస్ మండల మాజీ సెక్రటరీ కోతిదాసు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అన్ని వర్గాల మహిళలు ఈ ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని ఉపయోగించుకొని తమ కాళ్ళపై నిలబడి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.గ్రామ పంచాయతీ సెక్రటరీ కిరణ్, నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో పాస్టర్ సామ్యూల్, బ్రదర్ కుమార్, జాన్ వెస్లీ, ప్రభాకర్, మోజస్, పలువురు గ్రామస్తులు,మహిళలు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లా టూరిజం నోడల్ అధికారిణిగా అనూష

- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (08 సెప్టెంబర్ 26):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జిల్లా టూరిజం నోడల్ అధికారిణిగా జిల్లా పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న గ్రూప్ -1 అధికారిణి అనూషకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ, జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం రోజు ఉత్తర్వులు విడుదల చేసారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ నిర్వహించిన సమావేశంలో పర్యాటక రంగం అభివృద్ధి చేయాలనే సంకల్పంతో భద్రాద్రి జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి కోసం అనుషను నియమించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పర్యాటక ప్రాంతాలను గుర్తించి, ప్రణాళికలు రూపొందించి, వాటి ప్రతిపాదనలు సిద్ధం చేసి, ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందిస్తూ, పర్యాటక అభివృద్ధికి నోడల్ అధికారి పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం పర్యాటక అధికారిగా ఉన్న పరాధామ రెడ్డి జిల్లా యువజన, క్రీడల అధికారిగా కొనసాగనున్నారని ఆయన తెలిపారు.

# చలో వరంగల్.. జాతీయస్థాయి ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ సమావేశాన్ని జయప్రదం చేయాలి



**దండేపల్లి, సెప్టెంబర్ 8 (సక్రమ ప్రజావాణి):**ఈ నెల 9న వరంగల్‌లో నిర్వహించనున్న జాతీయస్థాయి ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ సమావేశాన్ని విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని మండలాల ఇన్‌చార్జులు, సీనియర్ నాయకులు, మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.సమావేశానికి హాజరయ్యే వారు నల్ల ప్యాంటు, తెల్ల చొక్కా ధరించి, ఉదయం 10 గంటలలోపు క్రమశిక్షణతో సభా ప్రాంగణానికి చేరుకోవాలని సూచించారు. కాజీపేటలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్ వేదికగా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.మండల సీనియర్ నాయకులు, మండల బాధ్యులు సమన్వయంతో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

# ఓటీపీ చెబితే.. ఖాతా ఖాళీ!

- సైబర్ మోసాలపై అప్రమత్తతే శ్రీరామరక్ష





**చెన్నారావుపేట సెప్టెంబర్ 08 ప్రజావాణి**సెల్‌ఫోన్ చేతిలో ఉందని ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా బ్యాంకు ఖాతాలోని నగదు క్షణాల్లో మాయమయ్యే ప్రమాదముందని ఎఫ్ఎల్సీ కోఆర్డినేటర్ భాస్కరచారి హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని పదహారు చింతల గ్రామపంచాయతీ ఆవరణలో ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్‌బీఐ సహకారంతో మహిళలు, వ్యాపారులు, యువత, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.సైబర్ క్రైమ్ రిసోర్స్ పర్సన్ రమేష్ మాట్లాడుతూ.. ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్, బ్యాంకు వివరాలు ఎవరికీ చెప్పొద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు.'డిజిటల్ అరెస్ట్' పేరుతో వచ్చే బెదిరింపులకు భయపడకుండా, మోసానికి గురైన వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.బ్యాంకింగ్, పొదుపు, బీమా, రుణాలు, యూపీఐ, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ విక్రమ్, అధికారులు, ప్రజాప్రతి నిధులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండపల్లిలో ప్రారంభమైన రైతు గుర్తింపు కార్డుల నమోదు కార్యక్రమం



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి సెప్టెంబర్ 08 (ప్రజావాణి):**ఎండపల్లి మండల పరిధిలోని రైతులందరికీ రైతు గుర్తింపు కార్డుల (ఫార్మర్ ఐడి) నమోదు కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వేగవంతంగా సాగుతోంది. అర్హులైన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ గుర్తింపు కార్డును పొందాలని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ) కామల్ల మహేష్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ సంక్షేమ పథకాలు పొందడానికి రైతు గుర్తింపు కార్డు అత్యంత కీలకమని తెలిపారు. ముఖ్యంగా పీఎం కిసాన్ పథకం లబ్ధి పొందడానికి, భవిష్యత్తులో ఎరువులను ఆన్‌లైన్ ద్వారా సులభంగా బుక్ చేసుకోవడానికి ఈ కార్డు ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. ఇప్పటివరకు నమోదు చేసుకోని రైతులు వెంటనే తమ సమీపంలోని 'రైతు వేదిక'ను సందర్శించి, సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను (ఏఈఓ) కలవాలని సూచించారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకొని కార్డు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారితో పాటు ఏఈఓ లు సందీప్, లావణ్య, మౌనిక తదితరులు పాల్గొని, రైతులకు కార్డు విశిష్టతపై పూర్తి వివరాలను అందించారు.

# కూనవరం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని తీర్మానం పదవికాలం ముగియనున్న ప్రజా ప్రతినిధులకు ఘనసన్మానం

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం సెప్టెంబర్ 8**పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం కూనవరం మండలంలో నెలకొన్న తీవ్ర వర్షాభావం పరిస్థితులు లను దృష్టిలో పెట్టుకొని మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని మండల ప్రజా పరిషత్తు సర్వసభ సమావేశం లో ఏకగ్రీవంగా తీర్మానించింది సోమవారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వర్షపాతం కారణంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు సమావేశానికి జడ్పిటిసి ఎంపీటీసీ సభ్యులతో పాటు ఎంపీడీవో వివిధ శాఖల మండల అధికారులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఈనెల 23న పదవీకాలం ముగియనున్న మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు జెడ్పిటిసి ఎంపీటీసీ సభ్యులుకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు గత ఐదేళ్లుగా మండల అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేసిన ప్రజా ప్రతినిధులను సాల్వతో పూలమాలలు జ్ఞాపికాలతో ఘనంగా సత్కరించారు అభివృద్ధిలో భాగ్యస్వామ్యం సన్మాన కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు తమ అనుభవాలను పంచుకున్నారు పదవీకాలంలో మండల అభివృద్ధికి తమ వంతు కృషి శేషమని ప్రజల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా పనిచేశామని తెలిపారు ప్రజల నుంచి లభించిన ఆధార అభిమానులను ఎప్పటికీ





మరువలేమని పేర్కొన్నారు సన్మాన కార్యక్రమం అనంతరం అధికారిక సమావేశం ప్రారంభమైంది ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో సకాలంలో వర్షాలు కురకపోవడంతో వరి మొక్కజొన్న పత్తి తదితర పంటలు దెబ్బతిన్నయని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు వర్ష ప్రభావం పరిస్థితుల్లో కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయిరని సభా దృష్టికి తీసుకువచ్చారు మండలంలోని పలు గ్రామాలు తాగునీటి ఎద్దడి ప్రశుగానశీ కొరత కూడా ఏర్పడిందని సభ్యులు తెలిపారు రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం తక్షణమే పరిజ్ఞానంలోకి తీసుకొని సహయ చర్యలు చేపట్టాలని కోరారు మండలంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కూనవరం మండలాన్ని వెంటనే కరువు మండలం గా ప్రకటించాలని సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు కరువు మండలంగా ప్రకటించి రైతులకు ఇన్పుట్ సబ్సిడీ పంట నష్టపరిహారం అందించడంతో పాటు ఉపాధి హామీ పనులను విశిష్టంగా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరాలని నిర్ణయించారు సమావేశంలో చేసిన తీర్మానం ప్రతిదీ జిల్లా కలెక్టర్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తున్నట్లు మండల పరిషత్ అధ్యక్షుడు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆశీర్వాదం తాసిల్దార్ ధర్మేంద్ర డిప్యూటీ ఎంపీడీవో జగన్నాధ రావు జడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీ సభ్యులు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది

# అక్రమ ల్యాబ్‌ల దందా వెనుక ఆర్ఎంపీల హస్తం: ప్రభుత్వ ఆసుపత్రుల నుండి ప్రైవేట్ దోపిడీకి రూట్ మ్యాప్!

- వెంకటాపురం, వాజేడు మండలాల్లో వికృతరూపం దాల్చిన 'మెడికల్ సిండికేట్'... కనీస అర్హత లేని ల్యాబ్‌లతో గిరిజనుల ప్రాణాలతో అడ్డగోలుగా చెలగాటం!

**వాజేడు/ (నూగూరు, వెంకటాపురం) (ప్రజావాణి):**ఏజెన్సీ ప్రాంతాలైన వెంకటాపురం, వాజేడు మండలాల్లో వైద్య రంగాన్ని ఆవహించిన అక్రమ దందా భయంకర స్థాయికి చేరింది. మారుమూల గిరిజన గ్రామాల అమాయకత్వాన్ని, రోగుల ఆరాటాన్ని ఆసరాగా చేసుకుని వికృత రీతిలో ప్రైవేట్ ల్యాబ్‌ల సామ్రాజ్యం విస్తరిస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాల లేమిని, స్థానిక ఆర్ఎంపీ డాక్టర్ల నెట్‌వర్క్‌ను వాడుకుంటూ, కనీస విద్యా అర్హత కూడా లేని వ్యక్తులు నిర్వహించే ల్యాబ్‌లకు రోగులను మళ్లించి లక్షలు దండుకుంటున్నారు. ఈ రెండు మండలాల్లో సాగుతున్న ఈ మెడికల్ దోపిడీ నెట్‌వర్క్‌ను చూసి స్థానిక ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురవుతున్నారు.

ఆర్ఎంపీల జోక్యం -- అక్రమ కమీషన్ల పర్వం

ఈ అక్రమ ల్యాబ్‌ల వ్యాపారం వెనుక కొందరు స్వార్థపరులైన స్థానిక ఆర్ఎంపీ డాక్టర్ల హస్తం స్పష్టంగా కనిపిస్తోంది. సరియైన వైద్య విద్య అర్హతలు లేని ఈ ఆర్ఎంపీలు, రోగులకు చిన్నపాటి జ్వరం వచ్చినా భయాందోళనలకు గురిచేసి, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ ల్యాబ్‌లకు పంపుతున్నారు. ల్యాబ్ యజమానులు ఇచ్చే 40 శాతం నుండి 50 శాతం వరకు ఉండే అక్రమ కమీషన్లకు ఆశపడి, రక్త, మూత్ర పరీక్షల పేరుతో




గిరిజనులను ఈ దొంగ ల్యాబ్‌ల వైపు మళ్లిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద రోగులకు కూడా అక్కడే ఉండే కొందరు సిబ్బంది పరోక్షంగా బయటి ప్రైవేట్ ల్యాబ్‌ల చిరునామాలు ఇస్తుండడం ఇక్కడి దుస్థితికి నిదర్శనం.

10వ తరగతి చదివిన వారే 'ల్యాబ్ టెక్నీషియన్లు'!

ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్లినికల్ ల్యాబ్ నడపాలంటే నిర్వహించే వ్యక్తికి కనీసం డిఎమ్ఎల్‌టి లేదా బి.ఎస్సీ (ఎమ్ఎల్‌టి) విద్యార్హత తప్పనిసరి. ప్రతి మెడికల్ రిపోర్టుపైనా ఎంబిబిఎస్ లేదా ఎమ్డి (పాథాలజీ) డాక్టర్ సంతకం ఉండాలి. కానీ, వాజేడు, వెంకటాపురం మండలాల్లోని ప్రైవేట్ ల్యాబ్‌లలో పదో తరగతి కూడా సరిగ్గా పూర్తికాని అసిస్టెంట్లే రక్త నమూనాలు సేకరించి, పరీక్షలు చేసి అడ్డగోలుగా రిపోర్టులు ఇచ్చేస్తున్నారు. ల్యాబ్ పరికరాలను శుభ్రపరిచే కనీస పరిజ్ఞానం కూడా లేకపోవడంతో, తప్పుడు రిపోర్టుల ఆధారంగా తప్పుడు మందులు వాడి అనేకమంది గిరిజనులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవల లేమి -- ప్రైవేట్‌లో అడ్డగోలు దోపిడీ

రెండు మండల కేంద్రాల్లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పిహెచ్‌సి) అన్ని రకాల వైద్య పరీక్షలకు అవసరమైన కిట్లు, పూర్తిస్థాయి టెక్నీషియన్లు అందుబాటులో లేకపోవడం ఈ దొంగ ల్యాబ్‌లకు వరంగా మారింది. తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం ప్రకారం డిఎమ్‌హెచ్ఓ రిజిస్ట్రేషన్, గ్రామ పంచాయతీ ట్రేడ్ లైసెన్స్, బయో-మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అగ్రిమెంట్ ఏమీ లేకుండానే ల్యాబ్‌లు వెలుస్తున్నాయి. బోర్డులపై ప్రభుత్వ రేట్ల పట్టిక ప్రదర్శించకుండా, రూ.150 లోపే పూర్తయ్యే సాధారణ బ్లడ్ టెస్టులకు రూ.800 నుండి రూ.1500 వరకు వసూలు చేస్తూ గిరిజన కుటుంబాలను అప్పుల పాలు చేస్తున్నారు.

జిల్లా యంత్రాంగం తక్షణమే ఉక్కుపాదం మోపాలి!


గిరిజన ప్రాంత ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వెంకటాపురం, వాజేడు మండలాల్లోని అక్రమ ల్యాబ్‌లు, వాటి వెనుక ఉన్న ఆర్ఎంపీ సిండికేట్‌పై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డిఎమ్‌హెచ్ఓ), ఐటీడీఏ అధికారులు తక్షణమే ఆకస్మిక దాడులు నిర్వహించాలని రెండు మండలాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అర్హత లేని ల్యాబ్‌లను సీజ్ చేసి, నిర్వాహకులపై, వారికి సహకరిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే సంపూర్ణ ఉచిత ల్యాబ్ సేవలను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని బిగ్గరగా కోరుతున్నారు

# సుప్రీంకోర్టు కీలక తీర్పు...

- వృద్ధుల ఆస్తి నుంచి పిల్లలను గెంటివేయవచ్చు..

**తెలంగాణ స్టేట్ బ్యూరో/మన ప్రజావాణి (08 సెప్టెంబర్ 26):** తల్లిదండ్రుల సంరక్షణ, గౌరవాన్ని కాపాడేందుకు వారి ఆస్తి నుంచి పిల్లలను ఖాళీ చేయించే పూర్తి అధికారం సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునళ్లకు ఉందని స్పష్టం చేసిన సర్వోన్నత న్యాయస్థానం. వృద్ధుల పోషణ, రక్షణ, ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు అవసరమైతే తల్లిదండ్రుల సొంత ఆస్తి నుంచి వారి పిల్లలను లేదా, బంధువులను ఖాళీ చేయించే (ఎవిక్షన్) పూర్తి అధికారం సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునళ్లకు ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం-2007 ప్రకారం ఏర్పాటైన ట్రిబ్యునళ్లకు ఈ అధికారాలు ఉంటాయని సర్వోన్నత న్యాయస్థానం పునరుద్ఘాటించింది. ఈ మేరకు జస్టిస్ పి.ఎస్. నరసింహా, జస్టిస్ అలోక్ అరాధేలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం కీలక తీర్పును వెలువరించింది. సీనియర్ సిటిజన్స్ యాక్ట్ కింద అధికారులకు ఆస్తుల నుంచి పిల్లలను ఖాళీ చేయించే అధికారం లేదంటూ, అలహాబాద్ హైకోర్టు గతంలో ఇచ్చిన ఉత్తర్వులను ధర్మాసనం రద్దు చేసింది. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోకు చెందిన రవికాంత్ గుప్తా అనే వృద్ధుడి కేసును విచారించిన న్యాయస్థానం ఈ నిర్ణయాన్ని ప్రకటించింది.

లక్నోలో గుప్తా స్వార్జితంతో నిర్మించుకున్న నివాస గృహంలో ఆయనతో పాటు, కుమారుడు, కోడలు నివసిస్తున్నారు. అయితే, గుప్తా యొక్క 81 ఏళ్ల వృద్ధ తల్లిని (కుమారుడి బామ్మను) ఇంట్లో ఉండేందుకు కుమారుడు అనుమతించకపోవడమే కాకుండా, వేధింపులకు గురిచేయడంతో ఆమె వృద్ధాశ్రమానికి వెళ్లాల్సి వచ్చింది. దీంతో గుప్తా 2022లో 2007 చట్టం కింద జిల్లా మేజిస్ట్రేట్ వద్దకు వెళ్లి కుమారుడిని ఇల్లు ఖాళీ చేయించాలని పిటిషన్ దాఖలు చేశారు. ఆ ఆస్తి పూర్తిగా గుప్తా స్వార్జితమని గుర్తించిన సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ (ఎస్డీఎం), ఇంట్లో అల్లర్లు సృష్టిస్తూ, బామ్మను గెంటివేసినందుకు గాను కుమారుడిని తక్షణమే ఇంటి నుంచి ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.





అనంతరం జిల్లా మేజిస్ట్రేట్ సైతం ఆ ఉత్తర్వులను సమర్థించారు. దీనిపై కుమారుడు, కోడలు అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించగా, ఈ చట్టం కింద పిల్లలను ఖాళీ చేయించే అధికారం అధికారులకు లేదంటూ, ఎస్డీఎం ఉత్తర్వులను హైకోర్టు కొట్టివేసింది. దీనిని సవాలు చేస్తూ గుప్తా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై సమగ్ర విచారణ జరిపిన సుప్రీంకోర్టు ధర్మాసనం హైకోర్టు తీర్పును తప్పుబట్టింది. చట్టంలోని సెక్షన్ 7 కింద ఏర్పాటైన ట్రిబ్యునళ్లకు సెక్షన్ 8 ప్రకారం సివిల్ కోర్టు అధికారాలతో విచారణ జరిపే హక్కు ఉందని, అలాగే సెక్షన్ 27 ప్రకారం సివిల్ కోర్టుల జోక్యంపై నిషేధం ఉందని ధర్మాసనం గుర్తుచేసింది. ఏదైనా చట్టం ఒక ట్రిబ్యునల్‌కు న్యాయపరిధిని కల్పించినప్పుడు, ఆ చట్ట ఉద్దేశాన్ని నెరవేర్చడానికి మరియు ఆదేశాలను అమలు చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకునే అంతర్లీన అధికారం కూడా ట్రిబ్యునల్‌కు ఉంటుందని స్పష్టం చేసింది. సమాజం నాగరికత ఎంతటిదో అది తన వృద్ధులకు ఇచ్చే గౌరవం, భద్రత, ఆత్మగౌరవంలోనే ప్రతిబింబిస్తుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. రాజ్యాంగంలోని అధికరణ 21, 41లు ప్రతి ఒక్కరూ గౌరవప్రదంగా జీవించే హక్కును కల్పించాయని, వయసు పైబడటం అనేది నిర్లక్ష్యానికి, అభద్రతకు కారణం కాకూడదనే ఉద్దేశంతోనే పార్లమెంటు ఈ సంక్షేమ చట్టాన్ని రూపొందించిందని పేర్కొంది. తల్లిదండ్రుల సంరక్షణ, గౌరవానికి విఘాతం కలిగించే పరిస్థితులు ఏర్పడినప్పుడు వారి ఆస్తి నుంచి సంతానాన్ని ఖాళీ చేయించడం తప్పనిసరి చర్య అవుతుందని చెబుతూ, ఎస్డీఎం ఇచ్చిన ఎవిక్షన్ ఉత్తర్వులను సర్వోన్నత న్యాయస్థానం పునరుద్ధరించింది.

# వినాయక మండపం నిర్వాహకులకు అవగాహన సదస్సు

- ఎస్సై ప్రమోద్ కుమార్



**పెద్దవంగర సెప్టెంబర్ 08 ప్రజావాణి..**రాబోయే వినాయక చవితి సందర్భంగా, గత సంవత్సరం గణేష్ మండపాలు ఏర్పాటు చేసిన నిర్వాహకులకు మంగళవారం పెద్దవంగర పోలీస్ స్టేషన్లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.మండపం ఏర్పాటు చేసే ప్రతి నిర్వహకులు తెలంగాణ పోలీస్ ద్వారా ఏర్పాటు చేసిన ఆన్లైన్ పోర్టల్లో ఇంటిమేషన్ ఫామ్స్ సబ్మిట్ చేయాలి.గణేష్ ని ఆగమనానికి మరియు నిమజ్జనానికి పోయే సందర్భంలో ఎటువంటి పరిస్థితుల్లో డీజేలకు అనుమతి లేదని తెలియజేయడం జరిగింది.గణేష్ మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని.గణేష్ మండపం వద్ద ఏ సందర్భంలో అయినా కనీసం ముగ్గురు వ్యక్తులు ఉండాలని.గణేష్ మండపం వద్ద ఎలక్ట్రిసిటీ సంబంధించిన సమస్యలు రాకుండా విద్యుత్ శాఖ వారి అనుమతి తీసుకొని మండపానికి విద్యుత్ తీసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది.నిమజ్జనం ఊరేగింపు సందర్భంలో మద్యపానం సేవించి వాహనాలను నడపడం గాని, అల్లర్లు చేయడం కానీ చేయకూడదని తెలియజేయడం జరిగింది.

# గోదావరి పుష్కరాల పనులను సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- రోడ్ల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం, ఆలయాల అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలి
- గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 08, ప్రజావాణి:**గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రోడ్ల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం, దేవాదాయ ఆలయాల అభివృద్ధి, భూసేకరణ, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, పార్కింగ్, కేశఖండనం, అన్నదానం తదితర అంశాలపై సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గోదావరి పుష్కరాల కోసం ప్రధానంగా రోడ్ల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం, దేవాదాయ ఆలయాల అభివృద్ధి పనులతో పాటు భక్తులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.పుష్కరాల కోసం ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.25 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ పనులు టెండర్ దశలో ఉన్నాయని, టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పనులను సుమారు నాలుగు నెలల్లో పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.మంథని ఆలయాల సమూహ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఈ నిధులతో 15 అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. గౌతమేశ్వర, సురబాండేశ్వర, ఓంకారేశ్వర, త్రిబంధేశ్వర, మహాలక్ష్మి తదితర ఆలయాల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనట్లు తెలిపారు.ఇప్పటికే 10 పనులకు టెండర్లు ఖరారయ్యాయని, డిజైన్ ఆమోదాలు పూర్తయ్యాయని, అవసరమైన పత్రాల ప్రక్రియ కూడా పూర్తయిందని తెలిపారు. కాబట్టి క్షేత్రస్థాయిలో పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. శంకుస్థాపన కోసం పనులు నిలిపివేయాల్సిన అవసరం లేదని, శంకుస్థాపన కార్యక్రమం తరువాత నిర్వహించినప్పటికీ ముందుగా గ్రౌండ్ లెవల్ పనులను ప్రారంభించాలని స్పష్టం చేశారు.అభివృద్ధి పనులు అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో చేపట్టాలని సూచించారు. పనుల సందర్భంగా రహదారులు, తాగునీటి పైప్‌లైన్లు, డ్రైనేజీలు దెబ్బతిన్నట్లయితే వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించారు. అవసరమైన విద్యుత్ లైన్లు, విద్యుత్ స్తంభాల తొలగింపు వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని తెలిపారు.గోదావరి పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలను ముందస్తుగా ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులు పెద్ద సంఖ్య లో తలనీలాలు సమర్పించే అవకాశం ఉన్నందున కేశఖండనం కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అన్నదాన మండపాల ఏర్పాట్లను కూడా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.రోడ్ల అభివృద్ధి, ఆలయాల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం తదితర పనులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. భూసేకరణకు సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ప్రభుత్వానికి పంపినందున వాటిపై నిరంతరం ఫాలోఅప్ చేస్తూ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.సాధారణంగా భూసేకరణ ప్రక్రియకు సుమారు 90 రోజుల సమయం పడుతుందని, అయితే పుష్కరాలకు తక్కువ సమయం ఉన్నందున స్థానిక రైతులతో అధికారులు, ప్రజాప్రతినిధులు స్నేహపూర్వకంగా చర్చించి వారి సహకారం తీసుకోవాలని తెలిపారు. అవసరమైన భూమిని త్వరగా అందుబాటులోకి తీసుకువచ్చి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పార్కింగ్ కోసం అవసరమైన భూమిని రైతుల నుంచి తాత్కాలికంగా లీజుకు తీసుకోవాలని, సంబంధిత రైతులకు ఒక సీజన్ కౌలు చెల్లించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఘాట్ల నిర్మాణానికి అవసరమైన భూమిని వెంటనే సంబంధిత శాఖలకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఘాట్ల నిర్మాణానికి అవసరమైన భూమి ఇప్పటికే ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తయినందున స్థానిక రైతులతో సఖ్యతగా చర్చించి, ప్రజాప్రతినిధుల సహకారంతో భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూమికి సంబంధించిన చెల్లింపులు కూడా త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గోదావరిలో అవసరమైన నీటి లభ్యతకు సంబంధించి డీ-సిల్టింగ్ తదితర పనులను కూడా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఘాట్ల నిర్మాణ పనులకు అవసరమైన చర్యలను ముందుగానే పూర్తి చేసి పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు.క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్య కారణంగా పనులు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అవసరమైన డిజైన్ మార్పులకు సంబంధించిన ఆమోదాల కోసం సంబంధిత శాఖలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ అనుమతులను త్వరగా పొందాలని ఆదేశించారు.ఓదెల ఆలయ అభివృద్ధికి సంబంధించిన డిజైన్‌ను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. మంథని పట్టణంలోని ఇతర అంతర్గత రోడ్ల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను కూడా సిద్ధం చేయాలని తెలిపారు. ఈ పనులను వచ్చే సంవత్సరం చేపట్టేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఘాట్ల నిర్మాణం పూర్తయిన అనంతరం జనవరి చివరి లేదా ఫిబ్రవరి నుంచి ఘాట్ల సుందరీకరణ పనులను ప్రారంభించేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. తాగునీరు, మున్సిపల్ పారిశుధ్య పనులకు మంజూరైన నిధులను సక్రమంగా వినియోగించేలా అవసరమైన పనులను ప్రతిపాదించి, త్వరగా చేపట్టాలని సూచించారు.గోదావరి పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా అన్ని శాఖల అధికారులు ముందస్తు కార్యాచరణతో పనిచేయాలని, ప్రజాప్రతినిధుల సహకారంతో పనులను వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మంథని ఆర్‌డీఓ సురేష్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ఏ.డి.సుప్రియ, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కలకు కాంగ్రెస్ భరోసా

- లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ ఫారాలు అందజేత



**డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 8, ప్రజావాణి** :పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా కురవి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో నలుగురు లబ్ధిదారులకు మండల సీతమ్మ, మండల ఉపేంద్ర, మండల సరిత, నెరుసుల నాగలక్ష్మిలకు ప్రొసీడింగ్ ఫారాలు అందించారు. కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు రాజేందర్ నారాయణ కుమార్, మంగళవారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ...డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో అర్హులైన పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించాలనే సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకుని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కురవి ఉప సర్పంచ్ ఎర్ర నాగేశ్వరరావు, మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేష్ వేద, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు తరాల కళావతి, మాజీ వార్డు సభ్యుడు బానోత్ లక్ష్మణ్ నాయక్, బి. యల్. ఎ, సంగెం నాగరాజు, తరాల వీరన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తిని సత్తయ్య, బుక్క నాగరాజు పాల్గొన్నారు.

# రాయికల్ మండలంలో టెక్నికల్ సిబ్బంది కొరత

- 32 పంచాయతీలకు ఇద్దరు టెక్నికల్ అసిస్టెంట్లు దిక్కు



**రాయికల్; సెప్టెంబర్ 08(ప్రజావాణి)** :ఉపాధి హామీ పథకం (విబీ-జీ రాంజీ) అంటే పేదలకు ఉపాధి భరోసా. కానీ జగిత్యాల జిల్లాలో అతిపెద్ద మండలమైన రాయికల్ లో ఆ భరోసా టెక్నికల్ సిబ్బంది కొరతతో కుంటుపడుతోంది. జిల్లాలోనే 32 గ్రామ పంచాయతీలతో అతిపెద్ద మండలమైన రాయికల్ లో ఐదుగురు టెక్నికల్ అసిస్టెంట్లు ఉండాల్సిన చోట కేవలం ఇద్దరు మాత్రమే పనిచేస్తున్నారు. దీంతో పనుల పర్యవేక్షణ, కొలతలు, బిల్లుల తయారీలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.అదేవిధంగా ముగ్గురు కంప్యూటర్ ఆపరేటర్లు ఉండాల్సిన చోట ఒక రెగ్యులర్, మరొక అవుట్ సోర్సింగ్ ఆపరేటర్ మాత్రమే ఉండడం వల్ల ఆన్ లైన్ నమోదు, మస్టర్లు, వేతనాల చెల్లింపుల్లో జాప్యం జరుగుతోంది.మండల కేంద్రానికి చివరి గ్రామాలు 20 నుండి 28 కిలోమీటర్ల దూరంలో ఉండడంతో ఇద్దరు టీఏలు అన్ని గ్రామాలను కవర్ చేయడం అసాధ్యంగా మారింది. ప్రస్తుతం ఉన్న టెక్నికల్ అసిస్టెంట్ కు ఇన్-ఛార్జ్ ఈసీ బాధ్యతలు కూడా అప్పగించడంతో పనులపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టలేకపోతున్నారు.ఫీల్డ్ అసిస్టెంట్లు సకాలంలో మస్టర్లు ఇస్తున్నా, తగిన సంఖ్యలో టెక్నికల్ సిబ్బంది లేకపోవడంతో వేతనాలు ఆలస్యం అవుతున్నాయి. కొత్త పనులకు ఎస్టిమేట్లు వేయడంలోనూ ఇబ్బందులు తలెత్తుతున్నాయి.కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు జరిగే రాయికల్ మండలంపై జిల్లా కలెక్టర్, పీడీ-డీఆర్డీఏ ప్రత్యేక దృష్టి సారించి వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, ఈసీ బాధ్యతల నుండి తప్పించి పూర్తి స్థాయి సిబ్బందిని నియమించాలని ఉపాధి హామీ కూలీలు,ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

# ప్రభుత్వ భూమిలో సింగరేణి జోక్యం!

- 30 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న రైతుల పంట ధ్వంసం చేశారని ఆరోపణ
- కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తున్నారని రైతుల ఆవేదన
- కలెక్టర్ జోక్యానికి డిమాండ్





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 8, ప్రజావాణి:**పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం చందనాపూర్ గ్రామం ఉప్పర్లకేసారం శివారులోని సర్వే నంబర్ 107లో భూమి వివాదం ఉద్రిక్తతకు దారితీసింది. గత 30 ఏళ్లుగా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రైతులు తమ పంటలను సింగరేణి సంస్థ ధ్వంసం చేసిందని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు.రైతుల వివరాల ప్రకారం.. సర్వే నంబర్ 107లోని భూమిని మూడు దశాబ్దాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఇటీవల సింగరేణి సంస్థకు చెందిన సిబ్బంది అక్కడికి వచ్చి భూమి తమదేనంటూ చుట్టూ పెంచుకొట్టి, తాము సాగు చేసిన పంటలను ధ్వంసం చేశారని ఆరోపించారు. ప్రభుత్వ భూమికి సంబంధించిన పత్రాలను సమాచార హక్కు చట్టం ద్వారా పొందామని, వాటిని పలుమార్లు సింగరేణి అధికారులకు అందించినప్పటికీ పట్టించుకోలేదని రైతులు వాపోయారు.భూమి తమదేనంటున్న సింగరేణి సంస్థ.. అందుకు సంబంధించిన పత్రాలను చూపించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. తమ పంటలను నష్టపరచడంతో పాటు తమపై కేసులు పెట్టి,బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు.ఈ సమస్యపై ఇప్పటికే డబ్ల్యూ పి, నంబర్.12794/2021 ద్వారా న్యాయస్థానాన్ని ఆశ్రయించామని, కోర్టు ఆదేశాలను కూడా సంస్థ పట్టించుకోవడం లేదని రైతులు పేర్కొన్నారు.

సింగరేణి తీరుపై ఆగ్రహం

పంటలను ధ్వంసం చేస్తున్నారన్న సమాచారంతో సాగుదారులైన రైతులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని సింగరేణి సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని రైతులు స్పష్టం చేశారు. అయితే సింగరేణి సిబ్బంది తమ ఆవేదనను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు.రైతులకు మద్దతుగా చందనాపూర్ గ్రామ సర్పంచ్ కొండా శ్రీనివాస్ మంజుల అక్కడికి చేరుకుని వారికి సంఘీభావం తెలిపారు. పేద రైతుల సమస్యను అధికారులు తక్షణమే పరిష్కరించాలని కోరారు.

కలెక్టర్ జోక్యానికి విజ్ఞప్తి

భూమికి సంబంధించిన హక్కులు, కోర్టు ఆదేశాలు, ప్రభుత్వ రికార్డులను పరిశీలించి వాస్తవ పరిస్థితిని తేల్చాలని రైతులు కోరుతున్నారు. న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుని తమకు రక్షణ కల్పించాలని, పంట నష్టానికి న్యాయం చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌ను వారు విజ్ఞప్తి చేశారు. ఈ వివాదంపై అధికారుల విచారణతో వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

# ఎమ్మెల్సీ తాతా మధు సూధన్ అక్రమ అరెస్టులను ఖండిస్తూ ముదిగొండలో రాస్తారోకో

- ఆయన్నివెంటనే విడుదల చేయాలి



**ముదిగొండ సెప్టెంబర్ 8 ప్రజావాణి ప్రతినిధి** ఎమ్మెల్సీ తాత మధుసూదన్ అక్రమ అరెస్టులను ఖండిస్తూ మంగళవారం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు రాస్తారోకో నిర్వహించి నిరసన తెలియజేశారు. పోలీసుల అక్రమ అరెస్టులను ఖండించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు జేబులకు నల్ల రిబ్బన్లు పెట్టుకొని ప్ల కార్డులను పట్టుకొని నిరసన తెలియజేశారు.ఆయన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ,ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు బంకా మల్లయ్య మాట్లాడుతూ శాసనసభ్యులు మండలి సభ్యులపై నిన్న పోలీసుల అత్యుత్సాహం ప్రదర్శించడానికి ఖండించిన ఆయన్ను ప్రభుత్వంలో కొంతమంది పెద్దలు స్పీకర్ ను తిట్టినట్టు ఆయనకు ఆపాదించడాన్ని తీవ్రంగా ఖండించారు ఈరోజు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటిపై కాంగ్రెస్ గుండాలు కొంతమంది దాడికి యత్నించిన దానినితీవ్రంగా ఖండించారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు లక్ష్మీపురం ఉప సర్పంచ్ మల్లేపల్లి శంకర్ వెంకటాపురం మాజీ సర్పంచ్ కోటి అనంత రాములు మైనార్టీ సెల్ మాజీ మండల అధ్యక్షులు ఎస్కే కాజా ,షేక్ లాలూ సాబ్ అమరబోయిన వీరబాబు , వడ్డెల్లి కిరణ్, నాయకులు పొనుకుల కోటేష్ యాదవ్ మాదాపురం మాజీ సర్పంచ్ పడిశాలభద్రయ్య మోర్తాల సంజీవరెడ్డి కేతిరెడ్డి రంగారెడ్డి ,గాలి రాముగౌడ్, కుర్రి నరసింహారావు మొర్రిమేకల నరేష్ సింగాల అప్పారావు మల్లెపల్లి నాగేశ్వరరావు అమరబోయిన మురళి దివ్వెల శ్రీనివాసరావు నా రోజు బ్రహ్మాచారి కొమ్మూరి రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

- కలెక్టరేట్ ఎదుట యువమోర్చా 'చావు డప్పు' నిరసన





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 8:** విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.భారతీయ జనతా యువమోర్చా నాయకుడు ఎర్రోళ్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకుని 'చావు డప్పు' కొడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల కోసం విద్యార్థులు ఎదురు చూస్తున్నప్పటికీ ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయడం లేదని విమర్శించారు.దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు విద్యార్థుల చదువులకు అడ్డంకిగా మారకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థుల ఉన్నత విద్యకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని కోరారు.
"విద్యార్థుల హక్కుల కోసం యువమోర్చా నిరంతరం పోరాడుతుంది. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ నిధులను విడుదల చేయాలి. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని ఎర్రోళ్ల శ్రీకాంత్ హెచ్చరించారు.అవసరమైతే కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులను నిలదీస్తామని, పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ నివాసాన్ని ముట్టడించి విద్యార్థుల సమస్యలపై ప్రశ్నిస్తామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్, పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్, సీనియర్ నాయకులు తంగడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, మేకల శ్రీనివాస్, ఒల్లే తిరుపతి, ఈర్ల శంకర్, కావేటి రాజగోపాల్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఉప్పు కిరణ్ రాజ్‌మహంత్, పట్టణ ప్రధాన కార్యదర్శులు గుడ్ల సతీష్, బోలవేని సురేందర్, గాదాసి సతీష్, బొడ్డుపల్లి కుమార్, సబ్బు మల్లయ్య, పడాల శ్రీనివాస్ గౌడ్, వీరేశం గౌడ్, గడ్డం అనిల్, సుంకనపల్లి ఆంజనేయులు, ఇంజపురి సోనీ పాల్గొన్నారు.అదేవిధంగా పెద్దపల్లి యువమోర్చా నాయకులు కుశానపల్లి మధుకర్, కుక్క అంజి, పెద్దపల్లి మండల యువమోర్చా అధ్యక్షుడు రెడ్ల వేణు, కాల్వ శ్రీరాంపూర్ మండల యువమోర్చా అధ్యక్షుడు దిలీప్, ఓదెల యువమోర్చా నాయకులు శాతల్లా కుమార్, సిలారపు మహేష్, కలవెల్లి నవీన్, మంద దేవరాజ్, పంది సాయి కుమార్, నూతి విరాట్, తుడి అఖిల్, లక్ష్మణ్ అఖిల్, తిప్పని నరేశ్, భాకం రాజు, పూరెల్ల అభి, ఓర్పుల రాజేశ్, హరీష్, నరేశ్, కళ్యాణ్, గుమ్మడి నరేష్, మోధుంపల్లి కళ్యాణ్, శంబోజు కళ్యాణ్, కుందేళ్ల శ్రీనివాస్, సంఘం వంశీ, జెట్టి రాకేష్, అలవేని జశ్వంత్, సంగం అభిషేక్, పుల్ల పరుశురాం, జాజి రాకేష్, వినోద్, పవన్, సందీప్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల చికిత్సకు సీఎం రిలీఫ్ అండ

- పాపయ్యపేటలో ముగ్గురు బాధిత కుటుంబాలకు రూ.38,500 ఆర్థిక సాయం



**చెన్నారావుపేట సెప్టెంబర్ 08 ప్రజావాణి** అనారోగ్యం.. ఆసుపత్రి ఖర్చుల భారం.. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి కొండంత భరోసానిచ్చింది. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన ముగ్గురు బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం చెన్నారావుపేట మండలము పాపయ్యపేటలో కాంగ్రెస్ నాయకులు అందజేశారు.నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు..గ్రామ కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు ఉప్పరి కొమురయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మొగిలి వెంకట్‌రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కంచ మల్లయ్యకు రూ.14 వేలు, మమ్మద్ నసీమ బేగంకు రూ.11,500, బిల్లా సుధాకర్‌రెడ్డికి రూ.13 వేలు చొప్పున మొత్తం రూ.38,500 విలువైన చెక్కులు అందించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఊరటనిస్తోందన్నారు. అర్హులైన బాధితులు ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మజ్జిగ రాంబాబు, తాళ్ల సమ్మయ్య, మాజీ ఉపసర్పంచ్ మేడి వెంకటేశ్వర్లు, మండల రవి, వార్డు సభ్యులు కన్నం వెంకన్న, టేకుల స్వామి, మండల మైనార్టీ ఉపాధ్యక్షుడు కాజా పాషా, యువజన నాయకుడు అన్నబోయిన సునీల్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కన్నం కుమార్, బౌత్ మహేందర్, ఇస్లావత్ బాలు, బుడిగే వెంకటేశ్వర్లు, ఉప్పలయ్య, బుడిగె నాగులు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 16వ వార్డులో కనీస సౌకర్యాలు కరువు

● ప్రజా సమస్యలను పట్టించుకోని పాలకులు.. ఓటేసిన ప్రజలకు జవాబుదారీ ఎక్కడ?





**కోదాడ సెప్టెంబర్ 08(ప్రజావాణి):** 16వ వార్డులో కనీస మౌలిక సదుపాయాల కల్పనలో పాలకులు విఫలమయ్యారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ, మున్సిపాలిటీ వాటర్‌లైన్లు పలు ప్రాంతాల్లో లీకేజీలకు గురై నాలుగు బజార్లలో సక్రమంగా నీటి సరఫరా జరగడం లేదని ప్రజలు చెబుతున్నారు.మురుగు కాలువలను శుభ్రం చేసేవారు లేకపోవడంతో పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, ఇళ్ల మధ్య ఖాళీ ప్లాట్లు పిచ్చిచెట్లు, చెత్తాచెదారంతో నిండిపోయి దోమలు, దుర్వాసనతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.అవసరం లేని ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలు నిర్మించి, అవసరమైన చోట సీసీ రోడ్లు వేయకుండా మట్టి రోడ్లతో వదిలేయడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.
ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరిచి 16వ వార్డులో తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, రోడ్ల సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ఓటు వేసిన వార్డు ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించి, కనీస సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## నిద్రపోతున్న నిఘా నేత్రాలు

● నిరుపయోగంగా నిఘా నేత్రాలు... నేరగాళ్లకు వరంగా సిసి కెమెరాలు..
● ఖాకీలకు కష్టాలు... కెమెరాలకు నిద్ర!
● కేసుల పరిష్కారంలో ఖాకీలకు సవాల్...



**రేగొండ మండల రిపోర్టర్ సెప్టెంబర్ 08:(మన ప్రజావాణి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం, తిరుమలగిరి గ్రామాలలో ఆగ మేఘాల మీద ఏర్పాటుచేసిన నిఘా నేత్రాలు నిరుపయోగంగా ఉండిపోయాయి ,నేరాలను అరికట్టాల్సిన నిఘా నేత్రాలే నేరగాళ్లకు వరంగా మారుతున్నాయా? ప్రజల భద్రత కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయకపోవడం, నిర్వహణ లోపాలతో మూలనపడటం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ప్రధాన కూడళ్లలో కెమెరాలు కనిపిస్తున్నా.. నేరం జరిగినప్పుడు మాత్రం అవి ఆధారాలు చూపలేని దుస్థితి నెలకొంది. ప్రజాధనంతో ఏర్పాటు చేసిన కోట్ల విలువైన నిఘా వ్యవస్థ ఇలా నిరుపయోగంగా మారడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులకు సమానమన్న సూక్తిని పలు సందర్భాల్లో పోలీసు అధికారులు వల్లించిన ఆచరణలో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో నిఘా వ్యవస్థ అంతా అస్తవ్యస్తంగా మారింది గ్రామాల ప్రజా ప్రతినిధులు కుల సంఘాలు వివిధ సంఘాల సహకారంతో పోలీసులు కొన్నేళ్ల క్రితం డబ్బులు సేకరణ చేసి ఆ డబ్బుతో గ్రామాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయించారు, కెమెరాలు ఉన్నాయి... కానీ నిఘా లేదు! ఇకనైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి నిఘా నేత్రాలను ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా బండారు స్వామి జన్మదిన వేడుకలు

● శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి.



శంకరంపేట మండలంలోని మాడుర్ మాజీ ఎంపీటీసీ బండారు స్వామి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ నాయకురాలు ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో వారి నివాసంలో ఈ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా బండారు స్వామిని శాలువాతో ఘనంగా సన్మానించి, స్వీటు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్వామి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బండారు స్వామికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలతో మమేకమై సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ మంచి పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం లభించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో శంకరంపేట్ మండల పార్టీ అధ్యక్షులు పట్లూరి రాజు, సర్పంచ్ భూమయ్య నెల్లూరు,బీఆర్ఎస్ నాయకులు లింగా రెడ్డి, సాయి వర్ధన్ గౌడ్, కృష్ణ, కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## దివ్యాంగులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● డీఎల్ఎస్ఏ కార్యదర్శి పి. దేవి మానస





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఖమ్మం ఆధ్వర్యంలో ప్రభుత్వ దివ్యాంగ బాలుర వసతి గృహంలో దివ్యాంగుల కోసం న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి పి. దేవి మానస పాల్గొని దివ్యాంగులకు అందుబాటులో ఉన్న చట్టపరమైన హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉపాధి అవకాశాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దివ్యాంగులు స్వావలంబన సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దివ్యాంగజన్ కౌశల్ వికాస్ పథకం ద్వారా నైపుణ్యాభివృద్ధి అవకాశాలను, దివ్యాంగజన్ రోజ్‌గార్ సేతు ద్వారా ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే దివ్యాంగుల హక్కుల చట్టం, 2016 ద్వారా దివ్యాంగులకు కల్పించిన హక్కులు, రక్షణలు, సమాన అవకాశాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎ. ప్రమీల, డీఎల్ఎస్ఏ ప్యానెల్ న్యాయవాదులు, సంబంధిత శాఖ సిబ్బంది దివ్యాంగులు పాల్గొన్నారు.

# రసాయన మందుల దందాపై విచారణ దాటవేత?: ఆర్టీఐ సమాధానంపై ప్రజా సంఘాల తీవ్ర ఆగ్రహం!

● బోగస్ సర్టిఫికేట్లు, నకిలీ ఇంటి పన్ను రసీదులతో అక్రమ లైసెన్స్ దందా... వార్తలు రాకుండా వ్యాపారులపై వ్యవసాయ అధికారి తీవ్ర ఒత్తిళ్లు!




**వెంకటాపురం (నూగూరు), సెప్టెంబర్ 08 (ప్రజావాణి):** మండలంలో నిషేధిత రసాయనాలు, నాసిరకం బయో మందుల విక్రయాలు సాగిస్తున్న అక్రమ వ్యాపారుల నెట్‌వర్క్ గుట్టురట్టవుతోంది. ప్రభుత్వ శాఖల కన్నుగప్పి, కనీస అర్హతలు లేకుండా నకిలీ పత్రాలతో కోట్ల రూపాయల వ్యాపారం నడుపుతున్న అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ నకిలీ మందుల దందాపై సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా వివరాలు కోరగా, అధికారులు సమాధానాలు చెప్పలేక దాటవేత ధోరణి అవలంబించడం ఈ అక్రమ సామ్రాజ్యానికి అద్దం పడుతోంది.

**నకిలీ ధ్రువీకరణ పత్రాలతో బోగస్ దందా!**

స్థానికంగా వ్యాపారం సాగిస్తున్న ఒక వ్యాపారి ఏకంగా నకిలీ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు (బోగస్ డిగ్రీలు), తప్పుడు పంచాయతీ ఇంటి పన్ను రసీదులను సృష్టించి, అధికారుల కళ్లు గప్పి లైసెన్స్ పొందినట్లు తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కనీస అర్హతలు, చట్టబద్ధమైన పత్రాలు లేకుండా దొంగ దారిన అనుమతులు పొంది, విచ్చలవిడిగా నిషేధిత గ్లైఫోసేట్ గడ్డి మందులు, అనుమతి లేని బయో ఉత్పత్తులను విక్రయిస్తున్నా పర్యవేక్షణ కొరవడటం విచారకరం. వ్యాపారం వెనుక ఉన్న ఈ బోగస్ పత్రాల భాగోతం బయటపడితే సదరు వ్యాపారంతో పాటు దానికి సహకరించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు కావడం ఖాయంగా కనిపిస్తోంది.

**ఆర్టీఐ దరఖాస్తుతో బయటపడ్డ అక్రమాల పుట్ట!**

మండలంలో సేకరించిన ల్యాబ్ శాంపిల్స్ నివేదికల రికార్డులు, నిషేధిత మందుల నిల్వలపై చేసిన దాడుల సర్టిఫైడ్ కాపీలు, మరియు అధికారిక అనుమతుల (ఓ-ఫామ్స్) వివరాలు ఇవ్వాలని ఆర్టీఐ కింద దరఖాస్తు చేయగా... రికార్డులను ఇవ్వకుండా అరకొర జవాబులతో అధికారులు చేతులు దులుపుకునే ప్రయత్నం చేశారు. సమాచారం ఇస్తే ఎక్కడ తమ అక్రమాలు, నకిలీ లైసెన్సుల భాగోతం బట్టబయలవుతుందోనన్న భయంతోనే వివరాలను తొక్కిపెడుతున్నారని సామాజిక కార్యకర్తలు మండిపడుతున్నారు.

**వార్తలు రాకుండా వ్యాపారులపై మండల వ్యవసాయ అధికారి ఒత్తిడి!**

ఇదిలా ఉండగా, ఈ అక్రమ రవాణా, నాసిరకం మందుల భాగోతంపై ప్రచురితమవుతున్న కథనాలు తన శాఖ పనితీరుకే మచ్చ తెస్తున్నాయని భావించిన మండల వ్యవసాయ అధికారి కొత్త నాటకానికి తెరతీసినట్లు విమర్శలు వస్తున్నాయి. 'ప్రజావాణి'లో వస్తున్న వరుస కథనాలు తన అధికారిక హోదాపై, శాఖపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని భయపడుతూ, ఎలాగైనా పత్రికల్లో వార్తలు రాకుండా చూడాలని స్థానిక ఫెర్టిలైజర్ వ్యాపారులపై మండల వ్యవసాయ అధికారి తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. అక్రమాలను అరికట్టాల్సింది పోయి, వార్తలను ఆపాలని వ్యాపారులను బెదిరింపులకు గురిచేయడం వెనుక ఉన్న అంతర్యమేమిటని, ఆ వ్యాపారితో ఉన్న బాదరాయణ సంబంధాలేమిటని ప్రజాసంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

**అప్పీలేట్ అథారిటీకి ఫిర్యాదు -- చట్టపరమైన చర్యలకు సిద్ధం!**

రైతాంగానికి గుండెకోత మిగులుస్తున్న ఈ నకిలీ వ్యాపార వేత్త అక్రమాలపై, వార్తలను అణచివేసేందుకు అధికారుల కుట్రలపై, అలాగే ఆర్టీఐ సమాచారాన్ని దాచిపెడుతున్న తీరుపై సమాచార హక్కు చట్టం మొదటి అప్పీలేట్ అథారిటీకి, జిల్లా ఉన్నతాధికారులకు మరియు విజిలెన్స్ విభాగానికి ఆధారాలతో సహా ఫిర్యాదు చేయడానికి బాధితులు, ప్రజాసంఘాలు సిద్ధమయ్యాయి. తప్పుడు పత్రాలతో వ్యాపారం చేస్తున్న సదరు దుకాణాన్ని తక్షణమే సీజ్ చేసి, నకిలీ సర్టిఫికేట్ల ఆధారంగా వ్యాపారం నడుపుతున్న వ్యాపారితో పాటు వారికి కొమ్ముకాస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## హామీల అమలు కోసం గడపగడపకు బీఆర్ఎస్ పోరుబాట

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 8:** పెద్దపల్లి పట్టణము బస్టాండ్ ఆవరణలో బి ఆర్ ఎస్ మీడియా సమావేశం మాజీ శాసన సభ్యుడు దాసరి మనోహర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశములో బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ శాసన సభ్యులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, అయితే ఇప్పటికీ అనేక హామీలు అమలుకు నోచుకోలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు.హామీల అమలు కోసం ప్రభుత్వాన్ని నిలదీసే లక్ష్యంతో సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి, మంథని, రామగుండం నియోజకవర్గాల్లో ప్రతిరోజూ వివిధ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు గడపగడపకు వెళ్లి ప్రజలను కలిసి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారని పేర్కొన్నారు.ముఖ్యంగా విద్యార్థులు, యువత ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలు కాకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొన్నారని తెలిపారు. ఈ పోరాటాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక ఉద్యమాభివందనాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వరకు బీఆర్ఎస్ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడి పోరాడిందని అన్నారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం పదవులు ఉన్నా, లేకున్నా ఉద్యమం చేసిన చరిత్ర బీఆర్ఎస్‌కు ఉందని పేర్కొన్నారు. నేడు కూడా ప్రజల ఆకాంక్షలు, కోరికలు, సమస్యల పరిష్కారం కోసం పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు చేపట్టిన పోరుబాట కార్యక్రమాల్లో గులాబీ సైనికులు గ్రామగ్రామాన, గడపగడపకు వెళ్లి ప్రజలను చైతన్యవంతం చేస్తూ ప్రభుత్వాన్ని నిలదీశారని తెలిపారు. ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత కారణంగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఆందోళన చెందుతోందని విమర్శించారు.ప్రజల గొంతుకను వినిపించేందుకు వస్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను అసెంబ్లీకి రాకుండా అడ్డుకునే పరిస్థితులను ప్రజలు చూస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రతిపక్ష సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే అవకాశాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా రామగుండం నియోజకవర్గంలో సింగరేణి కార్మికులకు జరుగుతున్న అన్యాయంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేస్తోందని ఆరోపించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సింగరేణి కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతోందని తెలిపారు.శనివారం నిర్వహించిన కార్యక్రమంలో సింగరేణి కార్మికులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ విధానాలకు నిరసన వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారమయ్యే వరకు, ఎన్నికల హామీలు పూర్తిస్థాయిలో అమలయ్యే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమములో మాజీ శాసన సభ్యుడు పుట్ట మధుకర్ కోరుగంటి చందర్ రఘువీర్ సింగ్ భూపాలపెల్లి మాజీ జెడ్ పి ఛైర్మెన్ శ్రీహర్షిణి మాజీ మున్సిపల్ ఛైర్మెన్ మమత రెడ్డి మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్ కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్ పల్లె మధు బొంకురి నిఖిల్ పెంచార్ల శ్రీధర్ పూదారి చంద్రశేఖర్ రెవిల్లి స్వామి పెద్దపల్లి జిల్లా నుండి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు





## సెప్టెంబర్ 19న కోదాడ మెగా జాబ్ మేళా..

● నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు నిరంతర కృషి అవసరం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..



**కోదాడ, సెప్టెంబర్ 08/ ప్రజావాణి** నిరుద్యోగం నేడు మన సమాజం ఎదుర్కొంటున్న అత్యంత తీవ్రమైన సమస్యల్లో ఒకటని రాష్ట్ర నీటిపారుదల, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. విద్యావంతులైన యువతకు తగిన ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు, నైపుణ్యాభివృద్ధి సంస్థల సమష్టి బాధ్యత అని పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్య ఒక్క రోజులో లేదా ఒక్క జాబ్ మేళాతో పూర్తిగా పరిష్కారం కాదని మంత్రి స్పష్టం చేశారు. యువత విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిరంతర, ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతను నియామకం చేసేలా అనుసంధానం చేయడం ఎంతో ముఖ్యమని తెలిపారు. తన 32 ఏళ్ల ప్రజాజీవితంలో ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా, టీపీసీసీ అధ్యక్షుడిగా సాధ్యమైనంతమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేశానని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రయత్నాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా కొనసాగిస్తామని చెప్పారు. సెప్టెంబర్ 19వ తేదీ శనివారం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కోదాడ పట్టణంలోని సి.సి. రెడ్డి కాన్సెప్ట్ స్కూల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సహకారంతో ఈ కార్యక్రమం జరుగుతుందని, అవసరమైన ఆర్థిక సహాయాన్ని సింగరేణి సంస్థ సీఎస్ఆర్ నిధుల ద్వారా అందిస్తుందని తెలిపారు. 2025 అక్టోబర్‌లో నిర్వహించిన హుజూర్‌నగర్ మెగా జాబ్ మేళాకు దాదాపు 40 వేల మంది నమోదు చేసుకోగా, 20,463 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని గుర్తుచేశారు. వారిలో 2,041 మంది ఉద్యోగాలకు ఎంపిక కాగా, మరో 1,533 మంది తదుపరి నియామకాల కోసం షార్ట్‌లిస్ట్ అయ్యారని తెలిపారు. మొత్తం 3,574 మంది యువతకు ప్రత్యక్షంగా లేదా భవిష్యత్తులో ఉపాధి పొందే అవకాశం లభించిందన్నారు. కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి కన్వీనర్‌గా జాబ్ మేళా నిర్వహణ కమిటీని ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. నల్గొండ ఎంపీ కె. రఘువీర్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఐఏఎస్, జిల్లా ఎస్పీ నరసింహ, ఐపీఎస్, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, వైస్ చైర్‌పర్సన్ మల్లేశ్వరి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోటేశ్వరరావుతోపాటు పరిశ్రమల శాఖ, సింగరేణి సంస్థ ప్రతినిధులు కమిటీలో సభ్యులుగా ఉంటారని తెలిపారు. అభ్యర్థుల నమోదు, కంపెనీల భాగస్వామ్యం, ప్రచారం, ఇంటర్వ్యూ సదుపాయాలు, రవాణా, భద్రత, ఆహారం, తాగునీరు, పారిశుధ్యం తదితర ఏర్పాట్లను కమిటీ సమన్వయం చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమ తేదీ సమీపించే నాటికి మరికొందరు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతర ప్రముఖులను నిర్వహణ కమిటీలో చేర్చనున్నట్లు తెలిపారు. నిర్వహణ కమిటీ తొలి సమావేశం సెప్టెంబర్ 10న సాయంత్రం 5 గంటలకు సచివాలయంలో జరుగుతుందని వెల్లడించారు.

## రోడ్డు భూమి ఆక్రమణతో ప్రమాదాలు - హద్దు రాళ్లు వేయాలని వాహనదారుల డిమాండ్

● 33 ఫీట్ల ప్రభుత్వ స్థలంలో సాగు, కనుమరుగైన హద్దు రాళ్లు, పట్టించుకోని అధికారులు



**రాయికల్, సెప్టెంబర్ 08 (ప్రజావాణి):** రాయికల్ మండలంలో రహదారులకు ఇరువైపులా ఉండే ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురవుతున్నా సంబంధిత శాఖల అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామాల్లో చర్చ జరుగుతోంది. కొందరు రైతులు రోడ్డు అంచు వరకు దున్ని వ్యవసాయం చేయడంతో రహదారులు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిబంధనల ప్రకారం ఏ రోడ్డుకైనా మధ్య నుండి ఇరువైపులా 33 ఫీట్ల చొప్పున (మొత్తం 66 ఫీట్లు) స్థలం ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖలకు చెందుతుంది. ఈ స్థలం వాహనాలు ఎదురైనప్పుడు పక్కకు తప్పుకోవడానికి, భవిష్యత్ విస్తరణకు ఉపయోగపడుతుంది. కానీ మండలంలోని ప్రధాన రహదారులు, గ్రామాలను కలిపే లింక్ రోడ్లలో ఈ స్థలాన్ని ఆక్రమించి వరి,పత్తి, మొక్కజొన్న వంటి పంటలు సాగు చేస్తున్నారు.దీంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక, తప్పించుకునేందుకు స్థలం లేక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పొలాలకు పెట్టిన నీరు రోడ్లపైకి చేరి కొత్తగా వేసిన రోడ్లు కూడా త్వరగా దెబ్బతింటున్నాయి.గతంలో రోడ్లకు ఇరువైపులా వేసిన హద్దు రాళ్లు ఇప్పుడు కనుమరుగై కాలగర్భంలో కలిసిపోయాయి. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయడం లేదని, చూసినా పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. కావున రెవెన్యూ, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు సంయుక్త సర్వే చేపట్టి ఆక్రమణలను తొలగించి, హద్దు రాళ్లు ఏర్పాటు చేసి ప్రయాణికులకు రోడ్డు భద్రత కల్పించాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథనిలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మంథని నియోజక వర్గ అధ్యక్షులు మంథని సత్యం ఆధ్వర్యంలో మంథని కాంగ్రెస్ నాయకులు మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాన రోడ్డుపై బైఠాయించి మరియు డప్పులతో నిరసన కార్యక్రమం చేశారు వర్షాకాలం తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నిన్నటి రోజున నుండి ప్రారంభం కాగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అతడిని వెంటనే శాసనమండలి నుండి తొలగించాలని అన్నారు.అసెంబ్లీ వద్ద బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు చేసిన హంగామా అంతా ఇంతా కాదని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ను విమర్శించడం అలవాటైపోయింది అని కేసీఆర్ ఆదివారం మొన్నటి రోజున బిఆర్ఎస్ ఎల్పి సమావేశం నిర్వహించి తమ పార్టీ శాసనసభ్యులను స్పీకర్ ను దూషించమని దిశానిర్దేశం చేశారని ప్రశ్నించారు.బిఆర్ఎస్ చేస్తున్న అనైతిక చర్యలను ప్రజలందరూ గమనిస్తున్నారని వారికి మళ్ళీ తిరిగి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతారని తెలిపారు.స్పీకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల చిత్తశుద్ధితో బాధ్యత వహించి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన వ్యాఖ్యల పట్ల నిండు అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



కంటతడి పెట్టడం బాధాకరమని వ్యక్తం చేశారు.
ఇలాంటి వ్యక్తులు సభలో కొనసాగితే చట్ట సభలకు చెడ్డ పేరు వస్తుంది అని అన్నారు.
దళిత స్పీకర్‌పై అసభ్య పదజాలం బీఆర్ఎస్ నేతల దురహంకారానికి పరాకాష్ట అని అన్నారు.
ఎమ్మెల్సీ తాతా మధు ఒక దళిత స్పీకర్‌ను ఉద్దేశించి తీవ్రమైన పదజాలం ఉపయోగించడం అత్యంత అభ్యంతరకరం, ఇది



కేవలం ఒక వ్యక్తిని అవమానించడం కాదు, దళిత స్పీకర్ మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన తీరుగా తెలంగాణ సమాజం చూస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆయిల్ ప్రసాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న మండల అధ్యక్షులు మంథని రాకేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రు రాజమల్లు సర్పంచులు ఉప సర్పంచ్లు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకురాలు అనుబంధాల సంఘం నాయకులు అన్ని విభాగాల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా స్వీకరించిన పోతులపల్లి కమలాకర్





**చిన్నంబావి ప్రజావాణి సెప్టెంబర్ 8**బెక్కెం గ్రామానికి చెందిన పోతులపల్లి కమలాకర్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ సాధించారు. సెప్టెంబర్ 8న ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన 85వ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఛాన్సలర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా ఆయన పీహెచ్‌డీ పట్టాను స్వీకరించారు.ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలో సౌర విద్యుత్, పవర్ మేనేజ్‌మెంట్ అంశంపై పరిశోధన చేసి కమలాకర్ డాక్టరేట్ సాధించారు. బెక్కెం గ్రామం నుంచి ఉన్నత విద్యలో రాణించి డాక్టరేట్ సాధించడం పట్ల గ్రామస్థులు, కుటుంబ సభ్యులు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# అక్షరాస్యతపై విద్యార్థుల అవగాహన ర్యాలీ

**చిలుకూరు, సెప్టెంబర్ 8 (ప్రజావాణి):** అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని చిలుకూరు మండలం రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. 'అందరికీ విద్య--అందరికీ అక్షరాస్యత', 'అక్షరాస్యతతోనే అభివృద్ధి', 'చదువు మన హక్కు--చదువు మన భవిష్యత్తు' అంటూ నినాదాలు చేస్తూ ప్రజలకు అక్షరాస్యత ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎన్.జి. శివకుమారి మాట్లాడుతూ అక్షరాస్యత అంటే కేవలం చదవడం, రాయడం మాత్రమే కాదని, హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంచుకుని సమాజ



అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి అది దోహదపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ విద్యావంతులై సమాజ ప్రగతికి తోడ్పడాలని సూచించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.వై.ఎల్.ఎన్. స్వామి, ఐ. రామాంజలి దేవి, చందా రాములు, ఎస్. అరుంధతి, డి. వెంకట్‌రెడ్డి, ఎన్. పరిమళమ్మ, కె. వెంకన్న, కదిర బ్రహ్మారెడ్డితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. ర్యాలీ గ్రామ ప్రజలను ఆకట్టుకుని అక్షరాస్యతపై చైతన్యం కలిగించింది.

# మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్టించాలి

- మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్టించాలి
- పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ 08 సెప్టెంబర్ 2026**పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి, సహజ రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను మాత్రమే ప్రతిష్టించాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ కోరారు.మంగళవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ),మెదక్ జిల్లా ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించాలని కోరుతూ గోడపత్రికలను అదనపు కలెక్టర్ , నగేష్ , డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ , పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారినీ మాధురి,హౌసింగ్ పీడీ మాణిక్యం, మెప్మా పీడీ హనుమంత్ రెడ్డి తో కలిసి అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని



ప్రారంభించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ), రసాయన రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను చెరువులు,కుంటల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. నీటి కాలుష్యం ద్వారా పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. ప్రజలు పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలను ఉపయోగించడం ద్వారా నీటి



వనరులను, ప్రకృతిని కాపాడేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.వినాయక చవితి సందర్భంగా భక్తి భావంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. సహజంగా కలిసిపోయే మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పండుగను పర్యావరణహితంగా నిర్వహించవచ్చని తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ రామచంద్ర రాజు, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఇనుగుర్తి లో కాంగ్రెస్ పార్టీ నిరసన..

- తాతామదును వెంటనే బర్తరఫ్ చేయాలి..
- కాంగ్రెస్ మండల శాఖ



**ప్రజావాణి,ఇనుగుర్తి:**ప్రజాస్వామ్యాన్ని కించపరిచేలా తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతామధు తీరుతో పాటు ఆ పార్టీ అగ్రనేతల విధానాన్ని ఇనుగుర్తి కాంగ్రెస్ మండల శాఖ తీవ్రంగా ఖండించింది. డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ ఉమా మురళి నాయక్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు బైరు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ తీరుపై నిరసన తెలిపారు.ఈ సందర్భంగా అశోక్ గౌడ్ తో పాటు దిశ కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు,ఏఎంసి డైరెక్టర్ కొట్టం రాము, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు కూరలు సతీష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దేవులపల్లి వెంకన్న మాట్లాడారు.స్పీకర్ను దూషించిన తాతా మధును, నవీన్ రెడ్డి లను వెంటనే ఎమ్మెల్సీ పదవి నుంచి భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు కారణమైన కేసిఆర్, హరీష్ రావు,కేటీఆర్ దేశాల క్షమాపణ చెప్పాలన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు ,వార్డు సభ్యులు పార్టీ జిల్లా,మండల,గ్రామ నాయకులు ముదిరెడ్డి కళావతి శ్రీనివాస్ రెడ్డి,చెడుపాక సుజాత యాకయ్య,చిన్ని వెంకన్న,గుజ్జునూరి బాబురావు,కొట్టం రాము, కొట్టం మహేందర్,కూరెల్లి సతీష్,గంజి రాజేందర్ రెడ్డి,చిన్నాలకట్టయ్య యాదవ్, దేవులపల్లి వెంకన్న,రావుల మల్లేశం గౌడ్,ఎం.డి. ఖలీల్ పాషా,బండి వెంకన్న, కొలిపాక నారాయణ, నద్దునూరి కొమురయ్య,నద్దునూరి ప్రశాంత్, వొల్లంల మురళి, కొణతం ప్రభాకర్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

- గ్రామీణ ప్రాంతాల్లో అంధత్వ నివారణే లయన్స్ క్లబ్ లక్ష్యం.
- డా.శరణ్య యాదవ్.

**రామగిరి, మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 08**రామగిరి మండలం చందనపూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ,రేకుర్తి కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది.గ్రామ సర్పంచ్ కొండా మంజుల శ్రీనివాస్,క్లబ్ చైర్మన్ మొల్మురి శ్రీనివాస్ ను సంప్రదించి గ్రామంలో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని కోరగా,వెంటనే లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డా.శరణ్య యాదవ్ తెలుపగా వారు రేకుర్తి కంటి ఆసుపత్రి వైస్ చైర్మన్ చిదుర సురేష్‌తో చర్చించి శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో డా.శరణ్య యాదవ్, టెక్నీషియన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో 70 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 28 మందికి కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించి వారికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించి కరీంనగర్‌లోని రేకుర్తి కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగింది.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు గ్రామ పాలకవర్గం,గ్రామస్థులు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డా.శరణ్య యాదవ్‌తో పాటు క్లబ్ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డా.శరణ్య యాదవ్



మాట్లాడుతూ... లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు దాదాపు 650 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించి, అవసరమైన అన్ని వైద్య సౌకర్యాలను ఉచితంగా అందించామని తెలిపారు. భవిష్యత్తులో రామగిరి మండలంలోని అన్ని గ్రామాల్లో ఇటువంటి కంటి వైద్య శిబిరాలను నిర్వహించేందుకు క్లబ్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.కంటి ఆపరేషన్ల ద్వారా దృష్టి సమస్యలు తగ్గిపోవడమే కాకుండా,కంటి చూపు కోల్పోయే ప్రమాదం కూడా తగ్గుతుందని,కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆమె వివరించారు.తమ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం లేదా కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించాలనుకునే వారు లయన్స్ క్లబ్ ప్రతినిధులను సంప్రదించాలని కోరారు. అలాగే ఈ అవకాశం కల్పించిన రేకుర్తి హాస్పటల్ చైర్మన్ ప్రకాష్ హెల్ల ,వైస్ చైర్మన్ చిదుర సురేష్ కి



ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ మేకల మారుతి యాదవ్,మోలుమూరి శ్రీనివాస్,ఐ విజన్ ప్రోగ్రామ్ చైర్‌పర్సన్ మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎలువక ఓదెలు,పరంకుశం శ్రీనివాస్ చారి, గ్రామ కార్యదర్శి సునీల్, ఉప సర్పంచ్ రజిత రాంచందర్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తాతా మధు వ్యాఖ్యలపై కాంగ్రెస్ భగ్గుమంది

- ఎమ్మెల్యే రామచంద్రనాయక్ పిలుపుమేరకు
- మండల పార్టీ అధ్యక్షులు బాలగని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం





**డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి,¯ సెప్టెంబర్8, ప్రజావాణి :**దళిత స్పీకర్‌పై గడ్డంమధు ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బాలగని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కురవి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తాతా మధు దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... స్పీకర్ పీఠాన్ని అవమానించేలా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకే మచ్చ అని మండిపడ్డారు. దళిత స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని, తాతా మధు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.స్పీకర్ పీఠాన్ని అవమానించిన తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ సంస్థల గౌరవాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కురవి టౌన్ అధ్యక్షుడు నారాయణ రాజేంద్రకుమార్, సమన్వయ కమిటీ అధ్యక్షులు, మాజీ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు, బూత్ లెవల్ ఏజెంట్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల దాష్టీకం హేయమైన చర్య..

- సీఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి..
- కోదాడలో భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు.. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం..
- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్..

**కోదాడ, సెప్టెంబర్ 08/ ప్రజావాణి** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా, కాంగ్రెస్ ప్రభుత్వ కనుసన్నల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్యంగా మహిళా శాసనసభ్యులపై పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తూ కోదాడలో నిరసన జ్వాలలు ఎగిసిపడ్డాయి. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలను ఎండగడుతూ కోదాడ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ గారి ఆధ్వర్యం లో మంగళవారం భారీ నిరసన మరియు ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఈ నిరసనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు పోలీసుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ హోరెత్తించారు. ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మాజీ మంత్రులు, సీనియర్ మహిళా శాసనసభ్యుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు కౌరవ సభను తలపించేలా, దుశ్శాసన పర్వాన్ని గుర్తుచేసేలా ఉందని మల్లయ్య యాదవ్ మండిపడ్డారు. ఇలాంటి అనైతిక



దాడిని ఖండించాల్సిన ముఖ్యమంత్రి, దాన్ని వక్రీకరిస్తూ పోలీసుల ను వెనకేసుకురావడం ఆయన అహంకారాని కి నిదర్శనం అని, ఎన్నికల్లో అమలుకాని హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇన్నాళ్లవుతున్నా ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు. ఆ వైఫల్యం నుండి, ప్రజా సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ముఖ్యమంత్రి ఉద్దేశపూర్వకంగా అసెంబ్లీలో సభను పక్కదారి పట్టిస్తున్నారాని, ఒకవైపు గాంధేయవాదం గురించి మాట్లాడే రేవంత్ రెడ్డి, మరోవైపు రాష్ట్రాన్ని అగ్నిగుండం గా మారుస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో నడిబజారులో పట్టపగలే హత్యలు, దోపిడీలు, మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయి.హోం మంత్రి బాధ్యతలు కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి శాంతి భద్రతలను గాలికి వదిలేశారు.రాష్ట్ర ప్రజల సంపదను దోచుకుని ఢిల్లీకి కప్పం కట్టేందుకే కాంగ్రెస్ నాయకులు పనిచేస్తున్నారని, తెలంగాణ ప్రజా ధనాన్ని ఢిల్లీకి దోచిపెడుతూ తెలంగాణ సమాజానికి నమ్మక ద్రోహం చేస్తున్నారని ధ్వజమెత్తారు.తెలంగాణ సాధకుడు, జాతిపిత



కేసీఆర్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తే ఆకాశం మీద ఉమ్మి వేసినట్లేనని, అది తిరిగి మీ ముఖం మీదే పడుతుందని ముఖ్య మంత్రిని హెచ్చరించారు. ఆవేశంలో ఎవరైనా ఒక మాట జారితే ఉదయాన్నే ఇళ్లలోకి చొరబడి అరెస్టులు చేస్తున్న పోలీసులు..మరి మహిళా ప్రజాప్రతినిధులపై జరిగిన దాడిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మహిళా ఎమ్మెల్యేలపై దాడికి నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలనీ, దాడికి పాల్పడిన పోలీసు అధికారులపై తక్షణమే చట్టపరమైన, కఠిన చర్యలు తీసుకోవాలనీ, రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రజా సమస్యలపై, ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల అమలుపై అసెంబ్లీలో సమగ్రమైన, సుదీర్ఘమైన చర్చ జరగాలనీ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ప్రభుత్వ అరాచకాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ తన పోరాటాన్ని ఇలాగే కొనసాగిస్తుందని మల్లయ్య యాదవ్ స్పష్టంచేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సివిల్స్ పై అవగాహన కల్పించిన

- నాగమ్మం ఐఏఎస్ పుస్తక రచయిత నారోజు శంకరాచారి



**బెజ్జంకి, సెప్టెంబర్ 8 (ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామానికి చెందిన నారోజు శంకరాచారి తాను చదువుకున్న పాఠశాలను సందర్శించి విద్యార్థులకు సివిల్స్ పరీక్షలపై అవగాహన కల్పించారు. సివిల్స్‌కు ఎలా సిద్ధం కావాలి, ఏ విధంగా చదివితే లక్ష్యాన్ని సాధించవచ్చు, ప్రణాళికాబద్ధమైన చదువు, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను ఎలా చేరుకోవచ్చో విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా తాను రచించిన "నా గమ్యం ఐఏఎస్" పుస్తకాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మమతా గౌతమికి, తన చిన్ననాటి మిత్రుడు ఎస్సీ బయోసైన్స్ శ్రీ తప్పెట ఉదయ్ సార్‌కు అందజేశారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని శంకరాచారి సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ ను విజవంతం చేయండి

- ఉద్యోగుల సంక్షేమానికి పీఆర్సీ, డిఏలు విడుదల చేయాలి



**డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్8,ప్రజావాణి :**రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటంలో భాగంగా సెప్టెంబర్ 10న చేపడుతున్న 'చలో హైదరాబాద్' కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని ఎంప్లాయిస్ జెఏసి జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు షేక్ యాకూబ్ పిలుపు నిచ్చారు. మంగళవారం కురవి మండలంలోని గుండ్రాతిమడుగు ఉన్నత పాఠశాలలో ధర్నా పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం యాకూబ్ మాట్లాడుతూ ఉద్యోగులు ప్రభుత్వంపై యుద్ధం చేయడం లేద ని, గాంధేయ మార్గంలో తమ న్యాయబద్ధమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. పిఆర్సి గడువు పూర్తయి మూడేళ్లు దాటినా కమిటీ నివేదిక రాకపోవడం తీవ్ర ఆందోళనక రమన్నారు. కొత్తగా ఎలాంటి అనుచిత కోరిక లు కోరడం లేదని, రాజ్యాంగబద్ధంగా రావాల్సిన పిఆర్సిని అమలు చేయాలని మాత్రమే కోరుతున్నామని తెలిపారు. నిత్యావసర ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో పిఆర్సి అమలుతో పాటు పెండింగ్లో ఉన్న 6 డిఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరించాలని, పెండింగ్ బిల్లుల ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు ఉన్నప్పటికీ ఆస్పత్రుల్లో సరైన వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రూ.8,000 కోట్ల బకాయిలు చెల్లించి నందుకు ధన్యవాదా లు తెలుపుతూ ఇంకా రూ.10,000 కోట్లకు పైగా బకాయి లు పెండింగ్లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 10 న హైదరా బాద్ లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించే బహిరంగసభకు జిల్లా నుంచి వేల మంది ఉద్యోగులు తర లిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుండ్రాతిమడుగు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె జానయ్య,మండల నాయకులు, ఉపాధ్యాయులు ఎం ప్రవీణ్ కుమార్, యాదగిరి, మహేష్, సోమయ్య, సురేష్, శ్రీధర్, కమల్ కిషోర్, బాబు , గోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ హామీల అమలుకు బీఆర్ఎస్ నిరసన

- అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బి ఆర్ ఎస్ నాయకులు






**పెద్దవంగర, సెప్టెంబర్ 08 ప్రజావాణి.** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దవంగర మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యేలపై దాడులు, మహిళా ఎమ్మెల్యేల పట్ల అనుచిత వ్యవహారాన్ని ఖండించారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని గ్రామాలలో ప్రారంభించిన పనులను పూర్తి చేయకుండా మాయ మాటలతో పబ్బం కడుపుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వి. రామచంద్రయ్య శర్మ , శ్రీరామ్ సంజయ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, శ్రీరామ్ సుధీర్, రసాల సమ్మయ్య, కనుకుంట్ల వెంకన్న మండల పార్టీ ఉపాధ్యక్షుడు, దుంపల సమ్మయ్య, సల్లెండి సుధాకర్, కుందూరు వెంకన్న, గుగులోతు కవిత సర్పంచులు, పసులేటి వెంకట్రామయ్య , నిమ్మల విజయ గ్రామ పార్టీ అధ్యక్షురాలు, కేశబోయిన కుమారస్వామి, చిలుక బిక్షపతి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు, కూకట్ల వీరన్న, వల్లపు యాకయ్య, నునావత్ బాలు , శ్రీరామ్ రాము, మొగ్రిగాడుదుల శ్రీను మాజీ ఉపసర్పంచులు, కూతురు అనుదీప్, శ్రీరామ్ నవీన్, కూకట్ల సతీష్, బొల్లు సతీష్, జి. భరత్, బొమ్మెర నాగేష్, పాకనాటి సోమిరెడ్డి, పోతుగంటి శ్రీశైలం, బోనం యాకయ్య, యాసరపు ప్రవీణ్, కొమ్ము ఐలయ్య, ఎండి హాఫీజ్, మహాకాళి యాకయ్య తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# తుర్కపల్లిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల భారీ నిరసన రాస్తారోకో...

- బీఆర్ఎస్ నేతల తీరును నిరసిస్తూ 1000 కార్లతో ఎర్రవెల్లి ఫామ్‌హౌస్ ముట్టడికి బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు.
- అడ్డగించిన పోలీసులు..





**సెప్టెంబర్ 08 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో డీసీసీ అధ్యక్షుడు ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ నిరసన రాస్తారోకో నిర్వహించారు. తెలంగాణ అసెంబ్లీ ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు వ్యవహరించిన తీరును , తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్య లను నిరసిస్తూ ఈ ఆందోళన చేపట్టారు కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , ప్రభుత్వ విప్ , నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుల తీరును తీవ్రంగా ఖండించిన నాయకులు , రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను అవమా నించడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడ మేనని అన్నారు. కేసీఆర్ , హరీష్ రావు , కేటీఆర్‌తో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు వెంటనే బహిరంగ క్షమా పణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ముఖ్యంగా దళిత వర్గానికి చెందిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలకు బీఆర్ఎస్ పార్టీ , ఆ పార్టీ ముఖ్య నాయకులు దళిత సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాస్తా రోకో సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని డప్పులు వాయిస్తూ , నినాదాలు చేస్తూ బీఆర్ఎస్ నేతల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. దీంతో తుర్కపల్లి మండల కేంద్రంలో భారీగా వాహనాలు నిలిచి పోయాయి. చిట్యాల–ఢిల్లీ హైవేపై వాహనాల రాక పోకలకు అంతరాయం ఏర్పడగా , కీసర– యాదగిరిగుట్ట హైవేపై కూడా వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం "కేసీఆర్ రాజకీయ చావు డప్పు" కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎర్రవెల్లి ఫామ్ హౌస్ ముట్టడికి కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు భారీగా బయలుదేరారు. ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య , ప్రభుత్వ విప్ , నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో దాదాపు 1000 కార్లతో ఫామ్‌హౌస్ ముట్టడికి బయలుదేరగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అసెంబ్లీ ప్రాంగణం ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు , నవీన్ కుమార్ రెడ్డి చేసిన అను చిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలి పారు. ప్రజాస్వామ్యానికి, శాసనసభ గౌరవానికి విరుద్ధంగా వ్యవహరించి నందుకు నిరసనగా తుర్కపల్లి మండల కేంద్రంలో భారీ రాస్తారోకో నిర్వహించినట్లు పేర్కొన్నారు. సభాపతి పదవికి ఉన్న గౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు , నవీన్ కుమార్ రెడ్డిల శాసనమండలి సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ , మాజీ మంత్రి హరీష్ రావు , కేటీఆర్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు తెలంగాణ ప్రజలకు శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. శాసన సభ , శాసన మండలి వంటి ప్రజాస్వామ్య వ్యవస్థలకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందని, భవిష్యత్‌లో ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు , అవమానకరమైన చర్యలకు పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని బీర్ల అయిలయ్య కోరారు. కాంగ్రెస్ పార్టీ దళితుల గౌరవాన్ని పెంచే విధంగా పనిచేస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో దళితుల పాత్ర ఎంతో కీలకంగా ఉందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ వద్ద 125 అడుగుల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి మరో వైపు 125 అడుగుల వరకు దళిత బిడ్డలను అణిచివేసే వేస్తున్నారని అన్నారు. దళిత బిడ్డలకు ఆత్మగౌరవం ఉందని , కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని వర్గాలను కలుపు కొని ప్రజాపాలన అందిస్తోందన్నారు. ప్రజా పాలన వచ్చిన తర్వాత కూడా దళితులను అణిచి వేసే ధోరణి కొనసాగడం బాధాకరమన్నారు. ఒక దళిత బిడ్డగా ఉన్న తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని ఉద్దేశించి ఆయన తల్లిని ప్రస్తావిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు చేసిన అను చిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దళితుల ఆత్మగౌరవం కోసం ఎంత దూరమైనా వెళ్తామని , ఎంతటి వారినైనా ఎదుర్కొంటా మని బీర్ల అయిలయ్య స్పష్టం చేశారు. దళిత బిడ్డల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు రోడ్లపై బైఠాయించి రాస్తారోకో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నిరసనలో డప్పు ఉన్న ప్రతి ఒక్క వ్యక్తి ఒక డప్పుగా మారి డప్పులు వాయిస్తూ తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారన్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు పరిమిత మైనప్పటికీ , బీఆర్ఎస్ నాయకుల ఆగడాలు మాత్రం ఆగడం లేదని బీర్ల అయిలయ్య విమర్శించారు. దళితుల గౌరవాన్ని కించపరిచే విధంగా వ్యవహరించే వారిని ప్రజలు తగిన విధంగా నిలదీయాలని పిలుపునిచ్చారు.

# తాతా మధు వ్యాఖ్యలకు నిరసనగా బెజ్జంకిలో కాంగ్రెస్ భారీ ర్యాలీ



**బెజ్జంకి, సెప్టెంబర్ 8 (ప్రజావాణి)**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై పరుష పదజాలంతో చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వంద డప్పుల చప్పుళ్లతో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా తాతా మధు వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కేసీఆర్ ఫామ్‌హౌస్ ముట్టడికి కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న పనులను ప్రజలు గమనిస్తున్నారని,రానున్న రోజుల్లో ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్, మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి అక్కరవేణి పోచయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీజిల్ లేక.. ఎడ్లబండితో చెత్త తరలింపు

- పంచాయతీ ఖాతాలో నిధులున్నా వినియోగానికి నోచుకోని వైనం.. వర్క్ ఐడీ లాక్‌తో నిధుల విడుదలకు ఆటంకం
- ట్రాక్టర్‌కు డీజిల్ ఇవ్వకపోవడంపై సర్పంచ్ వినూత్న నిరసన.. అధికారుల తీరుపై ఆగ్రహం





**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, భైంసా, సెప్టెంబర్ 8:--**గ్రామపంచాయతీ ఖాతాలో నిధులు ఉన్నప్పటికీ వాటిని సకాలంలో వినియోగించుకోలేని పరిస్థితి నెలకొనడంతో నిర్మల్ జిల్లా భైంసా మండలం పెండపెల్లి గ్రామంలో పారిశుధ్య నిర్వహణకు ఆటంకం ఏర్పడింది. చెత్త సేకరణకు వినియోగించే ట్రాక్టర్‌కు డీజిల్ ఖర్చులు కూడా అందకపోవడంతో గ్రామ సర్పంచ్ దేశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం వినూత్న నిరసన చేపట్టారు. ట్రాక్టర్‌కు బదులుగా ఎడ్లబండిపై చెత్తను తరలిస్తూ అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. పంచాయతీ ఖాతాలో సుమారు రూ.9.75 లక్షల నిధులు ఉన్నప్పటికీ వాటిని అవసరమైన పనులకు వినియోగించుకోలేని పరిస్థితి ఉందని పంచాయతీ కార్యదర్శి కవిత తెలిపారు. (పి ఎఫ్ఎంఎస్) నిధులు ద్వారా రూ.7.50 లక్షలు, గ్రామపంచాయతీ ఫండ్ ద్వారా రూ.2.75 లక్షలు ఉన్నాయని, అయితే సంబంధిత వర్క్ ఐడీ లాక్ కావడంతో చెక్ ద్వారా నిధులను డ్రా చేసి వినియోగించుకోవడం సాధ్యం కావడం లేదని ఆమె పేర్కొన్నారు. నిధులు ఖాతాలో ఉండి కూడా గ్రామ పారిశుధ్యానికి అవసరమైన రోజువారీ డీజిల్ ఖర్చులు చెల్లించలేని పరిస్థితి రావడంపై సర్పంచ్ దేశెట్టి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో చెత్త సేకరణ నిలిచిపోతే పారిశుధ్య సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీకి నిధులు ఉన్నప్పటికీ వాటిని వినియోగించుకునే అవకాశం లేకపోవడం, మరోవైపు ట్రాక్టర్‌కు డీజిల్ కూడా అందకపోవడం అధికారుల పనితీరుపై ప్రశ్నలు తలెత్తేలా చేస్తోందన్నారు. ప్రజల ఆరోగ్యం, గ్రామ పరిశుభ్రతకు సంబంధించిన అంశంలోనూ నిధుల విడుదలలో జాప్యం కొనసాగడం ఎంతవరకు సమంజసమని సర్పంచ్ ప్రశ్నించారు. డీజిల్ ఖర్చులకు కూడా నిధులు విడుదల కాకపోతే ఇకపై ప్రతిరోజూ ఎడ్లబండిపైనే చెత్తను తరలించి తమ నిరసనను కొనసాగిస్తామని అధికారులను హెచ్చరించారు. వర్క్ ఐడీ లాక్ సమస్యను వెంటనే పరిష్కరించి పంచాయతీ నిధులను వినియోగించుకునే అవకాశం కల్పించడంతో పాటు చెత్త సేకరణ ట్రాక్టర్‌కు డీజిల్ అందేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామ పారిశుధ్యం వంటి ప్రాథమిక అంశంలోనూ పంచాయతీ యంత్రాంగం ఇబ్బందులు ఎదుర్కొంటుండటంపై అధికారుల స్పందనపై గ్రామంలో చర్చ జరుగుతోంది. ఈ నిరసనలో ఉప సర్పంచ్ జాదవ్ గంగాబాయి, జాదవ్ గంగాధర్, నర్సయ్య, ఏ.సాయన్న, సి.కిషన్, బి.రమేష్, బి.గణేష్, బి.గంగన్న, యు.రాజుతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్పీకర్‌ను అవమానించిన ఎమ్మెల్సీపై చర్యలు తీసుకోవాలి

- ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించి పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి.
- అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన ఎస్సీ సెల్ నాయకులు



**ప్రజావాణి,ముస్తాబాద్** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అసభ్య పదజాలంతో దూషిస్తూ అవమానించారని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ ముస్తాబాద్ మండల ఎస్సీ సెల్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ముస్తాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...స్పీకర్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ పదవి నుంచి ఆయనను తొలగించడంతో పాటు, పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేసి, భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను అవమానించడం సరికాదని, ఇలాంటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంపెల్లి శ్రీనివాస్, యారటి కర్ణాకర్, రాజు, సడిమెల దేవయ్య, నల్ల బుచ్చయ్య, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# ఏటీఎంఏ పథకం కింద సమగ్ర పోషక యాజమాన్యం ఐ ఎన్ ఎం పై క్షేత్ర ప్రదర్శన





**చిలిపిచెడ్ సెప్టెంబర్ 08-2026 ప్రజావాణి** ఆత్మ ఏ టి ఎమ్ ఏ పథకం ఆధ్వర్యంలో చిలిపిచెడ్ మండలం, శీలంపల్లి గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతు శ్రీ ఎం. సంజీవరెడ్డి పొలంలో సమగ్ర పోషక యాజమాన్యం ఐ ఎన్ ఎం పద్ధతులపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ, రైతులు రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించి, ఎన్ పీ కె జింక్ మరియు ప్రయోజనకరమైన బ్యాక్టీరియాతో కూడిన జీవన ఎరువును ఆఫ్ వై ఎం (పశువుల ఎరువు) ద్వారా పంటకు అందించడం వల్ల అధిక ప్రయోజనాలు ఉంటాయని వివరించారు. కె వీ కె శాస్త్రవేత్త రవి మాట్లాడుతూ, ఈ మిశ్రమ జీవన ఎరువు వాడటం వలన భూసార పరిరక్షణ జరుగుతుందని, భూమిలోని నత్రజని, భాస్వరం, పొటాషియం, జింక్ ను మొక్కలు సమర్థవంతంగా గ్రహిస్తాయని, వేరు వ్యవస్థ బలంగా తయారై కిరణజన్య సంయోగక్రియ పెరిగి, పూత–కాత అధికంగా వచ్చి దిగుబడి పెరుగుతుందని తెలిపారు. అంతేకాక వ్యాధి నిరోధక శక్తి పెరిగి, 20 నుండి 30 శాతం వరకు రసాయన ఎరువుల ఖర్చు తగ్గుతుందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు కృష్ణవేణి, వంశీ, పీ ఏ సీ ఎస్ చైర్మన్ మరియు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో భారీ ప్రాజెక్ట్.. అనుమతులు ఎక్కడ?

- 32 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులపై సమగ్ర విచారణ జరపాలి: శివశంకర్ గౌడ్

**మొయినాబాద్, సెప్టెంబర్ 8:** మండలంలోని తోలుకట్ట గ్రామ పరిధిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం కేటాయించినట్లు చెబుతున్న 32 ఎకరాల ప్రభుత్వ భూమిలో జరుగుతున్న పనులపై పూర్తి వివరాలను అధికారులు వెల్లడించాలని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ (ఐఎన్టీయూసీ) ప్రధాన కార్యదర్శి భానూరి శివశంకర్ గౌడ్ డిమాండ్ చేశారు.

తోలుకట్ట గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 92, 103, 104 పార్ట్లలో సుమారు 32 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఈ భూమిని ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం కేటాయించినట్లు సమాచారం ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతం సదరు భూమిని జేసీబీలతో చదును చేసే పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అయితే, స్కూల్ నిర్మాణానికి సంబంధించిన మంజూరు పత్రాలు, అనుమతులు లేదా అధికారిక సమాచారం గ్రామ పంచాయతీ కార్యాలయానికి అందినట్లు తమ దృష్టికి రాలేదని గ్రామ కార్యదర్శి



తెలిపినట్లు శివశంకర్ గౌడ్ పేర్కొన్నారు. ఇంత పెద్ద ప్రాజెక్టు విషయంలో స్థానిక గ్రామ పంచాయతీ, సంబంధిత అధికారులకు పూర్తి సమాచారం లేకపోవడంపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. గ్రామాల్లో చిన్నచిన్న అభివృద్ధి పనులకు సైతం శిలాఫలకాలు ఏర్పాటు చేసి ప్రారంభోత్సవాలు నిర్వహిస్తారని, అలాంటిది కోట్ల రూపాయల విలువైన భారీ ప్రాజెక్టుగా చెబుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి ఇప్పటివరకు ఎలాంటి శంకుస్థాపన, అధికారిక ప్రకటన లేకపోవడంపై స్పష్టత అవసరమన్నారు. ప్రభుత్వమే స్కూల్ నిర్మాణానికి భూమిని కేటాయించి ఉంటే, మంజూరు పత్రాలు, భూమి కేటాయింపు వివరాలు, నిర్మాణ అనుమతులు, ప్రాజెక్టు చేపడుతున్న సంస్థ లేదా కాంట్రాక్టు వివరాలను ప్రజలకు వెల్లడించాలని శివశంకర్ గౌడ్ డిమాండ్ చేశారు. అలాగే సంబంధిత మంజూరు పత్రనీ తోలుకట్ట గ్రామ పంచాయతీ కార్యాలయానికి అందించాలని కోరారు. ఇదే సమయంలో, ప్రభుత్వ భూమిలో జరుగుతున్న పనులకు అవసరమైన అన్ని అనుమతులు ఉన్నాయా? భూమిని ఏ సంస్థకు లేదా వ్యక్తికి కేటాయించారు? పనులు చేపడుతున్న సంస్థ ఎవరు? అనే అంశాలపై అధికారులు సమగ్రంగా పరిశీలించాలని ఆయన కోరారు. మొయినాబాద్ తహసీల్దార్ స్వయంగా స్థలాన్ని పరిశీలించి, భూమి కేటాయింపు, అనుమతులు, నిర్మాణ పనులపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని శివశంకర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూమికి సంబంధించిన అంశం కావడంతో అధికారులు పారదర్శకంగా వ్యవహరించి ప్రజల సందేహాలను నివృత్తి చేయాలని ఆయన కోరారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

- అమరవీరుల ఆశయ సాధనకు పునరంకితం కావాలి: సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు



**గరిడేపల్లి, సెప్టెంబర్ 8 (ప్రజావాణి):** భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజలను వెట్టి చాకిరీ నుంచి విముక్తి చేయడం కోసం నాటి నైజాం నవాబులు, దొరలు, దేశ్‌ముఖ్‌లు, భూస్వాములు, ఖాసీం రజ్వీ, రజాకార్ల సేనలకు వ్యతిరేకంగా పోరాడి అమరులైన తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగాలను స్మరించుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ నెల 11 నుంచి 16వ తేదీ వరకు సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను మండలంలోని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించి జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. అమరవీరుల త్యాగాలను నేటి తరానికి తెలియజేయడంతో పాటు, వారు ఆశించిన సమసమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కోరారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని పొనుగోడు గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, గ్రామ మాజీ సర్పంచ్, త్యాగశీలి కామ్రేడ్ అనుమాల లింగయ్య స్మారక స్తూపాన్ని సీపీఐ నాయకులు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. కామ్రేడ్ అనుమాల లింగయ్య తన ఆస్తిలో తన పిల్లలతో సమానంగా మూడోవంతు ఆస్తిని సీపీఐ పార్టీకి విరాళంగా అందించిన గొప్ప త్యాగశీలి అని నాయకులు కొనియాడారు. ఆయన సేవలు, త్యాగాలు పార్టీ శ్రేణులకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అప్పయ్య, రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జిల్లా కనకయ్య, సీపీఐ పొనుగోడు గ్రామ కార్యదర్శి వేశాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం

- శాస్త్రీయ అధ్యయనాలు, భద్రతా ప్రమాణాల సమగ్ర పరిశీలన అనంతరమే నిర్ణయం.
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-** యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని వీడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పాలంపేట ప్రత్యేక అభివృద్ధి ప్రాధికార సంస్థ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ మండల పరిధిలో చేపడుతున్న ఓపెన్‌కాస్ట్ మైనింగ్ పనుల వల్ల కాకతీయ రుద్రేశ్వర రామప్ప దేవాలయానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఓపెన్‌కాస్ట్ మైనింగ్ ఏర్పాటుకు నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం మంజూరు అంశాలపై కమిటీ సభ్యులతో సమగ్రంగా చర్చించారు. ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌కు సంబంధించిన అంశాలపై ఆయా శాఖల అధికారులు తమ పరిధిలోని అభిప్రాయాలను వెల్లడించారు. రామప్ప దేవాలయ పరిరక్షణ, పర్యావరణం,



శాస్త్రీయ అధ్యయనాలు, నిరంతర పర్యవేక్షణతోపాటు సంబంధిత నిబంధనలు, భద్రతా ప్రమాణాల పై విస్తృతంగా చర్చించారు. సంబంధిత శాఖల అధికారులు, కమిటీ సభ్యులు వెల్లడించిన అభిప్రాయాలను నమోదు చేశామని, అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, సింగరేణి భూపాలపల్లి జీఎం రాజేశ్వర్‌రెడ్డి, ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ జీఎం జి. దేవేందర్, పర్యావరణ విభాగం జీఎం పి. సైదులు, ఎక్స్‌ప్లోరేషన్ జీఎం పంకజ్ కులశ్రేష్ఠ, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఆర్.



సునీత, పురావస్తు శాఖ సహాయ సంచాలకురాలు బి. గంగాదేవి, భారత పురావస్తు సర్వేక్షణ శాఖ సీనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్లు అజిత్ ఎం.ఎస్., వంశీకృష్ణ జ్యోతి, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రతినిధులు జె. శ్రీధర్‌రావు, ఆచార్య ఎం.పాండురంగారావు, పాలంపేట సర్పంచ్ సీహెచ్ రాజు, జిల్లా పంచాయతీ అధికారి కె. వెంకయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి రజని, జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం. శివాజీ, ఇర్రిగేషన్ ఈ ఈ నారాయణ, వెంకటాపూర్ తహసిల్దార్ గిరిబాబు, ఎం పి డి ఓ రాజు, సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి దేవాలయానికి ఎల్ఈడీ బోర్డు ఏర్పాటు

- సేవాభావంతో ముందుకొచ్చిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్



ఓదెల మండలంలోని ఉప్పరపల్లె గ్రామంలో కొలువుదీరిన పెద్దమ్మతల్లి దేవాలయానికి పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ ఎల్ఈడీ బోర్డును ఏర్పాటు చేశారు. దేవాలయానికి అవసరమైన సౌకర్యాన్ని కల్పించేందుకు ముందుకు వచ్చి ఎల్ఈడీ బోర్డును అందించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉప్పరపల్లె ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చిట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి సహకరించడం అభినందనీయమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. గ్రామంలోని ఆధ్యాత్మిక ప్రదేశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# రణరంగంగా మారిన పటాన్చెరువు జాతీయ రహదారి!

- పటాన్‌చెరులో ఆందోళనల హోరు..
- కాంగ్రెస్--బీఆర్ఎస్ పోటాపోటీ నిరసనలు
- అనూహ్యంగా దూసుకొచ్చిన పాలిటెక్నిక్ విద్యార్థులు
- శక్తి స్కీమ్ 97 జీవో రద్దు చేయాలని విద్యార్థుల ధర్నా

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 8 (ప్రజావాణి):** పటాన్‌చెరు పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి మంగళవారం ఆందోళనలతో అట్టుడికింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పోటాపోటీగా నిరసనలు చేపట్టగా.. మరోవైపు పాలిటెక్నిక్ విద్యార్థులు శక్తి స్కీమ్ 97 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నాకు దిగారు. ఒకే ప్రాంతంలో మూడు వేర్వేరు ఆందోళనలు జరగడంతో ప్రధాన రహదారిపై ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

ఎమ్మెల్యేల అరెస్టుపై బీఆర్ఎస్ ఆందోళన్న

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. ప్రజాప్రతినిధులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడమేనని ఆరోపిస్తూ ప్రభుత్వ తీరును నిరసించారు.

స్పీకర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ కౌంటర్న్

బీఆర్ఎస్ నిరసనకు ప్రతిగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ





బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్ గౌరవాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. దీంతో ఇరుపార్టీల మధ్య నినాదాల పోరు కొనసాగి, జాతీయ రహదారి రాజకీయ నినాదాలతో మార్మోగింది.

శక్తి స్కీమ్ 97 జీవో రద్దు చేయాలంటూ విద్యార్థుల ధర్నా

ఇదే సమయంలో పాలిటెక్నిక్ విద్యార్థులు శక్తి స్కీమ్ 97 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు. తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, విద్యార్థుల డిమాండ్లపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. విద్యార్థుల ధర్నాతో ప్రధాన రహదారిపై పరిస్థితి మరింత ఉత్కంఠగా మారింది.

మూడు ఆందోళనలు.. పోలీసులకు సవాల్న్

ఒకవైపు కాంగ్రెస్, మరోవైపు బీఆర్ఎస్ నిరసనలు.. ఇంకోవైపు



విద్యార్థుల ధర్నాతో జాతీయ రహదారిపై పరిస్థితిని అదుపులో ఉంచడం పోలీసులకు సవాల్‌గా మారింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపడుతూ, ఇరుపార్టీల శ్రేణులు, విద్యార్థులను సమన్వయం చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. మూడు వర్గాల ఆందోళనలతో పటాన్‌చెరు జాతీయ రహదారి కొద్దిసేపు నిరసనల వేదికగా మారింది. దీంతో పట్టణంలో రాజకీయంగా, సామాజికంగా వేడెక్కిన వాతావరణం కనిపించింది.

# ఈ నెల 10న వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహణ

- జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జ్యోతి



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** సెప్టెంబర్ 10న ఉదయం 9 గంటలకు ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరనారీ చాకలి ఐలమ్మ విగ్రహానికి పుష్పమాలంకరణ చేయడం జరుగుతుందని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ కులస్తులు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా బిసి సంక్షేమ అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలంగాణలో బైక్ ట్యాక్సీల సంక్షోభం...

- రేవంత్ సర్కార్ కొత్త నిబంధనలు.
- రైడర్ల కష్టాలపై మన ప్రజావాణి ప్రత్యేక విశ్లేషణ..

**సెప్టెంబర్ 08 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**

తెలంగాణలో రవాణా రంగం మరో కీలక మలుపు తిరుగుతోంది. సామాన్య ప్రజలకు , ఉద్యోగులకు తక్కువ ఖర్చుతో గమ్య స్థానాలకు చేరవేస్తున్న బైక్ ట్యాక్సీలపై రాష్ట్ర ప్రభుత్వ కొత్త నిబంధనల ఉచ్చు బిగుసుకుంటోంది. ఇప్పటికే పెట్రో ధరల మోత , విపరీతమైన ట్రాఫిక్ చలానాలు , కంపెనీల భారీ కమిషన్లతో సతమతమవుతున్న రైడర్లపై , తాజాగా ప్రభుత్వం తీసుకురానున్న పసుపు రంగు నంబర్ ప్లేట్ నిబంధన పిడుగులా పరిణమించింది. కొత్త నిబంధనల భారం– మాయం కానున్న బైక్ ట్యాక్సీలు రాష్ట్రంలో ఇకపై ర్యాపిడో , ఉబర్ , ఓలా వంటి సేవలు అందించే ప్రతి బైక్ ట్యాక్సీకి ఎల్లో రంగు నంబర్ ప్లేట్ ఉండాలని ప్రభుత్వం నిర్ణయించ నుంది. వైట్ ప్లేట్ (ప్రైవేట్ రిజిస్ట్రేషన్) తో బైక్ ట్యాక్సీ నడిపితే కుదరదని స్పష్టం చేస్తోంది. అయితే , ఈ మార్పు రైడర్ల వెన్ను విరుస్తోంది. బైక్‌ను కమర్షియల్ వెహికల్‌గా మార్చుకోవాలంటే కన్వర్షన్ చార్జీ కింద రూ. 3,000 చెల్లించాలి. దీనికి తోడు కమర్షియల్ రోడ్ ట్యాక్స్ , క్వార్టర్లీ ట్యాక్స్ , ఫిట్‌నెస్ సర్టిఫికెట్ రెన్యూ వల్ ఫీజు , గ్రీన్ ట్యాక్స్ , పర్మిట్ ఫీజులు ఇలా అదనపు భారాలు వేలల్లో మోపాల్సి వస్తుంది. రోజు వారీ సంపాదనతో కుటుంబాలను నెట్టు కొస్తున్న సామాన్య రైడర్లు ఇంత పెద్ద మొత్తంలో పన్నులు చెల్లించడం అసాధ్యం. ఈ నిబంధన కనుక అమలైతే రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 18 వేలకు పైగా బైక్ ట్యాక్సీలు పూర్తిగా కను మరుగయ్యే ప్రమాదం ఉంది. బైక్ ట్యాక్సీలు కనుక రోడ్డెక్కకపోతే , ఆటోలు మరియు క్యాబ్ డ్రైవర్లపై





రద్దీ విపరీతంగా పెరిగి , సామాన్యుల పై ఛార్జీల భారం మరింత మోయరానిదిగా మార నుంది. రైడర్ల నడ్డి విరుస్తున్న కంపెనీల దోపిడీ మరోవైపు ప్రభుత్వ నిబంధనల సంగతి ఇలా ఉంటే , అగ్రిగేటర్ కంపెనీల (ర్యాపిడో , ఉబర్ , ఓలా) తీరు రైడర్ల పాలిట శాపం గా మారింది.

ప్రయాణికుల నుంచి వసూలు చేసే మొత్తంలో కంపెనీలు భారీగా కమిషన్లు కోసేస్తున్నాయి. కష్టపడి నెలంతా రాత్రింబవళ్లు రైడ్లు చేసినా , రైడర్ల చేతికి మిగిలేది శూన్యం. కనీసం బండి మెయింటెనెన్స్ ఖర్చులు కూడా రావడం లేదని రైడర్లు వా పోతున్నారు. నెలరోజులు కష్టపడితే బండి బాడీ డామేజ్ అవ్వడం మినహా, జేబులో రూపాయి కూడా మిగలకుండా కంపెనీలు తమ రక్తం తాగు తున్నాయని రైడర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెరిగిన చలానాలు–రోడ్ల దుస్థితి...

నగరంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నప్పటికీ , ఈ– చలానాల మోత మాత్రం రోజురోజుకూ విపరీతంగా పెరిగిపోతోంది. ట్రాఫిక్ నిబంధనల పేరుతో విధిస్తున్న భారీ జరి మానాలు రైడర్లను తీవ్ర మానసిక ఆందోళనకు గురిచేస్తున్నాయి. రోడ్లు సరిగా వేయకుండా , కేవలం చలానాల రూపంలో వేల రూపాయలు వసూలు చేయడం పై తీవ్ర వ్యతిరేక్త వ్యక్తమవుతోంది. అటు ప్రయాణికులకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి రావడంతో , ఆటోలు మరియు బైక్ ట్యాక్సీలకు ఆదరణ తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ అదనపు నిబంధనలు రైడర్ల ఉపాధిని పూర్తిగా ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. ముగింపు లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న బైక్ ట్యాక్సీ రంగాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. విపరీతమైన పన్నులు , కమర్షియల్ చార్జీల పేరుతో పేద రైడర్ల పొట్ట కొట్టకుండా వెసులు బాట్లు కల్పించాలి. అలాగే కంపెనీలు వసూలు చేసే అసంబద్ధమైన కమిషన్ల పై రవాణా శాఖ నియంత్రణ తీసుకురావాలి. అప్పుడే సామాన్యులకు అందు బాటులో ఉండే ఈ ప్రయాణ సౌకర్యం నిల బడుతుంది , లేదంటే వేలాది మంది ఉపాధి కోల్పోయి రోడ్డున పడే ప్రమాదం ఉంది. ఇప్పటి కైనా రాష్ట్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు ఎత్తివేస్తూ రాపిడో , ఉబర్ , వోల్వా నడుపుకుంటూ జీవనో పాధి పొందుతున్న వారికి ప్రత్యామ్నాయం చేయాలని నిరుద్యోగులు కోరుతున్నారు.

# మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల దౌర్జన్యాలను ఖండిస్తూ జోగిపేటలో బీఆర్ఎస్ భారీ నిరసన





**జోగిపేట, సెప్టెంబర్ 8: మన సమగ్ర ప్రజావాణి సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** బీఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల దౌర్జన్యాలను నిరసిస్తూ జోగిపేట పట్టణంలో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులు, మహిళా కార్యకర్తలు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా క్రాంతి కిరణ్ మాట్లాడుతూ.. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిలను మహిళా ఎమ్మెల్యేలు అనే గౌరవం లేకుండా పురుష పోలీసులు మెడ, గొంతు పట్టుకుని లాక్కెళ్లడం తీవ్ర అవమానకరమని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులతో ప్రతిపక్ష నాయకులు, మహిళా ప్రజాప్రతినిధులపై దౌర్జన్యాలు చేయిస్తోందని ఆరోపించారు. మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన ఘటనను తెలంగాణ మహిళా లోకం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కేసీఆర్ పై దాడికి ఉసిగొల్పడం, ఆయన ఫామ్‌హౌస్‌ను ముట్టడించాలంటూ ప్రేరేపించడం వంటి చర్యలు హేయమైనవని విమర్శించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లేకపోతే బీఆర్ఎస్ పార్టీ తగ్గేదే లేదని క్రాంతి కిరణ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పి. జైపాల్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్లు పి. నారాయణ ముదిరాజ్, డి.బి. నాగభూషణం, మాజీ ఎంపీపీ జె. బాలయ్య, బీఆర్ఎస్ నాయకులు పట్లూరి శివశేఖర్, చాపల వెంకటేశం, సార శ్రీధర్, బి. వీరప్ప, శివకుమార్, మాచర్ల విజయ్‌కుమార్, రవి, సుంకే రమేష్, శేషుకుమార్, బిర్ల శంకర్, పల్లె వెంకటరమణ, కరుణాకర్ పరిపూర్ణం, సంతోష్, మొగులయ్య, సటికే రాజు తదితరులతో పాటు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **RAYINIPATLA KUMARASWAMY**, Printed at **RAMANI WEB OFFSET PRINTERS**, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : **RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS**, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. **RNI NO:TGTEL/25/A5443** Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- ప్రశ్నిస్తే అరెస్టులా? కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ మండిపాటు



**బెజ్జంకి,సెప్టెంబర్ 8 (ప్రజావాణి)**విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనకు సిద్ధమైన బీజేపీ, బీజేవైఎం నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బీజేపీ సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల సోషల్ మీడియా కన్వీనర్ దొడ్ల ప్రశాంత్ విమర్శించారు. ఇందిరాపార్క్ వద్ద శాంతియుత నిరసనకు అనుమతులు నిరాకరించి, చలో అసెంబ్లీకి పిలుపునివ్వగానే నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతున్నదానికి నిదర్శనమన్నారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు.. విద్యార్థుల హక్కుల కోసం బీజేపీ చివరి వరకు పోరాడుతుందని దొడ్ల ప్రశాంత్ స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేసి, అరెస్టు చేసిన బీజేపీ, బీజేవైఎం నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## మతిస్థిమితం లేని బాలికను తల్లితండ్రుల ఆచూకీ తెలుసుకొని అప్పగించిన జిల్లా సంక్షేమ శాఖ సామాజిక ప్రక్రియ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.



**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి. సెప్టెంబర్ 8** జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి మాట్లాడుతూ నల్లగొండా జిల్లా, మునుగోడు మండలానికి చెందిన దంపతులకు చెందిన మతి స్తిమితం లేని అమ్మాయి గత 11 సంవత్సరాల క్రితం ఇంటి నుండి తప్పిపోయి మెదక్ జిల్లా బేతాని సంరక్షణ ఆశ్రమంలో గత 11 సంవత్సరాలుగా ఆశ్రయం పొందుతుందని వివరించారు.అమ్మాయికి ఆధార కార్డు లేకపోవడం తో అమ్మాయికి ఆధార కార్డు చేపించే ప్రయత్నంలో చాలా సార్లు రిజెక్టు కావడం జరిగినది. అమ్మాయిని మాదాపూర్ లోని ఆధార సెంటర్ లో నమోదు చేయగా ఆధార నెంబర్ రావడంతో దాని ఆధారంగా తల్లితండ్రుల ఆచూకి కనిపెట్టి వారిని పిలిపించి అమ్మాయిని తమ తల్లితండ్రులకు అప్పగించడం జరిగినది ఇట్టి విషయం పై తల్లి తండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, నాగరాజు, శ్రీనివాస్, సరిత మంజుల మరియు బేతాని ఆశ్రమ సోషల్ వర్కర్ వీరబాబు గారు పాల్గొనడం జరిగినది.

# నేడు బెక్కల్ లో కపిశ్వర ట్రాక్టర్ ఉచిత సర్వీస్ క్యాంప్




**మద్దూరు సెప్టెంబర్ 8, ప్రజా వాణి,**మండలంలోని బెక్కల్ గ్రామ రామలింగేశ్వర స్వామి దేవాలయ గుట్ట సమీపంలో చేర్యాల కపీశ్వర పవర్ ట్రాక్ షోరూమ్ ఆధ్వర్యంలో ఉచిత సర్వీస్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు నిర్వహించే ఉచిత సర్వీస్ క్యాంప్ ను పవర్ ట్రాక్ ట్రాక్టర్ల యజమానులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# తాత మధు వాక్యాలపై భగ్గుమన్న కాంగ్రెస్

- స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు దిష్టిబొమ్మ దహనం





**ప్రజావాణి సెప్టెంబర్ 8** కమలాపూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ ఎస్సి సేల్ ఆధ్వర్యంలో నిన్న అసెంబ్లీ సాక్షిగా ఒక దళిత స్పీకర్ ను అసభ్య పదజాలంతో దూషించిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు ఎమ్మెల్సీ పదవి నుండి తక్షణమే తొలగించి అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి జైలుకు పంపాలని భారీ నిరసన కార్యక్రమం చేపట్టి తాత మధు దిష్టిబొమ్మను దహనం చేయనైనది బి ఆర్ ఎస్ పార్టీ DNA లోనే దళిత వ్యతిరేకత ఉన్న విషయాన్ని గ్రహించి కూడా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లాంటి నాయకులు కేటీఆర్ తో వంత పాడడం చాలా సిగ్గుచేటు అయిన విషయాన్ని తెలుపనైంది దళిత స్పీకర్ పై గడ్డం మధు ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తౌటం రవీందర్ బాలస్వామి రమేష్ గౌడ్ మాట్ల రమేష్ డాక్టర్ మౌటం కుమారస్వామి విష్ణు దాస్ వంశీధర్ రావు బొల్లం రాజిరెడ్డి పుల్ల శ్రీనివాస్ పుడేటి బిక్షపతి మాట్ల కళ్యాణ్ పుల్ల శోభన్ నాగరాజు ప్రభాకర్ రవీందర్ అనిల్ బిక్షపతి నవీన్ చీరాల రోహిత్ మనీష్ రాములు చంద్రమౌళి సురేష్ ఐలయ్య సురేష్

# బస్టాండ్‌లో వసతులు కల్పించాల్సిందే

- కనీస వసతులు లేక అవస్థలు
- తాగునీరు, మరుగుదొడ్లు కరువు
- ఎండా.. వానలో ప్రయాణికుల పాట్లు
- తక్షణమే వసతులు కల్పించాలని స్థానికుల డిమాండ్



**కొమురంభీమ్, సెప్టెంబర్ 8, (ప్రజావాణి)**పెంచికల్‌పేట్: మండల కేంద్రంలోని బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, కూర్చునే బెంచీలు, సరైన షెడ్డు లేక ఎండా, వానలో అవస్థలు తప్పడం లేదు. బస్టాండ్ బోర్డు సైతం పక్కకు పడేసి ఉంది. లిలిప్రయాణికుల ఇబ్బందులను అధికారులు వెంటనే గుర్తించి బస్టాండ్‌లో తాగునీరు, మరుగుదొడ్లు, బెంచీలు, షెడ్డు ఏర్పాటు చేయాలని స్థానికులు స్పష్టంగా డిమాండ్ చేస్తున్నారు. సమస్యను ఇకపై వాయిదా వేయకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తాం

- ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి,సెప్టెంబర్ 08(ప్రజా వాణి)**అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ, గతంలో కేసీఆర్ ప్రభుత్వం సభా సంప్రదాయాలను, ప్రజాస్వామ్య విలువలను గౌరవించిందని,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.మహిళలకు గౌరవం ఇస్తామని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం,అసెంబ్లీ ప్రాంగణంలో మహిళా ఎమ్మెల్యేల పట్ల వ్యవహరించిన తీరుతో తన అసలు వైఖరిని బయటపెట్టుకుందని అన్నారు.సీతక్క రాజకీయ డ్రామాలు ఇక ఆపాలని హితవుపలికారు.సహచర మంత్రి కొండా సురేఖ విషయంలో జరిగిన పరిణామాలపై సీతక్క ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు?.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కడియం శ్రీహరికి డిప్యూటీ సీఎం,ఎంపీ,ఎమ్మెల్యే వంటి కీలక పదవుల్లో అవకాశాలు కల్పించిన ఘనత కేసీఆర్‌దేనని గుర్తు చేశారు.దళితులకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చి గౌరవించిన చరిత్ర కూడా కేసీఆర్‌దేనన్నారు.దళిత బంధు ద్వారా కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించిన కేసీఆర్ ప్రభుత్వం,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రూ.12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయకుండా దళితులను మోసం చేసిందని ఆరోపించారు.గిరిజన మహిళలపై లగచర్లలో అఘాయిత్యాలకు పాల్పడింది మీ ప్రభుత్వం లోనే కదా అని అన్నారు.రేవంత్ రెడ్డి రాజకీయాలు చేయాలనుకుంటే శాసనసభలో ప్రజా సమస్యలపై చర్చించాలని హితవు పలికారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలయ్యాయో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రైతులకు ఇచ్చిన హామీలు, నిరుద్యోగులకు ఇచ్చిన మాటలు, మహిళలకు ప్రకటించిన పథకాలపై సమాధానం చెప్పకుండా ప్రతిపక్ష నేతలపై విమర్శలు చేయడం,రాజకీయ కక్షలు సాధించడం ద్వారా ప్రజా సమస్యలను పక్కదారి పట్టించలేరని అన్నారు.తెలంగాణ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని,ఎవరు ఏం మాట్లాడుతున్నారు, ఎవరు ఏం చేస్తున్నారో ప్రజలకు స్పష్టంగా తెలుసని అన్నారు.ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని,రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆమె ధీమా వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ మాజీ సభ్యురాలు కవిత, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, మాజీ జిల్లా చైర్మన్ కుమారి ఆంగోత్ బిందు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ విమర్శలకు పోతంగల్ కాంగ్రెస్ నేతల కౌంటర్

- పోచారం శ్రీనివాస్‌రెడ్డిపై బాజిరెడ్డి గోవర్ధన్ విమర్శలు మానుకోవాలి.
- పోచారం నాయకత్వ ంలో ప్రజాపాలనలో బాన్సువాడ అభివృద్ధికి రూ.337 కోట్లు.
- బాన్సువాడ అభివృద్ధిపై బీఆర్ఎస్ నేతలు వాస్తవాలు తెలుసుకోవాలి.
- పోచారం గెలుపు ప్రజలతో ఉన్న అనుబంధానికి నిదర్శనం.
- పారదర్శకతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజాపాలన.
- కుటుంబ రాజకీయాలపై బీఆర్ఎస్ విమర్శలకు కాంగ్రెస్ నేతల కౌంటర్.
- పోతంగల్లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం.





**కోటగిరి/ప్రజావాణి:-**నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండల కేంద్రంలో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన సమరభేరి సభలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో పాటుగా ఇతర బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ,బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ముక్తకంఠంతో ఖండించారు.ఈ సందర్భం గా పలువురు నాయకులు మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్న ప్రజాపాలనపై,పోచారం శ్రీనివాస్‌రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు చేసిన విమర్శలు నిరాధారమైనవని అన్నారు.ఒక ఎమ్మెల్యే మరో ఎమ్మెల్యేను విమర్శించడం రాజకీయాల్లో సహజమేనని అయితే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన నాయకుడితో పాటు ఆయన కుటుంబ సభ్యులపై అసత్య ఆరోపణ లు చేయడం సరికాదని పేర్కొన్నారు.పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఏ ప్రభుత్వ హయాంలో ఉన్నా బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చి పనిచేశారని.కేసీఆర్ ప్రభుత్వం నిధులు ఇవ్వడం వల్లే బాన్సువాడ అభివృద్ధి చెందిందని బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొనడం సరికాదు. అదే ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా పని చేసిన ఆయన తన నియోజ కవర్గానికి ఎంతమేర అభివృద్ధి చేశారో ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు.బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధిపై బీఆర్ఎస్ నాయకులతో చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కూడా పోచారం శ్రీనివాస్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు సమీకరించి నియోజక వర్గ అభివృద్ధిని కొనసాగిస్తున్నారని తెలిపారు.ప్రజాపాలనలో బాన్సువాడ నియోజకవర్గంలో సుమారు రూ.337 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. సీఆర్ఆర్ పనులకు రూ.15 కోట్లు, ఎస్సీ సబ్‌ప్లాన్‌కు రూ.20 కోట్లు,పీఎంఎఫ్‌సీకి రూ.4 కోట్లు,ఎన్ఆర్ఈజీఎస్ రోడ్లకు రూ.26 కోట్లు,గ్రామ పంచాయతీలు, అంగన్‌వాడీలకు రూ.5 కోట్లు,యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి రూ.200 కోట్లు, చెక్‌పోస్ట్ నుంచి సాలూరు వరకు రోడ్డు విస్తరణకు రూ.22 కోట్లు,హెచ్ఐఎం పథకం కింద రోడ్ల నిర్మాణానికి రూ.20 కోట్లు కేటాయించినట్లు వివరించారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి కుమారులు రాజకీయా ల్లోకి రావడంపై బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను కూడా కాంగ్రెస్ నాయకులు తప్పుబట్టారు. రాజకీయాల్లో ప్రతి ఒక్కరికీ అవకాశాలు ఉంటాయని,ప్రజాసేవ చేయాలనే ఆసక్తితో కుటుంబ సభ్యులు రాజకీయాల్లోకి రావడం తప్పు కాదని అన్నారు.ఇతరుల కుటుంబ సభ్యులు రాజకీయాల్లోకి వస్తే విమర్శించడం,అదే సమయంలో తమ కుటుంబ సభ్యులు రాజకీయాల్లో ఉండటాన్ని సమర్థించు కోవడం సరికాదని పేర్కొన్నారు.పోచారం శ్రీనివాస్‌రెడ్డి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని,అందుకే ప్రజల మద్దతుతో మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారని కాంగ్రెస్ నాయకులు అన్నారు.ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ తరఫున పోచారం శ్రీనివాస్‌రెడ్డి అత్యధిక విజయం సాధించడం ఆయనకు ప్రజలతో ఉన్న అనుబంధానికి నిదర్శనమని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మధు,నవీన్ కుమార్‌తో పాటు శాసనసభ స్పీకర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు ఖండించారు.దళిత నాయకుడిని స్పీకర్‌గా నియమించిన నేపథ్యంలో ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. సంబంధిత నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోతంగల్ మండల కాంగ్రెస్ పార్టీ తరఫున కోరారు.గత బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం భారీగా అప్పుల పాలైందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.గత ప్రభుత్వ హయాం లో సుమారు రూ.8 లక్షల కోట్ల అప్పులు చేశారని పేర్కొం టూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలను ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా అమలు చేస్తూ అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలు అందిస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లతో పాటు వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల పరిష్కారం కోసం పోచారం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నారని అన్నారు.ఇది వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని,బాన్సువాడ నియోజకవర్గ ప్రజల ప్రయోజనాల కోసమేనని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డుల మంజూరు,ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ,రైతులకు వివిధ సంక్షేమ పథకాల అమలు వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని నాయకులు తెలిపారు.గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుత పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ సమరభేరి సభలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలను ముక్తకంఠంతో ఖండిస్తున్నా మని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బాన్సువాడ నియోజకవర్గానికి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు కొనసాగిస్తున్న ఘనత పోచారం శ్రీనివాస్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు.నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని పరిశీలించిన తర్వాతే బీఆర్ఎస్ నాయకులు మాట్లాడాలని హితవు పలికారు.ఈ సమావేశంలో పోతంగల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పాల శంకర్,మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు,మండల సర్పంచుల ఫోరం కన్వీనర్ సింధె షాజీ పాటిల్,మాజీ ఎంపీపీ గంధపు పవన్,మాజీ మండల అధ్యక్షుడు ఏజాజ్ ఖాన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నీరడి గంగాధర్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జుమ్మా ఖాన్,మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు,కాంగ్రె స్ సీనియర్ నాయకులు పుల్కంటి సాయిలు,సాయ గౌడ్,గంట్ల విఠల్, ధన్‌రాజ్,శివరాజ్ పటేల్,గంట్ల రవి, సుభాష్,గంగాధర్,గంగులు,సంజు పటేల్,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 18న మహా ధర్నా ను విజయవంతం చేయండి

- కొత్తగూడ మండల కేంద్రంలో తుడుం దెబ్బ పిలుపు, కరపత్రం ఆవిష్కరణ
- ఎస్టీ జాబితా నుండి లంబాడిలను తొలిగించుటకు కమిషన్ నియమించాలి
- తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షుడు వట్టం ఉపేందర్



**కొత్తగూడ మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 08. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలో ఆదివాసీ ఆత్మ గోషా కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షుడు వట్టం ఉపేందర్, జాతీయ ప్రధాన కార్యదర్శి రమణాల లక్ష్మయ్య లు మాట్లాడుతూ... సెప్టెంబర్ 18న, తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఇందిరా పార్క్ లో ఆదివాసీ ఆత్మ గోషా మహా ధర్నా కార్యక్రమం షెడ్యూల్ తెగల జాబితా నుండి ( ఎస్టి ల నుండి) లంబాడిలను తొలిగించుటకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కమిషన్ నియమించాలని, ఇందిరా పార్క్ వద్ద జరుగు మహ ధర్నా ను విజయవంతం చేయాలని, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ, ఆధార్ సొసైటీ, ఏఈ డబ్ల్యూ సి ఎ. సంఘాలు పిలుపునిచ్చాయి. తెలంగాణ రాష్ట్రంలో భారత రాజ్యాంగానికి విరుద్ధంగా లంబాడీలను ఎస్టి జాబితాలో చేర్చడంతో, రాజస్థాన్ లో ఓసి, మహారాష్ట్రలో ఉన్న బీసీలు, కర్ణాటకలో ఉన్న ఎస్సీలు విపరీతంగా తెలంగాణ ప్రాంతానికి వలస వచ్చి, ఆదివాసులకు అందవలసిన విద్య, ఉద్యోగ, రాజకీయ పరమైన రిజర్వేషన్ కొల్లగొడుతున్నారని, వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించుటకు కమిషన్ నియమించేంత వరకు, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆదివాసీలు ఐక్యంగా ఉద్యమించి పోరాటం చేయాలని, తెలంగాణ రాష్ట్ర నడి బొడ్డులో ఇందిరా పార్క్ వద్ద జరిగే ఆదివాసీల ఆత్మ గోషా మహా ధర్నాకు ఆదివాసీ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు,ప్రజాస్వామిక వాదులు వేలాది గా కదిలీరవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షుడు వట్టం ఉపేందర్,తుడుం దెబ్బ జాతీయ ప్రధాన కార్యదర్శి రమణాల లక్ష్మయ్య, తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్క యాదగిరి, వట్టం కన్నయ్య, కొత్తగూడ మండల తుడుం దెబ్బ అధ్యక్షుడు పూణెం సందీప్, కొత్తగూడ మండల ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్య, తుడుం దెబ్బ మండల కమిటీ సభ్యులు ఈసం వెంకన్న, బీజ్జ సందీప్, బుర్క శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ మండల కేంద్రంలోని హైస్కూల్లో కోకో కబడ్డీ క్రీడలను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి





**ప్రజావాణి సెప్టెంబర్ 8** కమలాపూర్ మండలం ఈరోజు కమలాపూర్ మండల కేంద్రంలోని బాయ్స్ హై స్కూల్ లో నిర్వహించిన మండల స్థాయి టోర్నమెంటును ప్రారంభించిన కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్... ఈ సందర్భంగా కబడ్డీ కోకో క్రీడాలను ప్రారంభించిన అనంతరం ఝాన్సీ రాణి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలకు కూడా విద్యార్థిని విద్యార్థులు ప్రాధాన్యత ఇవ్వాలని సెల్ ఫోన్ల కు బానిసలు కావద్దని వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రీడలతో మానసిక ఉల్లాసమే కాకుండా శరీరక దృఢత్వం ఏర్పడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ నవీన్ ఎస్ఐ దిలీప్ సర్పంచ్ పబ్బు సతీష్ ఉపసర్పంచ్ పుల్ల శ్రీనివాస్ ప్రధాన ఉపాధ్యాయులు శివకుమార్ మండలంలోని పిఈటిలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# భూ సమస్యలకు చెక్ పెట్టేందుకే రీ సర్వే!

- రైతుల సహకారంతోనే పకడ్బందీగా భూ రికార్డుల ప్రక్షాళన
- వరంగల్ అదనపు కలెక్టర్ ఎల్.కిషోర్‌కుమార్





**చెన్నారావుపేట సెప్టెంబర్ 08 ప్రజావాణి** భూముల సరిహద్దులు, హక్కులు, రికార్డుల్లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వేకు రైతులు సంపూర్ణ సహకారం అందించాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ ఎల్.కిషోర్‌కుమార్ కోరారు. రీ సర్వే ప్రక్రియను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సోమవారం చెన్నారావుపేట మండలం తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో కొనసాగుతున్న రీ సర్వే పనులను జిల్లా ఏడి శ్రీనివాసులతో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి సర్వే పురోగతిని తెలుసుకున్నారు. అనంతరం రైతులతో మాట్లాడి భూ సమస్యలు, రికార్డులకు సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం రీ సర్వేను పైలట్ ప్రాజెక్టుగా మండలంలోని తిమ్మరాయినిపహాడ్,జల్లి, అక్కల్‌చెడ, లింగాపురం, కోనాపురం గ్రామాల్లో చేపడుతోందని అదనపు కలెక్టర్ తెలిపారు. భవిష్యత్‌లో భూములపై వివాదాలు తలెత్తకుండా పక్కా వివరాలతో రికార్డులను రూపొందించడమే రీ సర్వే ఉద్దేశమన్నారు. ప్రతి రైతు తమ భూములకు సంబంధించిన వివరాలను అధికారులకు అందించి సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు.రీ సర్వే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భూ వివరాల నమోదు, రైతుల బాధ్యతలపై అధికారులకు, రైతులకు ఆయన పలు సూచనలు చేశారు. భూ సమస్యల పరిష్కారానికి ఈ ప్రక్రియ కీలకంగా మారుతుందని పేర్కొన్నారు. రీ సర్వే పరిశీలనలో తహసీల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ, సర్పంచ్ ధారావత్ రమేష్, మండల గిర్దావర్లు రషీద్, మమత, మండల రెవెన్యూ సర్వేయర్,పంచాయతీ కార్యదర్శి కాసుల రాంబాబు, వార్డు సభ్యులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని కలిసిన బిఆర్ఎస్ నాయకుడు



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల నూతన ఎస్సై పి.నరేష్ ను మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు చిర్రగోని కిరణ్ గౌడ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.శుభాభినందనలు తెలిపారు.ఎస్సై నరేష్ విధి నిర్వహణలో ఇనుగుర్తి మండలం మరింత శాంతియుతంగా ఉండాలని,డ్రగ్స్ వంటి మారకద్రవ్యాలు రహిత మండలం గా రూపొందాలని ఆకాంక్షించారు. పోలీసు శాఖకు తాము నిరంతరం సహకరిస్తామని తెలిపారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, సెప్టెంబర్ 08(ప్రజా వాణి )** ప్రతిభా కలిగిన విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడోత్సవాలు ఎంతో దోహదపడతాయని గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతీ హతిరామ్ నాయక్,పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ అన్నారు. మండల స్థాయి ఎంపికకు క్రీడోత్సవాలు కబడ్డీ,వాలీబాల్, ఖో ఖో పోటీలను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర క్రీడా మైదానంలో మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,విద్యార్థులు క్రీడల్లో మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.మానసిక ఉల్లాసానికి క్రీడోత్సవాలు ఎంతో దోహదపడతాయని చదువుతోపాటు విద్యార్థులు పాఠశాల స్థాయిలో రాణిస్తే గ్రామాలకు,పాఠశాలకు మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మంకిడి వీరభద్రరావు,విశ్రాంత ఉపాధ్యాయులు శివనాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు గంగావత్ రామ్ సింగ్ నాయక్, పీఈటీలు శ్రీను,పద్మ,శంకర్,హరి,శేఖర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నది

- అంబేద్కర్ విగ్రహానికి బి ఆర్ ఎస్ నేతల వినతి పత్రం





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 8 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలి అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నేతల వినతిపత్రం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ, రాజ్యాంగం కల్పించిన ప్రజల హక్కులను అణచివేస్తున్న తీరును నిరసిస్తూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో 420 హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.రైతులకు రైతు భరోసా, కౌలు రైతులకు పెట్టుబడి సాయం, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, విద్యార్థులకు విద్యాభరోసా, పెండింగ్ ఫీజు బకాయిల చెల్లింపు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల పెన్షన్ల పెంపు వంటి అనేక హామీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం పోలీసు బలాన్ని ప్రయోగిస్తూ ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులను అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.గత ఏడు రోజులుగా బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ప్రజల తరఫున ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నాయకులను అరెస్టులు చేయడం, నిరసనలను అడ్డుకోవడం ద్వారా ప్రభుత్వం ప్రజల గొంతును నొక్కే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.అసెంబ్లీ వంటి ప్రజాస్వామ్య వేదికలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై, ముఖ్యంగా మహిళా ఎమ్మెల్యేలపై దురుసుగా వ్యవహరించడం అత్యంత బాధాకరమని అన్నారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి తన హక్కుల కోసం ప్రశ్నించే, నిరసన తెలిపే, ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడే స్వేచ్ఛను కల్పించిందని బీఆర్ఎస్ నాయకులు గుర్తుచేశారు. అలాంటి రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాల్సిన ప్రభుత్వమే ప్రజల గొంతును అణచివేయడం సరికాదన్నారు.ప్రజలకు నిరసన తెలిపే హక్కును పరిరక్షిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత అదే హక్కును కాలరాస్తోందని విమర్శించారు. హామీల అమలును ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉంది.. ఆ హక్కును అణచివేసే అధికారం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు.బాబాసాహెబ్ అంబేద్కర్ గారూ మీ స్ఫూర్తితో దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు నిలబడుతున్నాయి. తెలంగాణలో ప్రజల హక్కులను, నిరసన తెలిపే స్వేచ్ఛను, ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కును కాపాడాలని మీ విగ్రహం సాక్షిగా వేడుకుంటున్నాం. ప్రజాస్వామ్య విలువలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన సమాధానం చెప్పేలా ఆశీర్వదించాలి" అని బీఆర్ఎస్ నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ శాసనసభ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దహనం





**మేడిపల్లి సెప్టెంబర్ 08( మన ప్రజావాణి)** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత, అహంకారపూరిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బోడుప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.మంగళవారం బోడుప్పల్ డివిజన్--11 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో చెంగిచెర్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుల భాగస్వామ్యంతో బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం వద్ద,బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవిలో ఉన్న తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం అత్యంత అమానిష్యమని పేర్కొన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పొగుల నర్సింహ్మారెడ్డి,బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి–బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మక్ అజయ్,మేడ్చల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర రాహుల్ యాదవ్,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అసర్ల బీరప్ప,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దుల శ్రీకాంత్ యాదవ్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సమత యాదవ్,మాజీ కార్పొరేటర్లు,నాయకులు మహిళలు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రైతు సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు

- వల్లపు రెడ్డి రజనీకర్ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు



**ప్రజావాణి,నంగునూరు, సెప్టెంబర్ 8 :**రైతులకు అరకొరగా విద్యుత్ సరఫరా చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు వల్లపు రెడ్డి రజనీకర్‌రెడ్డి ఆరోపించారు. నంగునూరు మండల బీజేపీ అధ్యక్షుడు చౌడుచర్ల వెంకటరామిరెడ్డి అధ్యక్షతన మంగళవారం నంగునూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. రైతులకు సరిపడా విద్యుత్ అందించడం లేదని విమర్శించారు. వర్షాభావ పరిస్థితులతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం తమ ఘనత అని చెప్పుకునే వారు రైతులకు కాల్వల ద్వారా నీరు అందించడంపై దృష్టి పెట్టడం లేదని విమర్శించారు.రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ వెలుపల వ్యవహరించిన తీరుపై రజనీకర్‌రెడ్డి విమర్శలు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు టీషర్ట్ విప్పి నిరసన వ్యక్తం చేయడం సరికాదన్నారు. మహిళా ఎమ్మెల్యేలు ఉన్న సమయంలో ఇలా వ్యవహరించడం సభ్య సమాజానికి ఎలాంటి సందేశం ఇస్తుందని ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించాల్సిన నాయకులు బయటకు వచ్చి ఇలా నిరసన వ్యక్తం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. స్పీకర్‌ను ఇష్టానుసారంగా దూషించడం కూడా సమర్థనీయం కాదన్నారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు ఆధ్వర్యంలో 22ఏ సమస్య, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆందోళనలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ అంశాలు ప్రజల్లోకి వెళ్లకుండా చేయడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పరస్పరం రాజకీయ నాటకాలు ఆడుతున్నాయని ఆరోపించారు.ప్రజా సమస్యలపై బీజేపీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. రైతులు, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతిరెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కోల సతీశ్, మండల కోశాధికారి బూరుగు శ్రీనివాస గౌడ్, జిల్లా కమిటీ సభ్యుడు జీడిపల్లి రజనీకర్ రెడ్డి పాల్గొన్నారు. బీజేపీ సీనియర్ నాయకులు ఎన్న రాజయ్య, గంధం పరమేశ్‌రెడ్డి, సల్ల సత్తిరెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# గోదావరి, సాగర్ జలాలను త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యత

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** సాగర్, గోదావరి జలాలను త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతతో కాపాడుకోవాలని, రైతులు నీటి అవసరమున్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగువైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు.

మంగళవారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పల్లెగూడెం ఎన్ఎస్పీ కాల్వ లింకు కెనాల్ పునరుద్ధరణ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సాగర్ జలాల ప్రవాహాన్ని పరిశీలించి, సాగర్ కాలువ నుంచి ఏదులాపురం చెరువుకు నీటి సరఫరా జరిగే కాలువ, తూము మరమ్మత్తు పనుల పై మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత కాలువ పరిస్థితి, సాగర్ కాలువ నుంచి ఏదులాపురం చెరువు వరకు ఉన్న దూరం, నీటి సాఫీగా ప్రవహించేందుకు అనువైన పరిస్థితులు తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. సాధ్యమైనంత త్వరితగతిన కాలువ, తూము పునరుద్ధరణ పనులను పూర్తిచేయాలని, త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగా సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలం పరిధిలో నిర్వహిస్తున్న ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ పై ఆరా తీశారు. నోటీసులు అందుకున్న ఓటర్లు ఏ ఒక్కరు మిస్ కాకుండా ప్రతి ఒక్కరిని హియరింగ్ కు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలను అందించేందుకు సైతం చర్యలు చేపట్టాలన్నారు.

అనంతరం రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం డీప్‌కట్ వద్ద జలాల పరిస్థితిని పరిశీలించారు. అధికారులు, ఇంజనీర్లతో ప్రస్తుత నీటి లభ్యత, త్రాగునీటి సంరక్షణ, వివిధ కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం సూపర్ ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో గోదావరి, సాగర్ నుంచి తరలిస్తున్న నీటిని త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించాలని, త్రాగునీటి అవసరాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రాధాన్యత క్రమంలో నీటిని వినియోగించాలని అన్నారు. వివిధ కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

నీటి ప్రవాహాల్లో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా కాలువలు, రెగ్యులేటర్లు, అవుట్‌లెట్లను నిరంతరం తనిఖీ చేయాలని, నీటి లభ్యతను బట్టి చెరువులను నింపేందుకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో ఇర్రిగేషన్ సీఈ వాసంతి,ఖమ్మం ఎస్ఈ ఎం.వెంకటేశ్వర్లు, ఆర్డీవో శ్రీనివాస్, వైరా ఈఈ బాబురావు, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, తహసీల్దార్లు వినయేందర్ రెడ్డి, అరుణ, ఇరిగేషన్ ఏఈ విక్రమ్ తో పాటు పలువురు మున్సిపల్, ఇరిగేషన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల ఎంపికపై గ్రామసభ

- పారిగాంలో ఉపాధి హామీపై గ్రామసభ
- పథకం ప్రయోజనాలపై జుజ రజినీకాంత్ అవగాహన
- గ్రామ అవసరాలకు అనుగుణంగా పనుల ఎంపిక
- అర్హులైన కుటుంబాలకు ఉపాధి కల్పనకు ప్రాధాన్యం
- ఉపాధి పనుల ఎంపికపై గ్రామసభ



**సిర్పూర్(టి):** మండలంలోని పారిగాం గ్రామపంచాయతీలో మంగళవారం ఉపాధి హామీ పథకంపై గ్రామసభ నిర్వహించారు. ఈసి రజినీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన సభలో గ్రామంలో చేపట్టాల్సిన పనులపై ప్రజల నుంచి సూచనలు, అభిప్రాయాలు స్వీకరించారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా నీటి సంరక్షణ, పారిశుద్ధ్యం, రహదారులు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. అర్హులైన కుటుంబాలకు ఉపాధి కల్పించేలా పనులను ప్రణాళికలో చేర్చాలని సూచించారు. గ్రామసభ ఆమోదించిన పనులను నిబంధనల ప్రకారం చేపట్టి, పనుల అమలులో పారదర్శకత పాటించాలని తెలిపారు. పథకం ద్వారా గ్రామాభివృద్ధితోపాటు ప్రజలకు ఉపాధి లభించేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. గ్రామస్తులు తమకు అవసరమైన పనులను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజక్క, ఉపసర్పంచ్ కొండగూర్లే శారదా, వార్డు సభ్యులు దూర్కే విశ్వనాథ్, బోర్కుటే సకర్చంద్, కోయిపరే దిలీప్ మరియు గ్రామస్తులు ఉన్నారు.

# లెక్చరర్స్ మెటీరియల్ వితరణ అభినందనీయం

● ఇంటర్ విద్యాధికారి మదార్ గౌడ్.



**ప్రజావాణి,నెల్లికుదురు:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కు చెందిన అర్థశాస్త్ర లెక్చరర్ డా. సుధాకర్, తెలుగు అధ్యాపకులు దూపటి శ్రీనివాస్ సంయుక్తంగా సంబంధిత కాలేజీ విద్యార్థులకు విద్యా మెటీరియల్ వితరణ చేశారు. వీటిని ఇంటర్మీడియట్ విద్యాధికారి సిహెచ్ మదార్ గౌడ్ చేతుల మీదుగా మంగళవారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మదర్ గౌడ్ మాట్లాడుతూ భవిష్యత్తు ఆకాంక్షిస్తూ ఉచితంగా విద్యార్థులకు మెటీరియల్సు బహుకరించడం పట్ల సంబంధిత అధ్యాపకులు సుధాకర్,శ్రీనివాసులను అభినందించారు. మెటీరియల్సు సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వీరస్వామి అధ్యాపక బృందం శ్రీనివాస్, ప్రకాష్ బాబు, కవిరాజు, యాకన్న, బాబు, రాంమూర్తి, మహేందర్, రఘురాం,సుభాష్ అధ్యాపకేతర బృందం శ్రావణ్, ప్రదీప్, లక్ష్మణ్, గౌరీ శంకర్ పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్ల నిషేధాన్ని ప్రతి ఒక్కరూ అమలుపరచాలి

● ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై వ్యాపారులకు అవగాహన



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 8, ప్రజావాణి:** మంథని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై పట్టణంలోని వ్యాపారస్తులకు అవగాహన కార్యక్రమం జరిగింది. మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో,మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల్ల పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి కలిగే నష్టాలను వ్యాపారులకు వివరించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించి, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పర్యావరణహితమైన వస్తువులను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు, ఎల్లంకి వంశీధర్, మున్సిపల్ సిబ్బంది, పట్టణ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో చేరిన టిఇపిఏ వ్యవస్థాపకులు ధార మధు



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 8, ప్రజావాణి :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్‌పి)లో తెలంగాణ ఎడ్యుకేషనల్ పేరెంట్స్ అసోసియేషన్ (టిఇపిఏ) వ్యవస్థాపకులు ధార మధు చేరారు. సోమవారం హైదరాబాద్‌లో టిఆర్‌పి వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ధార మధు పార్టీలో చేరడంతో విద్యా రంగంలో టిఆర్‌పి మరింత బలోపేతం అవుతుందని పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యారంగ సమస్యలపై ధార మధు చేస్తున్న కృషి పార్టీకి మరింత ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధార మధుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మెరుగు చందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జల్లారం గ్రామపంచాయతీలో ఉచిత దంత వైద్య శిబిరం.

● గ్రామ సర్పంచ్ యమునా శ్రీనివాస్.




**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** రామగిరి మండలం జల్లారం గ్రామపంచాయతీ కార్యాలయంలో శ్రీ కాంత్ డెంటల్ ఆసుపత్రి వారిచే డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ సుమలత ఉచిత వైద్య శిబిరం గ్రామ సర్పంచ్ యమునా శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు గ్రామ ప్రజలకు దశీత వైద్య పరీక్షలు నిర్వహించి దంత సమస్యలపై వైద్యులు అవగాహన కల్పించారు అవసరమైన వారికి వైద్య సూచనలు అందించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దంత ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని క్రమం తప్పకుండా దంత పరీక్షలు చేయించుకోవాలని సూచించారు గ్రామ ప్రజలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ కార్యదర్శి ప్రజలు పాల్గొన్నారు

# నర్మెటలో ఘనంగా ఎల్లమ్మ బోనాలు

● గౌడ సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు



**ప్రజావాణి,నంగునూరు సెప్టెంబర్ 08:** నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా ఎల్లమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. గ్రామంలోని మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించారు. బోనాలను ప్రత్యేకంగా అలంకరించారు. ఎల్లమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. బోనాల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పండుగను విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు యాదగిరిగౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, చంద్రంగౌడ్, ఉప్పలయ్యగౌడ్, మహేందర్‌గౌడ్, సత్తయ్యగౌడ్, సురేశ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రాజుగౌడ్ పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.

# బోడుప్పల్ లో విచ్చలవిడిగా షెడ్ల నిర్మాణాలు..

● గాయిత్రి హిల్స్ షెడ్ ను పరిశీలించిన బోడుప్పల్ సెటిలర్స్ ఫోరం ప్రతినిధులు
● అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరిక



**మేడిపల్లి సెప్టెంబర్ 08(మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలో అధికారుల నిర్లక్ష్యంతో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు... వాటిపై చర్యలు తీసుకోవాలని బోడుప్పల్ సెటిలర్స్ ఫోరం ప్రతినిధులుడ డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు విచ్చలవిడిగా సాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ ఫోరం చైర్మన్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. అనంతరం గాయిత్రిహిల్స్ లోని అనుమతి లేని షెడ్ ను ఫోరం ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఫోరం ప్రతినిధులు మాట్లాడుతూ బోడుప్పల్‌లో నిర్మాణాలకు అనుమతులు తీసుకోవాల్సిన నిబంధనలు ఉన్నప్పటికీ కొందరు వాటిని పట్టించుకోకుండా షెడ్లు, ఇతర నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. నిర్మాణ దశలోనే గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన టౌన్‌ప్లానింగ్ అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని మండిపడ్డారు. అక్రమ నిర్మాణాలపై స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోకపోవడం అధికారుల పనితీరుపై అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి అనుమతులు లేకుండా నిర్మాణాలు సాగితే ప్రభుత్వానికి రావాల్సిన వివిధ రకాల రుసుములు,పన్నుల ఆదాయానికి గండిపడే అవకాశం ఉందని ఫోరం ప్రతినిధులు పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం అనుమతులు పొందిన వారిపై కఠినంగా వ్యవహరిస్తూ,అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న వారిని పట్టించుకోకపోవడం సరికాదన్నారు. అక్రమ నిర్మాణాలకు ఎవరు సహకరిస్తున్నారనే విషయంపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని కోరారు. బోడుప్పల్ పరిధిలో అనుమతిలేని షెడ్లు, నిర్మాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే వాటిని తొలగించాలని కోరారు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చినప్పుడు తక్షణమే స్పందించేలా టౌన్‌ప్లానింగ్ విభాగం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.

చర్యలు లేకుంటే ఆందోళన ఉద్ధృతం అనుమతిలేని షెడ్లపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని సెటిలర్స్ ఫోరం ప్రతి నిధులు హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజల్లో ప్రభుత్వ యంత్రాంగంపై నమ్మకం సన్నగిల్లుతుందని అన్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బోడుప్పల్‌లోని అనుమతిలేని నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెటిలర్స్ ఫోరం అధ్యక్షుడు కత్తి వెంకట్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి అమర లింగారెడ్డి,కోశాధికారి బజ్జూరి శ్రీనివాస్ గుప్తా,సలహాదారులు వెమకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జేఏసీ తొలి ప్రధాన డిమాండ్ పాత పెన్షన్ పునరుద్ధరణ కావాలి

● రెండు జేఏసీల కలయిక హర్షణీయం
● తెలంగాణ సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 08** దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం రెండు జేఏసీలు కలిసి ఉమ్మడి కార్యాచరణకు పిలుపునివ్వడం హర్షణీయమని తెలంగాణ సీపీఎస్ ఉద్యోగుల సంఘం (టీజీసీపీఎస్ఈయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్ అన్నారు. హైదరాబాద్‌లోని బాబుఖాన్ ఎస్టేట్స్‌లో సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 2.70 లక్షలకు పైగా ఉన్న సీపీఎస్ ఉద్యోగులు, వారి కుటుంబాల ప్రధాన ఆకాంక్ష పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ అని అన్నారు. రెండు జేఏసీలు రూపొందించే ఉమ్మడి కార్యాచరణలో పాత పెన్షన్ పునరుద్ధరణనే తొలి ప్రధాన డిమాండ్‌గా చేర్చాలని జేఏసీ నాయకులకు విజ్ఞప్తి చేశారు. సీపీఎస్ విధానం కారణంగా రిటైర్డ్ ఉద్యోగులు, వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లాలో ఓ రిటైర్డ్ క్రాఫ్ట్ టీచర్ మృతి చెందిన అనంతరం కుటుంబ పరిస్థితుల దృష్ట్యా అంత్యక్రియలకు చందాలు వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఆయనపై ఆధారపడిన భార్యకు సీపీఎస్ విధానం ద్వారా తగిన ఆర్థిక భద్రత లేకపోవడంతో, సంఘం ఆధ్వర్యంలో రూ.3 లక్షలు డిపాజిట్ చేసి, దానిపై నెలకు వస్తున్న సుమారు రూ.1,900తో జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న అనేక రిటైర్డ్ సీపీఎస్ ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలంటే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు.

పెన్షన్ బిక్ష కాదు.. ఉద్యోగుల హక్కు

పెన్షన్ అనేది ప్రభుత్వాలు ఇచ్చే బిక్ష కాదని, ఉద్యోగుల హక్కు అని సుప్రీంకోర్టు వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు. ప్రజా సంక్షేమ పథకాల పేరుతో భారీగా నిధులు ఖర్చు చేస్తున్న ప్రభుత్వాలకు ఉద్యోగులకు పాత పెన్షన్ పునరుద్ధరణ ఎందుకు ఆర్థిక భారం అవుతుందని ప్రశ్నించారు. వందల ఎకరాల భూములు ఉన్నవారికీ రైతు భరోసా అందిస్తూ ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్నప్పుడు, దశాబ్దాల పాటు ప్రభుత్వ సేవ చేసిన ఉద్యోగులకు వృద్ధాప్యంలో పెన్షన్ అందించడంలో ఆర్థిక భారాన్ని చూపడం సరికాదన్నారు.

చట్టం మీ చుట్టం కాదు

ఐదేళ్లలోపు ప్రజాప్రతినిధులుగా పనిచేసిన వారికి జీవితాంతం పెన్షన్ అందుతున్నప్పుడు, 30 నుంచి 40 సంవత్సరాల పాటు ప్రభుత్వ సేవకు తమ జీవితాలను అంకితం చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ అనంతరం పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. చట్టసభల్లో ఉన్నంత మాత్రాన చట్టం తమ చుట్టం కాదని వ్యాఖ్యానించారు.

ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వాలకు ప్రజలు గతంలో తగిన సమాధానం చెప్పారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణలోనూ ప్రభుత్వాలు మారిన చరిత్ర ఉందన్నారు. ఉద్యోగులను మోసం చేయాలని చూస్తే రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

పాత పెన్షన్ ప్రకటిస్తే పండుగ చేస్తాం

అసంబద్ధమైన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ దశాబ్ద కాలంగా ఉద్యమం చేస్తున్నామని ఉపేందర్ తెలిపారు. తెలంగాణలోని 2.70 లక్షలకు పైగా సీపీఎస్ ఉద్యోగులు పాత పెన్షన్ ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో వరంగల్ సభలో ఇచ్చిన హామీని, మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడం ద్వారా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల కుటుంబాలతో కలిసి పాత పెన్షన్ పండుగ నిర్వహిస్తామని, ప్రాణమున్నంత వరకు ప్రభుత్వానికి అండగా ఉంటామని, రాబోయే ఎన్నికల్లో గెలిపించేందుకు ఉద్యోగులు, వారి కుటుంబాలు ముందుంటాయని నాగవెల్లి ఉపేందర్ పేర్కొన్నారు.

# మీసేవల అధిక వసూళ్లపై చర్యలేవీ...?

● బోర్డు ధరల కంటే అదనపు వసూళ్లు.
● చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు.




**సెప్టెంబర్ 08 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** ప్రభుత్వ సేవలను సామాన్యుడికి చేరువ చేయాల్సిన 'మీ సేవా' కేంద్రాలు అక్రమార్జనకు అడ్డాగా మారుతున్నాయి అంటూ ఆదాబ్ హైదరాబాద్ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి ప్రజల నుండి భారీ స్పందన వచ్చింది. జిల్లా వ్యాప్తంగా సర్టిఫికెట్ల కోసం వచ్చే నిరుపేదలు , విద్యా ర్థులు , సామాన్య ప్రజలను మీసేవా నిర్వాహకులు నిలువునా దోచు కుంటున్నా..నిఘా వర్గాలు , సంబంధిత అధికారులు కంటి తుడుపు చర్యలతో సరిపెడుతున్నారని తీవ్ర విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. కుల, ఆదాయ , నివాస ధ్రువీ కరణ , ఇతర మీసేవా సంభందిత పత్రాల కోసం నిత్యం వందలాది మంది ప్రజలు ఈ కేంద్రాలకు వస్తుంటారు. అయితే ప్రభుత్వం నిర్దేశించిన సేవా రుసుము మాత్రమే వసూలు చేయాల్సి ఉన్నా అందుకు అదనంగా వసూలు చేస్తున్న ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయమై దరఖాస్తు దారులకు రశీదు కూడా ఇవ్వకుండా అదనంగా రూ. 50 నుండి రూ. 200 వరకు జేబుల్లో వేసు కుంటున్నారు. దరఖాస్తు గడువు ముగిసే సమయంలో విద్యార్థుల తొందర పాటును , భయాన్ని ఆసరాగా చేసుకుని మరింత విచ్చల విడిగా దండుకుంటున్నట్లు సమాచారం.

అలంకార ప్రాయంగా నిర్దేశిత రుసుము బోర్డులు..

ప్రతి మీసేవా కేంద్రంలో ప్రభుత్వం నిర్ణయించిన సేవా రుసుముల పట్టికను స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించి మరీ అధికంగా వసూలు చేస్తున్నారు. అధిక చార్జీలు వసూలు చేయరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ , జిల్లాలోని మెజారిటీ కేంద్రాల్లో ఇవి అమలు కావడం లేదు. సంబంధిత పర్యవేక్షణ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించక పోవడం , నిబంధనలు ఉల్లంఘించే కేంద్రాల లైసెన్సులను రద్దు చేయకపోవడంతో నిర్వాహకులు మరింత రెచ్చిపోతున్నారు.

జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలి..

సామాన్య , మధ్యతరగతి ప్రజలను దోచుకుంటున్న మీసేవా కేంద్రాల్లో అక్రమ వసూళ్ల పై జిల్లా కలెక్టర్, సంబంధిత యంత్రాంగం తక్షణమే స్పందించాలని జిల్లా మండల పట్టణ ప్రజలు కోరుతున్నారు. ప్రతి మీసేవా కేంద్రం వద్ద ప్రభుత్వ ధరల పట్టికలో ఉన్న సేవా రుసుము మాత్రమే తీసుకునేలా , నిబంధనలు ఉల్లంఘించి అధిక ధరలు వసూలు చేసే కేంద్రాలపై ఫిర్యాదు చేసిన తక్షణమే కఠిన చర్యలు తీసుకుని , లైసెన్సులు రద్దు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కౌశిక్ రెడ్డి రాజీనామాకు సిద్ధమా... వోడితల ప్రణవ్

**ప్రజావాణి సెప్టెంబర్ 8 హుజురాబాద్** నియోజకవర్గం లో కౌశిక్ రెడ్డి రాజకీయ జీవితానికి పాడే కట్టే రోజు ముందుంది

స్పీకర్ పై వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు

మహిళలంటే గౌరవం ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ

దళితులు అంటే బీ ఆర్ఎస్ కౌశిక్ రెడ్డికి చిన్న చూపు

కొడంగల్ లో కాదు హుజురాబాద్ లో రాజీనామా చేసి దమ్ముంటే గెలువు 50 కోట్లు కాదు ఒక రూపాయి కూడా దళిత బంధు అకౌంట్ లో కెళ్ళి నిధులు వెనక్కి పోలేదు

కౌశికి రెడ్డికి సవాల్ విసిరిన ప్రణవ్ స్వీకరణకు సిద్ధమా అసెంబ్లీలో స్పీకర్ కన్నీరు పెట్టడం బాధ కలిగించింది అసెంబ్లీ అంటే దేవాలయం అని అలాంటి దేవాలయం ముందు బిఆర్ఎస్ నాయకులు చేసిన ప్రవర్తన సిగ్గుచేటని దళితులు అంటే బిఆర్ఎస్ పార్టీకి కౌశికి రెడ్డికి ప్రేమ లేదని ఎన్నికల ముందు వారి ఓట్ల కోసం కపట ప్రేమ చూపెడుతూ వారి సంక్షేమాన్ని అడ్డుకున్న వ్యక్తి కౌశక్ రెడ్డి అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్




మంగళవారం రోజున హుజురాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ దళిత స్పీకర్ పై బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో తాత మధు వ్యాఖ్యలకు నిరసన వ్యక్తం చేసి ఆయన దిష్టిబొమ్మ దహనం చేశారు స్పీకర్ చేసిన వాక్యాల్లో బీ ఆర్ఎస్ నాయకులు సీనియర్ అని చెప్పుకునే నాయకులు



మంత్రులుగా చేసిన వారు ఈ చర్యను ఏ విధంగా సమర్థించుకుంటారో వారి విజ్ఞతకు వదిలేస్తున్నామని అన్నారు మహిళల పట్ల గౌరవం కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పోల్చుకుంటే స్థాయి కౌశిక్ రెడ్డి కాదని ఇప్పటికైనా ఆయన ప్రవర్తన చూసి హుజురాబాద్ ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు

# ప్రజల పాలిట వరం- ఎయిమ్స్ ఆస్పత్రి సేవలు...

- పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం.
- డాక్టర్ల సేవలకు ప్రజల ప్రశంసలు.







**సెప్టెంబర్ 08 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి.** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ఏర్పాటు చేసిన అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) ఆసుపత్రి నేడు పేద ప్రజలకు కొండంత అండగా నిలుస్తోంది. గతంలో కార్పొరేట్ ఆసుపత్రుల్లో లక్షల రూపాయలు ఖర్చు పెట్టి చేయించుకునే వైద్యం , ఇప్పుడు బీబీనగర్ ఎయిమ్స్ లో అతి తక్కువ ఖర్చులతో, అత్యాధునిక సౌకర్యా లతో అందుతుండటం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రిలో రోజు రోజుకూ రోగుల సంఖ్య గణ నీయంగా పెరుగుతుంది. కేవలం తెలంగాణ నుండే కాకుండా చుట్టుపక్కల రాష్ట్రాల నుండి కూడా ప్రజలు ఇక్కడికి వచ్చి వైద్యం చేయించు కుంటున్నారు.

ఎయిమ్స్ డాక్టర్ల సేవలు అభినందనీయం...

ఇక్కడ పనిచేస్తున్న వైద్యులు , సిబ్బంది రోగుల పట్ల చాలా అంకిత భావంతో , ఓపికతో వ్యవ హరిస్తున్నారని పలువురు రోగుల బంధువులు చెబుతున్నారు. "ప్రైవేట్ ఆసుపత్రిలో డబ్బు కోసం చూస్తారు , కానీ బీబీనగర్ ఎయిమ్స్ లో ప్రాణం కోసం చూస్తున్నారు" అని ఒక రోగి బంధువు అభి ప్రాయపడ్డారు.

అందుబాటులో అన్ని సేవలు...కార్డియాలజీ, న్యూరాలజీ, క్యాన్సర్ , కిడ్నీ , ఆర్థోపెడిక్ వంటి అన్ని ప్రధాన విభాగాల్లో నిపుణు లైన డాక్టర్లు అందుబాటు లో ఉన్నారు. ఆధునిక ల్యాబ్ , స్కానింగ్ , ఆప రేషన్ థియేటర్లు 24 గంటలూ పనిచేస్తున్నాయి. ఆయుష్మాన్ భారత్ , కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా చాలా మందికి ఉచితంగా వైద్యం అందుతోంది.ప్రభుత్వ ఆసుపత్రి అంటేనే నిర్లక్ష్యం అనే పాత అభిప్రాయాన్ని ఎయిమ్స్ ఆసుపత్రి పూర్తిగా మార్చేసి , ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తూ ఆదర్శంగా నిలుస్తోందని ప్రజలు , మేధావులు , విశ్లేషకులు , పలు రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రశంసిస్తున్నారు.

# స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాస్తారోకో

- తాత మధు వెంటనే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలి
- కాంగ్రెస్ పార్టీ గూడూరు మండల అధ్యక్షుడు ధరావత్ బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో



**గూడూరు మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 08. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు డాక్టర్ భూక్య ఉమా, స్థానిక శాసన సభ్యుడు డాక్టర్ భూక్య మురళి నాయక్ ల ఆదేశాల మేరకు, మంగళవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, గూడూరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద, సోమవారం రోజున శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలను నిషితముగా ఖండిస్తూ.., బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు ను వెంటనే పదవి నుండి భర్తరఫ్ చేయాలని, మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉదృతంగా నిరసన కార్యక్రమాన్ని, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ బాలాజీ నాయక్ నేతృత్వంలో నిర్వహించారు. ప్రధానంతరం ఆయన మాట్లాడుతూ.. నిండు శాసనసభలో శాసనసభ స్పీకర్ ను, గురుతర బాధ్యత కలిగిన వ్యక్తిని ఒక దళితుడనే నెపంతోనే, అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ బాలాజీ నాయక్ వ్యాఖ్యానించారు. అందులో భాగంగా 365 జాతీయ రహదారిపై రాస్తారోకోను చేపట్టారు. దీనితో రహదారిపై భారీగా వాహనాలు నిలవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడి, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా, ముందుచూపుతో విషయం తెలుసుకున్న స్థానిక గూడూరు పోలీస్ అధికారు లు నిరసన కార్యక్రమాన్ని త్వరితగతిన నిలిపివేసి, వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగకుండా నివారించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌ది ప్రజాపాలన కాదు...పాపాల భైరవుని పాలన!

- అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దౌర్జన్యం.. బయట బీఆర్ఎస్ నేతలకు గృహ నిర్బంధాలు
- ప్రశ్నించే గొంతుకలను అణచివేయడమేనా ప్రజాపాలన?
- మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి





**మేడిపల్లి సెప్టెంబర్ 08 ( మన ప్రజావాణి)** రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాపాలనను పక్కనపెట్టి, ప్రతిపక్షాల గొంతుకలను అణచివేసే విధంగా వ్యవహరిస్తోందని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు.అసెంబ్లీలో ప్రజా సమస్యలను లేవనెత్తుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పోలీసులను ప్రయోగించడం,మరోవైపు బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా గృహ నిర్బంధం చేయడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని ఆయన ఆరోపించారు.అసెంబ్లీలో ప్రశ్నిస్తే పోలీసుల దౌర్జన్యం..బయట ప్రజల కోసం పోరాడితే గృహ నిర్బంధం..ఇదేనా రేవంత్ రెడ్డి చెప్పే ప్రజాపాలన?" అని జక్క వెంకట్ రెడ్డి ప్రశ్నించారు.

మహిళా ఎమ్మెల్యేల పట్ల తీరు దారుణం

మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్రంగా ఖండించాల్సిన విషయమని ఆయన అన్నారు.ప్రజలచే ఎన్నుకోబడిన మహిళా ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం, వారిపైనే పోలీసు బలాన్ని ప్రయోగించడం దురదృష్ట కరమన్నారు.ఈ ఘటనపై సమగ్ర విచారణజరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గృహ నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు

బీఆర్ఎస్ నాయకులను గృహ నిర్బంధం చేసినంత మాత్రాన ప్రజా సమస్యలపై తమ పోరాటాన్ని ఆపలేరని జక్క వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.నేతలను ఇళ్లకే పరిమితం చేయవచ్చు కానీ ప్రజల సమస్యలను,

ప్రజల గొంతుకను గృహ నిర్బంధం చేయలేరు. పోలీసు బలంతో ప్రజా ఉద్యమాలను అణచివేయడం సాధ్యం కాదు అని అన్నారు.

ప్రజలే తగిన సమాధానం చెబుతారు

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం ప్రతిపక్షాలను అణచివేయడంపై దృష్టి పెట్టడం సరికాదన్నారు.

అధికారం శాశ్వతం కాదు. ప్రజలే అంతిమ నిర్ణేతలు. ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తే రాబోయే రోజుల్లో ప్రజలే రేవంత్ సర్కార్‌కు తగిన గుణపాఠం చెబుతారు" అని జక్క వెంకట్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొల్తూరి మహేష్,లేతాకుల మాదవి రఘుపతి రెడ్డి,మధు సూదన్ రెడ్డి,కౌడే పోచయ్య,మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, నాయకులు జావీద్ ఖాన్, ఉప్పల్ బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ, శ్యామల శ్రీనివాస్, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్, జగన్ రెడ్డి,జిలాని పాషా,బుల్లెట్ శంకర్, కోటగిరి శ్రీకాంత్,అశోక్, కిరణ్ నాయక్,సాయి శెట్టి,కోల శ్రీనివాస్,పాశం నరేందర్ రెడ్డి,ప్రవీణ్, ప్రసాద్,వెంకట్,పుల్ల శ్రీనివాస్,జమీర్, శ్రీరాములు,కళ్యాణి, ఇందిరా సరస్వతి,సరిత, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- అధికార పార్టీకి కొమ్ము కాస్తున్న పోలీస్ అధికారులు
- బి ఆర్ ఎస్ నేతలను హౌస్ అరెస్టులు చేసిన పోలీసులు,కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేస్తారా?
- బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలి
- బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి



**మేడిపల్లి సెప్టెంబర్ 08(మన ప్రజావాణి)** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు దిష్టిబొమ్మను,దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి మేడిపల్లి పోలీసులకు డిమాండ్ చేశారు.హౌస్ అరెస్ట్ లో ఉన్న మంద సంజీవరెడ్డి మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా శాంతి యుతంగా నిరసనలు తెలుపుతుంటే అక్రమంగా హౌస్ అరెస్టు చేసి నిర్బంధించిన పోలీసులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మలు కాల్చి,బిఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ నేతలు రౌడీల మాదిరిగా దాడులు చేస్తే మాత్రం పోలీసులు వాళ్లకు సెక్యూరిటీ ఇస్తున్నారు. కానీ వారిపై ఎలాంటి అరెస్టులు,చర్యలు తీసుకోవడంలేదని మండిపడ్డారు.కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం,బిఆర్ ఎస్ పార్టీపై దాడి గురించి ఆధారాలను,సమాచారాన్ని మేడిపల్లి ఇన్స్పెక్టర్ కి అందించానని,తక్షణమే ఆ ఘటనలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ,మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి,కొత్త చక్రపాణి గౌడ్,బందారం శ్రీధర్ గౌడ్,కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ వ్యాఖ్యలపై భగ్గుమన్న కాంగ్రెస్

- తాతా మధుసూదన్ దిష్టిబొమ్మ దహనం



**ప్రజావాణి,నంగునూరు, సెప్టెంబర్ 8:** అసెంబ్లీ స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. రాంపూర్ ఎక్స్‌రోడ్ వద్ద మంగళవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తాతా మధుసూదన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న అసెంబ్లీ స్పీకర్‌పై ఎమ్మెల్సీ అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. ప్రజాప్రతినిధులు రాజ్యాంగ పదవులకు గౌరవం ఇవ్వాలని సూచించారు.అసెంబ్లీ వంటి ప్రజాస్వామ్య వేదికకు సంబంధించిన అంశాల్లో ప్రజాప్రతినిధులు సంయమనం పాటించాలని అన్నారు. హుందాగా వ్యవహరించాలని కోరారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగించే వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ సహించబోదని స్పష్టం చేశారు. తాతా మధుసూదన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాపోల్ రాజ్ బహదూర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి రంగు అశోక్, ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్లు ఎండీ ఇమ్రాన్, గొట్టం రంగారెడ్డి, తిప్పని రాజేశ్వర్, జీవన్ నాయక్, ప్రభాకర్, చేర్యాల కృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ కరెడ్ల వెంకట్ రెడ్డి, కాటం కనకయ్య, వల్లద్రి రవీందర్ రెడ్డి, పదిరే శ్యామ్ రెడ్డి, పిల్లి మహేష్, బద్రి సంతోష్ రెడ్డి, బోజు రాములు, గడ్డం కరుణాకర్ రెడ్డి, నాయిని సంపత్ రెడ్డి, మాదే మహేష్, జిన్నా సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# జేఏసీ రాష్ట్ర దళిత మహిళా అధ్యక్షురాలిగా దెబ్బేట చంద్రకళ



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 9** తెలంగాణ మలిదశ ఉద్యమంలోనూ, పేద, బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధనలోనూ నిరంతరం ముందుండి పోరాడిన ప్రముఖ ఉద్యమ కళాకారిణి, దళిత రత్న అవార్డు గ్రహీత దెబ్బేట చంద్రకళను దళిత సంఘాల జేఏసీ రాష్ట్ర దళిత మహిళా అధ్యక్షురాలిగా నియమిం చారు.పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామానికి చెందిన చంద్రకళను ఈ పదవికి నియమిస్తూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల చంద్రమౌళి మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా బత్తుల చంద్రమౌళి మాట్లాడుతూ, సామాజిక సమానత్వం, దళిత, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం చంద్రకళ సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్నారని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్, జాంబవ, అరుంధతి వంటి మహానీయుల ఆలోచనా విధానం, ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.క్షేత్రస్థాయిలో దళిత మహిళల హక్కుల పరిరక్షణతో పాటు వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేయాలని ఆయన చంద్రకళకు సూచించారు.తనపై నమ్మకంతో రాష్ట్ర దళిత మహిళా అధ్యక్షురాలి బాధ్యతను అప్పగించిన జేఏసీ రాష్ట్ర నాయకత్వానికి చంద్రకళ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు నిరంతరం సహకరిస్తున్న సహచరులు, మద్దతుదారులకు ధన్యవాదాలు చెప్పారు.బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధనతో పాటు మహిళల సమస్యల పరిష్కారం కోసం తన చివరి శ్వాస వరకు పోరాడుతానని చంద్రకళ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.దెబ్బేట చంద్రకళ నియామకంపై పలువురు దళిత, బహుజన సంఘాల నాయకులు, ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో రెండు క్లిష్టమైన ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలు విజయవంతం

- శ్రీధర్ సూపర్ డెంట్ ప్రభుత్వ దావఖన



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 8:** జిల్లా ఆసుపత్రి పెద్దపల్లిలో సోమవారం రెండు అత్యంత క్లిష్టమైన ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు.పెద్దపల్లి జిల్లాలోని తురకల మద్దికుంట గ్రామానికి చెందిన 38 ఏళ్ల వ్యక్తి బైక్‌పై నుంచి కిందపడటంతో తీవ్రంగా గాయపడి, మోచేతి నొప్పితో జిల్లా ఆసుపత్రిని ఆశ్రయించారు. వైద్యులు అవసరమైన పరీక్షలు నిర్వహించగా, క్లోజ్డ్ రేడియల్ హెడ్ అండ్ కొరోనాయిడ్ ప్రాసెస్ ఫ్రాక్చర్‌తో పాటు ఎల్బో సబ్‌లక్సేషన్ ఉన్నట్లు నిర్ధారించారు.రోగి పరిస్థితిని పరిశీలించిన వైద్యులు ఓపెన్ రిడక్షన్ అండ్ ఇంటర్నల్ ఫిక్సేషన్ (ORIF) ఆఫ్ రేడియల్ హెడ్ విత్ హెర్బర్ట్ స్క్రూ ఫిక్సేషన్ అండ్ ఎల్బో రిడక్షన్ శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఉందని గుర్తించారు. అత్యంత క్లిష్టమైన ఈ శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. అదేవిధంగా, కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన 42 ఏళ్ల మహిళ గత మూడు నెలలుగా తీవ్రమైన తుంటి నొప్పితో బాధపడుతూ జిల్లా ఆసుపత్రిని ఆశ్రయించారు. ఆమెకు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం, ఏవీఎన్ (అవాస్కులర్ నెక్రోసిస్) కారణంగా కుడి తుంటి కీళ్లలో ఆస్టియోఆర్థరైటిస్ ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు.

దీంతో సదరు మహిళకు టోటల్ హిప్ ఆర్థ్రోప్లాస్టీ (సంపూర్ణ తుంటి కీలు మార్పిడి శస్త్రచికిత్స) నిర్వహించారు. ఈ శస్త్రచికిత్స కూడా విజయవంతంగా పూర్తయినట్లు వైద్యులు తెలిపారు.

ఈ రెండు క్లిష్టమైన శస్త్రచికిత్సలను ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ కుమార్ గౌడ్, డాక్టర్ మేఘన, డాక్టర్ వినయ్ కుమార్ నిర్వహించారు. అనస్థీషియా వైద్యులు డాక్టర్ రామం, డాక్టర్ స్వాతి సహకరించారు. శస్త్రచికిత్సల విజయవంతానికి కృషి చేసిన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఓటీ సిబ్బందిని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ అభినందించారు.

పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అత్యంత క్లిష్టమైన లాప్రోస్కోపిక్, యూరాలజీ, లేజర్, ఫిస్టులా, ఆర్థోస్కోపీతో పాటు పలు అధునాతన శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ కె. శ్రీధర్ తెలిపారు. జిల్లా ప్రజలు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# గణేష్ మండపాల నిర్వాహకులు

- ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలి: ఎస్సై నరేష్



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలంలో అన్ని గ్రామాలు, తండాలలో గణేష్ మండపాలను నిర్వహించే వారు ఆన్లైన్ లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఎస్సై పి. నరేష్ మంగళవారం ఒక ప్రకటనలో నిర్వాహకులను కోరారు. సంబంధిత ప్రతిని పోలీస్ స్టేషన్లో సమర్పించాలని తెలిపారు. ప్రతి మండప నిర్వాహకులు అవసరమైన వెరిఫికేషన్ రికార్డు కోసం సంబంధిత పోలీస్ స్టేషన్లో వెరిఫికేషన్ లెటర్ ను అందజేయాలని పేర్కొన్నారు. పోలీసు శాఖ సూచనలను పాటించడంలో నిర్లక్ష్యం చేయవద్దని ఎస్సై తెలిపారు.

# కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి

- కాంగ్రెస్ ఎమ్మెల్యేపై బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు



**ప్రజావాణి,నంగునూరు సెప్టెంబర్ 08 :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మరణాన్ని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ వ్యాఖ్యలు చేశారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.ఎమ్మెల్యే వీరపల్లి శంకర్‌పై కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు రాజగోపాల్‌పేట పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ ఫిర్యాదు చేశారు.నంగునూరు పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బెదురు తిరుపతి కూడా ఫిర్యాదులో పాల్గొన్నారు.బీఆర్ఎస్ నాయకులు రచ్చ సిద్దు, సుంచు స్వామి, బొల్లు తిరుపతి, అనిల్‌రెడ్డి తదితరులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు.ఎమ్మెల్యే వ్యాఖ్యలపై విచారణ జరిపి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను కోరారు.

# మాస్ కమ్యూనికేషన్‌లో ప్రాన్నుతకు రెండు స్వర్ణ పతకాలు

- చదువులో వరుస విజయాలు.. ఓయూలో ప్రతిభకు స్వర్ణ కిరీటం



**ఓయూ,సెప్టెంబర్ 08(మన ప్రజావాణి)** ఉస్మానియా విశ్వవిద్యాలయం మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం విభాగంలో దాసి ప్రాన్నుత రెండు స్వర్ణ పతకాలు సాధించారు.తెలమగాణ రాష్ట్రం పెద్దపల్లి జిల్లా కూనారం గ్రామానికి చెందిన ఆమె ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో జన్మించారు.బెంగళూరు,వరంగల్ కేంద్రీయ విద్యాలయాల్లో విద్యాభ్యాసం చేశారు. పదో తరగతి,ఇంటర్‌లో టాపర్‌గా నిలిచారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరాఠ్వాడా విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేషన్‌లోనూ ప్రతిభ కనబరిచిన ప్రాన్నుత అనంతరం ఓయూలో మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజంలో పీజీ పూర్తి చేశారు.ఈ సందర్భంగా రెండు స్వర్ణ పతకాలు సాధించారు.ప్రాన్నుత మాజీ భారత వైమానిక దళ అధికారి దాసి ప్రభాకర్,ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కల్పన దంపతుల కుమార్తె. ప్రభాకర్ వాయుసేనలో సేవలందించడంతో పాటు కార్గిల్ యుద్ధంలో పాల్గొని, దేశ సేవకు గుర్తింపుగా పతకం అందుకున్నారు. కుమార్తె రెండు స్వర్ణ పతకాలు సాధించడం గర్వకారణమని తల్లిదండ్రులు పేర్కొన్నారు.

# ఫామ్‌హౌస్ ముట్టడికి వెళ్తున్న ఏఎంసీ చైర్మన్ ముందస్తు అరెస్ట్

- దళిత స్పీకర్‌ను అవమానించడం తీవ్రంగా ఖండిస్తున్నాం: దేవులపల్లి యాదగిరి



**నంగునూరు, సెప్టెంబర్ 8 (ప్రజావాణి):** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కేసీఆర్ ఫామ్‌హౌస్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనేందుకు గజ్వేల్ వెళ్తున్న నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరిని రాజగోపాల్‌పేట్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ముట్టడి కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వెళ్లకుండా పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా యాదగిరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దళిత సమాజాన్ని అవమానించడమేనని తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న దళిత స్పీకర్‌ను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌ను బీఆర్ఎస్ పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తాతా మధుసూదన్ వ్యాఖ్యలపై యావత్ తెలంగాణ దళిత ప్రజలకు బీఆర్ఎస్ నాయకులు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కోరారు. దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని యాదగిరి స్పష్టం చేశారు.

# ప్రత్యామ్నాయ పంటగా ఉల్లి సాగు చేయాలి



**రాయికల్, సెప్టెంబర్ 09 (ప్రజావాణి):** రైతులు ప్రత్యామ్నాయ పంటగా ఉల్లిని సాగు చేయాలని పోలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు సూచించారు. మంగళవారం రాయికల్ మండలంలోని దత్తత గ్రామం ఆలూరులో ఇంటింటా ప్రాథమిక సర్వే నిర్వహించారు.వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థుల ద్వారా ఈ సర్వేను నిర్వహించి, రైతుల వివరాలు, సాగు విధానాలను తెలుసుకున్నారు. గతంలో గ్రామంలో సేకరించిన మట్టి నమూనాల పరీక్ష ఫలితాలను రైతులకు వివరించి, భూసార పరీక్షల ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం వరికి ప్రత్యామ్నాయంగా ఉల్లి సాగును ప్రోత్సహిస్తూ రైతులకు ఉల్లి విత్తనాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ పి.రవి,డాక్టర్ కే.స్వాతి, డాక్టర్ వై.స్వాతి, గ్రామ సర్పంచ్ నల్లాల స్వామి, రైతులు రాంరెడ్డి, రాజు, లక్ష్మీనారాయణ, ఆదిరెడ్డి, శేఖర్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలమ్మ కుటుంబానికి డిసిసి అధ్యక్షురాలు పరామర్శ



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన బాణాల కలమ్మ ఇటీవల కన్నుమూశారు. సమాచారం తెలుసుకున్న డిసిసి జిల్లా అధ్యక్షురాలు డా.భూక్య ఉమా మురళి నాయక్ మంగళవారం స్వర్గీయ కలమ్మ ఇంటికి వెళ్లి మృతురాలు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కలమ్మ కుమారులు బిక్షం, వెంకన్న తో పాటు కుమార్తె బుజ్జమలను పరామర్శించి ఆపద సమయంలోను ధైర్యాన్ని కోల్పోవద్దని ధైర్య వచనాలు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఉమా మురళి నాయక్ వెంట స్థానిక సర్పంచి ముదిరెడ్డి కళావతి శ్రీనివాస్ రెడ్డి, ఇనుగుర్తి సర్పంచి తమ్మడపల్లి కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బైరు అశోక్ గౌడ్,ఉప సర్పంచ్ బద్రి నాయక్ గారు, వార్డు మెంబర్లు అశోక్, హారిక, వీరన్న, సావిత్రి,నాయకులు కర్నె కంటి వెంకటరెడ్డి, భూక్య లాలు,బాణాల వెంకన్న, సంజీవరెడ్డి, ముత్యాల వెంకన్న, లచ్చయ్య, వెంకన్న, గాడిపెల్లి వెంకన్న, రమేష్,ముత్యాల రమ, సరస్వతి, ఉపేంద్ర, సమ్మక్క, భారతమ్మ, సరోజన, బూర్గుల రమ తదితర లు ఉన్నారు.

# 10 లోపు నమోదు చేసుకోవాలి..

- బోనస్ కు అర్హత పొందాలి...
- ఏఎంసీ డైరెక్టర్ కొట్టం రాము



**ప్రజావాణి,ఇనుగుర్తి** : మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలంలోని సన్న వరి సాగుకు పాల్పడిన రైతులు సెప్టెంబర్ 10లోగా పంట నమోదు చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న క్వింటాల్‌కు రూ.500 బోనస్‌ను సద్వినియోగం చేసుకోవాలని కేసముద్రం మార్కెట్ యార్డ్ కమిటీ ఇనుగుర్తి డైరెక్టర్ కొట్టం రాము రైతులకు సూచించారు. ఈ మేరకు ఆయన ఇనుగుర్తి లో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించిన ఆర్ ఎన్ ఆర్-15048 (తెలంగాణ సోనా), బి పి టి -5204 (సాంబా మసూరి), కేఎన్ఎం -1638, హెచ్ఎంటి సోనా, జై శ్రీరామ్, డబ్ల్యూ జి ఎల్ -44, కేఎన్ఎం -7715 రకాల సన్న వరి సాగు చేసిన రైతులు సంబంధిత బోనస్ పొందవచ్చు అన్నారు. ఈ నెల 10లోపు పంట నమోదు చేసుకుంటేనే బోనస్కు అరకులన్నారు. డీలర్ వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు సంబంధిత డీలర్ వద్ద, సొంత లేదా ఇతర రైతుల నుంచి విత్తనాలు తీసుకున్న రైతులు తమ గ్రామ ఏఈఓ వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు.

# రామోజీనాయక్ తండలో న్యాయ సేవల మెగా డ్రైవ్...

- న్యాయ సహాయ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కోర్టు కార్యదర్శి మాధవి లత.
- నిరుపేదలకు నేరుగా న్యాయ సేవలు.

**సెప్టెంబర్ 08 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఎ. జయరాజు ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం రామోజీనాయక్ తండలో న్యాయ సేవల మెగా డ్రైవ్ లో భాగంగా సంస్థ కార్యదర్శి వి. మాధవి లత గ్రామంలో న్యాయ సేవ సదస్సును మంగళవారం రోజు ఉదయం నిర్వహించారు. సదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో న్యాయ సేవల అమలు కై మొత్తంగా 4 జిల్లాలను ఎంచుకోవడ మైనదని అందులో మన జిల్లాలో మారుమూల గ్రామం అయిన తుర్కపల్లి మండలం రామోజీనాయక్ తండ గ్రామంను ఎంచుకోవడం జరిగిందని తెలిపి మెగా డ్రైవ్ లక్ష్యాలను తెలుపుతూ జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ మెగా డ్రైవ్ అనేది దేశ వ్యాప్తంగా చట్ట పర మైన అవగాహన , అక్షరాస్యత , ఉచిత న్యాయ సహాయాన్ని పేదలు , నిరుపేదలకు నేరుగా అందించడానికి రూపొందించిన ఒక ప్రాజెక్ట్. రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీలు , జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీల ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వ హిస్తారు. ప్రజలే న్యాయ స్థానాల వద్దకు వెళ్లే పరిస్థితి నుంచి , న్యాయ సహాయమే ప్రజల వద్దకు వెళ్లేలా చేయడం ఈ డ్రైవ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఈ మెగా డ్రైవ్ ద్వారా ?న్యాయ సహాయాన్ని అర్హులకు దగ్గర చేయడం, మారుమూల



ప్రాంతాల్లో ఉండే ప్రజలకు ఉచిత న్యాయ సహాయం , రాజ్యాంగ హక్కులపై అవగాహన కల్పించడం, మహిళలు , పిల్లలు , గిరి జనులు , వయోవృద్ధులకు సంబంధించిన ప్రత్యేక చట్టాలు , ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి చైతన్య పరచడం ,? లోక్ అదాలత్‌ల ద్వారా పెండింగ్ లో ఉన్న కేసులు, ప్రీ-లిటిగేషన్ వివాదాలను వేగంగా పరిష్కరించడం అర్హులైన లబ్ధిదారులను ప్రభుత్వ పెన్షన్లు , ఇన్సూ రెన్స్ , ఇతర సంక్షేమ ఫలాలతో జోడించడం , ఇంటింటికీ న్యాయ సేవల ప్రచారం , మొబైల్ సేవలు అనగా ప్యానెల్ లాయర్లు, పారా-లీగల్ వాలంటీర్లు ప్రత్యేక వాహనాల (మొబైల్ వ్యాన్లు) ద్వారా గ్రామాలు , మురికి వాడల్లో నేరుగా ప్రచారం చేయడం,రెవెన్యూ, జిల్లా యంత్రాంగం , కార్మిక శాఖ, స్వచ్ఛంద సంస్థలతో కలిసి ఒకే చోట న్యాయ , పరిపాలనాపరమైన ఫిర్యాదులను స్వీక రించడం , మహిళల రక్షణ , పోక్సో చట్టం , గృహ హింస , కార్మిక హక్కులు , సీనియర్ సిటిజన్ల సంక్షేమంపై ప్రత్యేక క్యాంపులు నిర్వహించడం , ఎన్ఏఎల్ఎస్ఏ పోర్టల్ యాప్‌ల ద్వారా ఉచిత న్యాయ సహాయం



కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు నమోదు చేయడం , పారా-లీగల్ వాలంటీర్లకు శిక్షణ ఇవ్వడం స్థానిక అధికారులతో సమ న్వయం చేసుకోవడం ,అర్జీలు స్వీకరించడం , ఉచిత సలహాలు ఇవ్వడం చట్టాలపై అవగాహన కల్పించడం , వచ్చిన దర ఖాస్తులకు లాయర్లను కేటాయించడం , కేసుల పురోగతిని పరిశీలించడం ఎన్ఏఎల్ ఎస్ఏకు నివేదికలు పంపడం వంటి కార్యాక్రమాలు ఈ మెగా డ్రైవ్ 60 రోజులలో ముగుస్తుందని దీనికై జిల్లా పరిపాలన యంత్రాంగం అన్ని శాఖలు ప్రత్యేకంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకు సహకారం అందించాలని తద్వారా ఈ మెగా డ్రైవ్ ఆశించిన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు తదుపరి గ్రామంలోని ప్రభుత్వ భవనంలో గ్రామ న్యాయ సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసారు. ఈ కేంద్రం ద్వారా పిడుగు ఐలయ్య న్యాయ సహాయ న్యాయవాదిగా , హీరా లాల్ , మౌనికలు పారా లీగల్ వాలంటీర్లుగా సేవలు అందిస్తారని తెలిపారుఈ కార్య క్రమంలో న్యాయ సహాయ న్యాయవాది నాగరాజు , సర్పంచ్ సతీష్ , ఉప సర్పంచ్ రాములు , సార్ప్ ఎన్ జి ఒ డా. ప్రమీల సిబ్బంది , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పెద్దమల్లారెడ్డిలో విచ్చలవిడిగా బెల్టు షాపులు

- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు
- ఊరంతా మద్యం విక్రయాలేనా..? ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు

**బిక్కనూరు, సెప్టెంబర్ 08: (ప్రజావాణి):** బిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో బెల్ట్ షాపుల జోరు రోజురోజుకూ పెరుగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామంలో ఎక్కడ చూసినా అక్రమ మద్యం విక్రయాలు సాగుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతుండగా, సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ పాలకవర్గం ఇప్పటికే పలుమార్లు సంబంధిత ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదులు, వినతిపత్రాలు అందించినట్లు చెబుతున్నారు. అయినప్పటికీ బెల్ట్ షాపుల జోరులో మాత్రం ఎలాంటి మార్పు కనిపించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.
ఫిర్యాదులు కాగితాలకే పరిమితమా?




గ్రామపంచాయతీ నుంచి ఫిర్యాదులు అందుతున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడంతోనే బెల్ట్ షాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఒకవైపు పాలకవర్గం ఫిర్యాదులు చేస్తుండగా, మరోవైపు గ్రామంలో మద్యం విక్రయాలు కొనసాగుతుండటంతో అసలు బెల్ట్ షాపులపై చర్యలు తీసుకునే బాధ్యత ఎవరిది? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.
పంచాయతీకి తెలియకుండా సాగుతున్నాయా?
బెల్ట్ షాపులు ఇంత బహిరంగంగా కొనసాగుతుంటే గ్రామపంచాయతీకి తెలియకుండా ఎలా నడుస్తున్నాయనే ప్రశ్నలు కూడా స్థానికంగా వినిపిస్తున్నాయి. పంచాయతీకి అన్నీ తెలిసే జరుగుతున్నాయా? లేక అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందా? అనే చర్చ గ్రామంలో జోరుగా సాగుతోంది.
ఇప్పటికైనా గ్రామపంచాయతీ పాలకవర్గం బెల్ట్ షాపులపై మరింత కఠినంగా వ్యవహరించి, సంబంధిత అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో గ్రామ ప్రజలంతా ఏకమై జిల్లా కలెక్టర్‌ను కలిసి బెల్ట్ షాపులపై ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.
బెల్ట్ షాపుల జోరుకు అడ్డుకట్ట ఎప్పుడు?
ప్రజల ఫిర్యాదులకు పరిష్కారం ఎప్పుడు?
పంచాయతీ, ఎక్సైజ్ శాఖలు ఇకనైనా మేల్కొంటాయా? అనే ప్రశ్నలు పెద్దమల్లారెడ్డి గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి.

# నిరసన చేసే వారికి స్వాగతాలు.. బీఆర్ఎస్ నేతలకు అరెస్టులా?

- కాంగ్రెస్‌కు ఒక న్యాయం.. బీఆర్ఎస్‌కు మరో న్యాయమా?

**రాయపోల్, సెప్టెంబర్ 08 (ప్రజావాణి)** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్ ముట్టడికి వస్తున్న కాంగ్రెస్ నాయకులకు స్వాగతాలు పలుకుతూ, మరోవైపు బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ రాష్ట్ర విభజన నాయకులు రాజిరెడ్డి, బీ ఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్, మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, మండిపడ్డారు..
మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలోని పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంపై



వారు స్పందించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని, అయితే ప్రభుత్వం ప్రతిపక్షాల విషయంలో వివక్ష చూపడతుశీదని, అయితే ప్రభుత్వం ప్రతిపక్షాల విషయంలో వివక్ష చూపడం సరికాదన్నారు.
కాంగ్రెస్ నాయకులు నిరసనల పేరుతో ఎక్కడికైనా వెళ్లేందుకు అవకాశం కల్పిస్తూ, బీఆర్ఎస్ నాయకులు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే అవకాశం లేకుండా ముందస్తు అరెస్టులు చేయడం ఏ రకమైన ప్రజాస్వామ్యమని వారు ప్రశ్నించారు.
కాంగ్రెస్ నేతలకు స్వేచ్ఛ.. బీఆర్ఎస్ నేతలకు నిర్బంధం అన్నట్లుగా ప్రభుత్వ వైఖరి ఉందని విమర్శించారు. అరెస్టులతో బీఆర్ఎస్ శ్రేణుల గొంతును అణచివేయలేరని, ప్రజా సమస్యలపై తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీనాయకులు గ్రామ అధ్యక్షుడుకొంగరి స్వామి, నరసింహారెడ్డి మురళి, భార్గవ్, ఇస్తారీ, యాదగిరి, రంగారెడ్డి.తదితరులు పాల్గొన్నారు..

# కథనం కదిలించింది.. రైతుల దారి కదిలింది! 'ప్రజావాణి' కథనానికి స్పందించిన ఎంపీడీవో

- నక్ష పరిశీలనకు ఆర్ఐ.. క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత మొరం పనులు
- రైతుల్లో మళ్లీ చిగురించిన ఆశలు




**చెన్నారావుపేట సెప్టెంబర్ 08 ప్రజావాణి** రైతుల కష్టాలను వెలుగులోకి తెచ్చిన ప్రజావాణి కథనం అధికార యంత్రాంగాన్ని కదిలించింది మండల కేంద్రంలోని ఎల్లాయిగూడెం, మాధవ్ నగర్ పరిధి



ప్రజావాణి
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
'దారి లేదు' అనడం చెల్లదు.. ప్రభుత్వ రికార్డులతో నక్షా తేల్చాలి!

వ్యవసాయ రహదారి సమస్యపై 'ప్రజావాణి' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. రహదారి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టేందుకు మంగళవారం చెన్నారావుపేట ఎంపీడీవో వెంకట శివానంద్ సానుకూలంగా స్పందించడంతో రైతుల్లో ఆశలు చిగురించాయి. రహదారి ఏ నక్ష పరిధిలో ఉందో బుధవారం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) తో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించి వివరాలు సేకరిస్తామని ఎంపీడీవో తెలిపారు. ఎలాంటి అభ్యంతరాలు లేకుండా ముందుకు వెళ్లేందుకు ఎల్లాయిగూడెం సర్పంచ్ కనకమల్లు,జల్లి సర్పంచ్ యాట సుధాకర్‌తో మాట్లాడి సమన్వయం చేసుకుంటామని, తెలిపారు.



ప్రజావాణి
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
గ్రామాలకు మహార్దశ ఎప్పుడో? మట్టి రోడ్డైనా మంజూరు చేయండి!

వ్యవసాయ రహదారి సమస్య పరిష్కారం కోసం గత రెండు నెలలుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు 'ప్రజావాణి' దినపత్రిక కథనాల ద్వారా సమస్యను వెలుగులోకి తీసుకురావడంలో జల్లి గ్రామానికి చెందిన కాట కుమారస్వామి కీలకంగా వ్యవహరించారని రైతులు పేర్కొన్నారు. సమస్య పరిష్కారానికి సహకరించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ వరంగల్ జిల్లా అధ్యక్షులు,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అధ్యక్షులు పాలకుర్తి విజయకుమార్, సమాచార పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డి కి ముఖ్యంగా సమస్యను వెలుగులోకి తీసుకొచ్చి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన "ప్రజావాణి దినపత్రికకు" రైతుల తరఫున కాట కుమారస్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# షాద్‌నగర్ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలి: బిఆర్ఎస్ మండల పార్టీ

- కెసిఆర్ మరణాన్ని కోరుతున్నామంటూ వ్యాఖ్యలపై చిలుకూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు
- ఎమ్మెల్యే వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం




**చిలుకూరు, సెప్టెంబర్ 8 (ప్రజావాణి):** మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కెసిఆర్) మరణాన్ని కోరుకునే విధంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే కె. శంకరయ్య చేసినట్లు ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలపై చిలుకూరు పోలీస్‌స్టేషన్‌లో బిఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు.

ఆర్ టివి తెలుగు సహా సామాజిక మాధ్యమాల్లో ప్రచారంలో ఉన్న వీడియోను ఆధారంగా చేసుకుని ఎమ్మెల్యే వ్యాఖ్యలపై సమగ్ర దర్యాప్తు జరిపి, భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)లోని వర్తించే సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.రాజకీయ విమర్శలకు ప్రజాస్వామ్యంలో అవకాశం ఉన్నప్పటికీ, ఒక ప్రతిపక్ష నేత మరణాన్ని కోరుకునే విధంగా బహిరంగ వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా పరిగణించాల్సిన అంశమని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. వ్యాఖ్యల పూర్తి వీడియో, సందర్భం, ఉద్దేశం, సోషల్ మీడియా ప్రచారం తదితర అంశాలను పరిశీలించాలని పోలీసులను కోరారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో కెసిఆర్ ను ఉద్దేశించి చేసినట్లు ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలను కూడా పరిశీలించాలని ఫిర్యాదులో కోరారు. ఈ వ్యాఖ్యల వెనుక మరెవరైనా వ్యక్తుల ప్రమేయం లేదా కుట్ర ఉన్నదా అనే కోణంలోనూ దర్యాప్తు చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రజాస్వామ్యంలో రాజకీయ ప్రత్యర్థులను విధానాలు, ప్రజా తీర్పు ద్వారా ఎదుర్కోవాలే తప్ప, వ్యక్తిగత దూషణలు లేదా మరణాన్ని కోరుకునే వ్యాఖ్యలకు పాల్పడటం సరికాదని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ వ్యవహారంపై నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అక్కినపల్లి జానికి రామ చారి, మాజీ జడ్పీటిసి భట్టు.శివాజీ, మాజీ జడ్పీ కో ఆప్షన్ షేక్ జానిమియా,అలసగాని.జనార్ధన్,బాభాత్. పాసు ,తాళ్ళూరి. శ్రీనివాస్,గన్నా కోటీష్ వర్మ,షేక్ జాని,పాషా,షేక్ షాకిర్,బాసరాఖు వీరబాయిల,పిల్లుట్ల వెంకయ్య ,మేకపోతుల. శ్రీను పాల్గొన్నారు.

# ధూమపానం ఆరోగ్యానికి హానికరం...

- పిల్లలతో సహా 270 కోట్లకు పైగా ప్రజలు పరోక్ష ధూమపానానికి గురి.
- 2023లో దాదాపు 17 లక్షల మరణాలు సంభవించాయి.
- బహిరంగ ప్రదేశాలలో ధూమపానం నిషేధం.
- బహిరంగ ధూమపానం ప్రభుత్వ చట్ట విరుద్ధం.



**సెప్టెంబర్ 08 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** మంగళవారం 'ది లాన్సెట్'లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా పిల్లల తో సహా 270 కోట్లకు పైగా ప్రజలు పరోక్ష ధూమ పానానికి గురయ్యారు , దీనివల్ల 2023లో దాదాపు 17 లక్షల మరణాలు సంభ వించాయి. ప్రపంచ వ్యాప్తంగా వ్యాధులకు పొగాకు ఒక ప్రధాన కారణంగానే మిగిలి ఉందని ఈ అధ్యయనం పేర్కొంది. 2023లో ధూమ పానం సంబంధిత అనారోగ్యాలతో మరణించిన మొత్తం 80 లక్షల మందిలో , పరోక్ష ధూమపానానికి గురైన ధూమపానం చేయని వారు కూడా చాలా మంది ఉన్నారని ఈ అధ్యయనం తెలిపింది. అమెరికా జాతీయ ఆరోగ్య సంస్థల డేటాబేస్ అయిన పబ్‌మెడ్‌లో ప్రచురించిన అధ్యయనాలను , జనాభా సర్వేలతో పాటు సమీక్షించడం ద్వారా , మంగళవారం నాటి ఈ అధ్యయనం 1990 నుండి 2023 మధ్య 2024 దేశాలు , భూభాగాలలో పరోక్ష ధూమపానానికి గురయ్యే వారి ప్రాబల్యాన్ని అంచనా వేయడానికి మరియు వ్యాధి భారాన్ని లెక్కించ డానికి ప్రయత్నించింది. 2023లో పరోక్ష ధూమ పానానికి గురైన సుమారు 270 కోట్ల మందిలో , 0 నుండి 14 సంవత్సరాల వయస్సు గల 7,67 కోట్ల మంది పిల్లలు ఉన్నారని ఈ అధ్యయనం కనుగొంది. ఈ ప్రభావం వల్ల 16.6 లక్షల మంది అకాల మరణాలు సంభ వించాయని , అలాగే గుండె కండరాలకు తగినంత ఆక్సిజన్ సరఫరా కాకపోవడం వల్ల వచ్చే ఇస్కీమిక్ గుండె జబ్బు వంటి అకాల వై కల్యాలు , అనారోగ్యాలు కలుగుతున్నాయని అంచనా. పిల్లలలో , పరోక్ష ధూమపానానికి గురికావడం వల్ల 2023లో 52 లక్షల శ్వాసకోశ సంబంధిత ఇన్ఫెక్షన్లు సంభవించాయని అంచనా వేసినట్లు ఆ నివేదిక పేర్కొంది. పొగ తీస్తున్న వ్యక్తికి సమీపం లో ఉన్నవారు , కాలు తున్న పొగాకు నుండి వెలువడే "సైడ్‌స్ట్రీమ్ స్మోక్"తో పాటు, ధూమపానం చేసే వ్యక్తి వదిలే పొగకు కూడా గురవుతారని ఆ అధ్యయనం వివరించింది. 1990 నుండి ప్రపంచ వ్యాప్తంగా ధూమపానం చేసేవారి సంఖ్య గణ నీయంగా తగ్గినప్పటికీ, జనాభా పెరుగుదల మరియు ఆఫ్రికా, మధ్య ప్రాచ్య దేశాలలో దీని ప్రభావం పెరగడం వల్ల, పరోక్ష ధూమపానానికి గురయ్యే వారి సంఖ్య స్థిరంగానే ఉంది.ముఖ్యంగా మహిళల్లో ధూమపానం తక్కువగా ఉన్న ప్రాంతాలలో , పరోక్ష ధూమపాన ప్రభావం మహిళలపై అసమానంగా ఉందని ఆ నివేదిక పేర్కొంది. బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయకండి చేయ నివ్వకండి.

# ప్రభాస్ పౌర్ణమి పాటకు గ్లోబల్ క్రేజ్ వైరల్‌గా చైనా డ్యాన్సర్



**కూకట్పల్లి విలేజ్ (ప్రజావాణి) సెప్టెంబర్ 8 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.**సంగీతం భౌగోళిక సరిహద్దులను, భాషా పరిమితులను చెరిపేస్తాయని మరోసారి రుజువైంది. దాదాపు రెండు పదుల ఏళ్ల క్రితం యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్, త్రిష కాంబినేషన్‌లో వచ్చిన క్లాసిక్ చిత్రం పౌర్ణమి.కళ, సంగీతం భౌగోళిక సరిహద్దులను, భాషా పరిమితులను చెరిపేస్తాయని మరోసారి రుజువైంది. దాదాపు రెండు పదుల ఏళ్ల క్రితం యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ , త్రిష కాంబినేషన్‌లో వచ్చిన క్లాసిక్ చిత్రం పౌర్ణమి. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించకపోయినా, దేవిశ్రీ ప్రసాద్ స్వరపరిచిన పాటలు మాత్రం సంగీత ప్రియుల హృదయాల్లో చెరగని ముద్ర వేశాయి. ముఖ్యంగా ఈ చిత్రంలోని భరత వేదముగా అనే పాటను తెలుగువారు ఎప్పటికీ మర్చిపోరు. తాజాగా ఈ సాంగ్ కు చైనాకు చెందిన మీరా వాంగ్ అనే శాస్త్రీయ నృత్య కళాకారిణి చేసిన కూచిపూడి అభినయం ప్రస్తుతం నెట్టింట సంచలనం సృష్టిస్తోంది.తెలుగు భాషతో ఎలాంటి సంబంధం లేకపోయినా, ఈ పాటకు ఆమె పలికించిన భావాలు, అద్భుతమైన ముద్రలు, హావభావాలు తెలుగు ఆడియన్స్‌తో పాటు సినీ ప్రముఖులను కూడా ఆకట్టుకుంటున్నాయి. ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే, మీరా వాంగ్ ఇప్పటివరకు ఒక్కసారి కూడా భారతదేశంలో అడుగుపెట్టలేదట. ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురానికి చెందిన ప్రముఖ నాట్య గురువు అలా వేణుగోపాల్ వద్ద ఆమె ఆన్‌లైన్‌లో శిక్షణ పొందుతూ కూచిపూడి నృత్య రీతులను నేర్చుకుంటుంది. స్వదేశంలోనే ఉంటూ మన సాంప్రదాయ నృత్యాన్ని ఇంత క్షుణ్ణంగా అభ్యసించి ప్రదర్శించడం పట్ల నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.గతంలో కూడా ఈ చైనా కళాకారిణి మాయాబజార్ చిత్రంలోని అహ నా పెళ్లంట వంటి పాత తరం క్లాసిక్ సాంగ్స్‌కు నాట్యం చేసి తెలుగు ఫాలోవర్లను సంపాదించుకుంది. ఇప్పుడు ప్రభాస్ మూవీ సాంగ్‌తో ఆమె మరోసారి గ్లోబల్ వైడ్‌గా ట్రెండింగ్‌లోకి వచ్చింది. భారతీయ సంస్కృతిని గౌరవిస్తూ, కూచిపూడి కళను విదేశాల్లో ప్రచారం చేస్తున్న మీరా వాంగ్ కృషికి నెటిజన్లతో పాటు ప్రభాస్ అభిమానులు జోహార్లు అర్పిస్తున్నారు.

# ప్రజాస్వామ్యంపై దాడిని సహించేది లేదు!

- దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ అన్న పిలుపుమేరకు రోడ్ ఎక్కిన చేగుంట మండల బిఆర్ఎస్ నాయకులు.
- చేగుంట మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా రోడ్డుపై బీఆర్ఎస్ శ్రేణుల భారీ రాస్తారోకో..
- ప్రతిపక్ష గొంతు నొక్కే ప్రయత్నం మానుకోవాలి.. ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాలి..
- చేగుంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి





**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** ప్రజల తరఫున అసెంబ్లీలో ప్రశ్నించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను అడ్డుకుని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ చేగుంట మండల బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో చేగుంట రోడ్డుపై బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు బైఠాయించి భారీ రాస్తారోకో నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రభుత్వ తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తే బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేస్తారా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేయడం వాటి అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయడం ప్రతిపక్షం బాధ్యత అని అన్నారు.ఆ బాధ్యతను నిర్వర్తించేందుకు అసెంబ్లీకి వెళ్తున్న ఎమ్మెల్యేలను గేటు వద్దే అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని మండిపడ్డారు.మాజీ మంత్రి హరీశ్‌రావు,కేటీఆర్, ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి,సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్‌రెడ్డి తదితర బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులను అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద పోలీసులు అడ్డుకుని అరెస్టు చేసి తెలంగాణ భవన్‌కు తరలించడాన్ని తీవ్రంగా ఖండించారు.ప్రజా సమస్యలపై గళం వినిపించాల్సిన ప్రతిపక్ష ఎమ్మెల్యేలనే అసెంబ్లీలోకి రానివ్వకపోవడం ద్వారా ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానిస్తోందని విమర్శించారు.మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్ర అభ్యంతరకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డి పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించారని,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కూడా అడ్డుకున్న తీరును ఆమె తీవ్రంగా తప్పుబట్టారు.మహిళా ప్రజాప్రతినిధుల పట్ల గౌరవం లేకుండా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు.ప్రతిపక్ష నాయకుల అరెస్టులతో ప్రజల గొంతును నొక్కలేరని స్పష్టం చేశారు.ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామని, అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాన్ని అడ్డుకోలేరని తేల్చిచెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా రాజకీయ కక్ష సాధింపు చర్యలను పక్కనపెట్టి ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీని సజావుగా నడపాల్సిన ప్రభుత్వం ప్రతిపక్షాన్ని అడ్డుకోవడం మానుకోవాలని, ప్రజా సమస్యలపై చర్చకు అవకాశం కల్పించాలని సూచించారు.రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ మరింత బలంగా ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎర్ర యాదగిరి,డిష్ రాజు,వంశీ,సత్యనారాయణ,రాజేష్ చేగుంట మండల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ మాసం బోనాల్లో పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి



**రామచంద్రపురం, సెప్టెంబర్ 8 (ప్రజావాణి):**పటాన్‌చెరు నియోజకవర్గంలోని భారతీనగర్ డివిజన్ ఫెన్సింగ్ ఏరియాలో శ్రావణ మాసం బోనాల వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ విన్నవరం ఆదర్శ్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బీఆర్ఎస్ యువ నాయకుడు నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొటెల కార్యక్రమంలో ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు, స్థానిక ప్రజలకు శ్రావణమాస బోనాల శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, జైపాల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్. ఓ ప్లాంట్ ప్రారంభించిన కల్వకుంట్ల ఆదిత్య






**డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 8,ప్రజావాణి:**టి. ఆర్. యస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కుమారుడు కల్వకుంట్ల ఆదిత్య సుమారు లక్ష యాభై వేలు విలువైన ఆర్. ఓ. ప్లాంట్ కురవి హైస్కూల్ లో మంగళవారం ప్రారంబించారు. అంతకుముందు ఆదిత్య కు కొరవికి చెందిన సంగెం హర్షిత్, కేశరాజు రాజేష్ గౌడ్ లు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు అనంతరం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కురవి హై స్కూల్ లోని త్రాగునీరు ఆర్ఓఆర్ ప్లాంటును ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన పాఠశాల విద్యార్థులతో ముచ్చటించి మునుముందు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. పిల్లలకు ప్యూరిఫైడ్ త్రాగు నీరు అందించడం తనకు ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జెల కార్తీక్,దాసు, కత్తివినయ్, సంతోష్ దిలీప్ సాయి తదితరులు పాల్గొన్నారు

# కొత్త ఆహార భద్రత కార్డుల పంపిణీ



**భిక్కనూర్ , సెప్టెంబర్ 8 ( ప్రజావాణి):** ర్యాగట్లపల్లి గ్రామంలో కొత్తగా మంజూరైన ఆహార భద్రత కార్డుల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగన్నగారి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకిటి భాగ్యమ్మ నీలంరెడ్డి, ఉపసర్పంచ్ సాయిల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగి రమేష్, కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డితో పాటు వార్డు సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు కాలేదని ఆరోపించారు. వివాహాలు జరిగి కొత్త కుటుంబాలు ఏర్పడినా, పిల్లలు పుట్టి కుటుంబాలు పెరిగినా అర్హులైన వారికి రేషన్ కార్డులు అందలేదన్నారు.గతంలో 2004లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన రేషన్ కార్డులే ఇన్నేళ్లుగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో అర్హులైన కొత్త కుటుంబాలకు ఆహార భద్రత కార్డులు అందుతున్నాయని పేర్కొన్నారు.గ్రామంలో గతంలో 220 ఆహార భద్రత కార్డులు ఉండగా, తాజాగా 43 కొత్త కార్డులు మంజూరయ్యాయని తెలిపారు. కొత్త కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రతి నెల సన్నబియ్యం అందే అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దళితుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

- దళితబంధు సాధన సమితి హుజూరాబాద్ నియోజకవర్గ నాయకులు




**జమ్మికుంట సెప్టెంబర్ 8 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణంలోని ఎంపీ ఆర్.గార్డెన్.లో జరగబోయేటువంటి దళిత బంధు బాధితుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని దళిత బంధు సాధన సమితి ఇన్చార్జి కొలుగూరి నరేష్ పిలుపునివ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబుని సాదరంగా ఆహ్వానించడం జరిగింది కావున ప్రతి ఒక్క దళిత బంధు లబ్ధిదారుడు తప్పకుండా హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాముహుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు ఈ కార్యక్రమానికి వచ్చి న్యూస్ కవర్ చేయవలసిందిగా కోరుకుంటూ దళితబంధు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గ కమిటి తరుపున ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నాం

# రోడ్లు.. కాలువల ఆక్రమణలు తొలగించాలి



**చౌడేపల్లి, సెప్టెంబర్** చౌడేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వీధుల్లో రోడ్లు, మురుగు కాలువల ఆక్రమణలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. కొందరు రహదారులను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతుండగా, మరికొందరు కాలువలపై మట్టి పోసి చెట్లు పెంచుతున్నారని ఆరోపించారు. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ సమస్యపై 2025 డిసెంబర్ 15న పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఆక్రమణలను తొలగించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.నోటీసులిచ్చి తొలగిస్తాం: పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రెడ్డి ప్రకాష్ మాట్లాడుతూ.. తాను నూతనంగా బాధ్యతలు చేపట్టానని తెలిపారు. ఆక్రమణలను గుర్తించి సంబంధిత వారికి నోటీసులు జారీ చేసి, నిబంధనల ప్రకారం తొలగిస్తామని పేర్కొన్నారు.

# సింగరేణి క్వార్టర్ స్వాధీనం



**మన ప్రజావాణి మందమర్రి:- ఆగస్టు08** పట్టణ బిఆర్ఎస్ నాయకుడు మద్ది శంకర్ నివాసం ఉంటున్న సింగరేణి క్వార్టర్ ను మంగళవారం సింగరేణి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సింగరేణి ఎస్టేట్ జూనియర్ అధికారి ఆసిఫ్, క్వార్టర్ సెక్షన్ ఇంచార్జ్, సీనియర్ పిఓ ఎం కార్తీక్, ఏరియా యాక్టింగ్ సెక్యూరిటీ అధికారి ప్రదీప్ కుమార్ ల ఆధ్వర్యంలో సింగరేణి ఎస్ అండ్ పీసీ, సివిల్ సిబ్బంది క్వార్టర్ తాళాలు పగులగొట్టి, క్వార్టర్ ను సింగరేణి ఆధీనంలోకి తీసుకున్నారు. క్వార్టర్ లోని సామగ్రిని డ్యూటీ డీసీఎం వాహనంలో ఏరియా ఎస్ అండ్ పిసి కార్యాలయానికి తరలించారు. ఘటన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పట్టణ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే క్వార్టర్ ను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. కాగా క్వార్టర్ స్వాధీనం జరుగుతున్న సమయంలో పట్టణ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎవరూ అక్కడికి రాకపోవడం స్థానికంగా హాట్ టాపిక్ గా మారింది.

## రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలనిమజ్జన స్థలంనాయిని చెరువు పరిసరాలను పరిశీలించిన

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
- హుజురాబాద్ ఏసీపి మాధవి జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్ ఎస్ ఐ
- మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామిఅధికారులు




**జమ్మికుంట సెప్టెంబర్ 8 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణ పరిధిలోని నాయిని చెరువు పరిసరాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విగ్నేశ్వరుడు నవరాత్రులు పూజింపబడిన అనంతరం నాయినీ చెరువులో నిమ్మర్జింపబడుతాడు గనుక అట్టి పరిసరాలను నిమజ్జన స్థలం పరిశీలించి గత సంవత్సరం వలె ఈ సంవత్సరం కూడా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలుపుతూ పట్టణ ప్రజలు గణేష్ మండపాలు జాగ్రత్తగా ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ అధికారులుపోలీసుల యొక్క సూచనలు పాటిస్తూ భక్తి శ్రద్ధలతో గణనాథుని పూజించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్ హుజురాబాద్ ఏసిపి మాధవి మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి మున్సిపల్ ఏఈ వికాస్ సీఐరామక్రిష్ణ ఎస్సై ఎమ్మార్వో గడ్డం సుధాకర్,సానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్, ఆర్ ఐకరెంట్ డిపార్మెంట్ ఏ ఈతదితర అధికారులు పాల్గొన్నారు.

## స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధు సభ్యత్వం రద్దు చేయాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ రూఫ్ సింగ్



**కొత్తగూడ మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 08. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబా బాద్ జిల్లా, కొత్తగూడ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేసిన, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు బానోత్ రూఫ్ సింగ్ మాట్లాడుతూ.. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కేబినెట్ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు డాక్టర్ భూక్య ఉమా మురళి నాయక్ సూచనల మేరకు.. కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ రూఫ్ సింగ్ నేతృత్వంలో నిరసన తెలిపారు. తాతా మధు సభ్యత్వం రద్దు చేసి తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, బహిరంగం గా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు క్షమాపణ చెప్పాలని, కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న అసెంబ్లీ స్పీకర్ ను అవమానించడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని అన్నారు. తాత మధు వ్యాఖ్యలపై బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సమాధానం చెప్పాలని, ఇలాంటి వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ఉపేక్షించ బోదని హెచ్చరిస్తూ.. అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, తగు చర్యలు తీసుకోవాలని, కోరిన కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్ మెంట్ డైరెక్టర్ చల్లా నారాయణ రెడ్డి, ఎన్నికల ఇంచార్జి, సీనియర్ మాజీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, స్థానిక సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామాల సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

- సమర్థవంతమైన పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ ప్రణాళిక
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** గణేష్ మండపాల ఏర్పాటు, నిర్వాహకులు, కమిటీ సభ్యులు, మండపం ప్రాంతం, నిమజ్జన వాహనాలు తదితర వివరాలను నిర్వాహకులు policeportal.tspolice.gov.in ఆన్‌లైన్ పోర్టల్‌లో ముందస్తుగా నమోదు చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. తెలంగాణ పోలీస్ అధికారిక పోర్టల్‌లో 2026 గణేష్ విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపుకు సంబంధించిన ఆన్‌లైన్ అప్లికేషన్ అందుబాటులో ఉందన్నారు.మండపాల వివరాలు ముందుగానే ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండటం ద్వారా ప్రాంతాల వారీగా అవసరమైన పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, నిమజ్జన మార్గాల ప్రణాళిక, భద్రతా చర్యలను సమర్థవంతంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖకు నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

## భీమేశ్వర ఆలయంలో 156వ వారం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం వైభవం



**//వేములవాడ నియోజకవర్గం// సెప్టెంబర్ - 08 (ప్రజావాణి)**ప్రతి మంగళవారం వేములవాడ పుణ్యక్షేత్రంలో వైభవంగా కొనసాగుతున్న సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం 156వ వారానికి చేరుకుని దిగ్విజయంగా కొనసాగుతోంది.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర ఆలయంలో కొలువైన ఆంజనేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో హిందూ ఉత్సవ సమితి – వేములవాడ ఆధ్వర్యంలో 156వ మంగళవారం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాల మధ్య భక్తిపారవశ్యంతో సామూహికంగా హనుమాన్ చాలీసాను పఠించారు. ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో మారుమోగింది.అనంతరం హిందూ ఉత్సవ సమితి సభ్యులు కార్యక్రమానికి విచ్చేసిన భక్తులందరికీ స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.గత మూడు సంవత్సరాలుగా అప్రతిహతంగా, ఎలాంటి విరామం లేకుండా ప్రతి మంగళవారం ఈ పారాయణ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ హిందూ ధర్మ పరిరక్షణకు, భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపేందుకు హిందూ ఉత్సవ సమితి కృషి చేస్తోందని నిర్వాహకులు తెలిపారు. ప్రతి మంగళవారం సాయంత్రం జరిగే ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# డీజేలకు అనుమతి లేదు.. నిబంధనలు పాటించాల్సిందే : జిల్లా ఎస్పీ...!

- గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకుందాం :
- వేములవాడలో గణేష్ ఉత్సవ కమిటీలతో ఎస్పీ సమన్వయ సమావేశం.




**//వేములవాడ నియోజకవర్గం// సెప్టెంబర్ - 08 (ప్రజావాణి)**గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు మండప నిర్వాహకులు పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. వేములవాడలోని మహాలింగేశ్వర ఫంక్షన్ హాల్ లో సోమవారం వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మండప నిర్వాహకులు, స్థానిక కౌన్సిలర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గత ఏడాది నిమజ్జనం సందర్భంగా జిల్లా ప్రజలు పోలీసులకు చక్కగా సహకరించారని, అక్కడక్కడ ఇబ్బందులకు గురి చేసిన వారిపై 8 కేసులు నమోదు చేశామన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.జిల్లాలోని ప్రతి గణేష్ మండప నిర్వాహకులు గణేష్ పోర్టల్–2026 లో తమ మండప వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి.ప్రజా రవాణాకు, అత్యవసర వాహనాలకు ఇబ్బంది కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. మండపాలన్నింటినీ జియో ట్యాగింగ్ చేసి టీజీ–కాప్ పోర్టల్ లో అప్ లోడ్ చేస్తామని, దీని ద్వారా సంబంధిత ఎస్హెచ్ఓలు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తారన్నారు.
శోభాయాత్ర సమయంలో పోలీసులు రూపొందించిన రూట్ మ్యాప్ ను తప్పనిసరిగా పాటించాలి.గణేష్ ఉత్సవాల్లో మండపాలు, శోభాయాత్ర, నిమజ్జనం సందర్భంగా డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా డీజేలు వినియోగిస్తే నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం రాత్రి 10 గంటల వరకు రెండు చిన్న స్పీకర్లకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.సోషల్ మీడియాలో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిపై, నిర్ధారించుకోకుండా ఫార్వర్డ్ చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.విద్యుత్ శాఖ నుండి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని, షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా ఫైర్ ఎక్స్ టింగ్విషర్లు, ఫైర్ బాల్స్, నీటి బకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.ఏదైనా ఇబ్బంది తలెత్తితే వెంటనే డయల్–112కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ సమావేశంలో డీఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, సీఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, ఎస్ఐలు, మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో జరిగిన భారీ అవినీతి పై విజిలెన్స్ ఎసిబి అధికారులు తీరుపై

- అనుమానాలు వ్యక్తంచేసిన బిజెపి నాయకులు
- పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో మున్సిపల్ లో జరిగిన అవినీతి పై పత్రిక సమావేశం



**జమ్మికుంట సెప్టెంబర్ 8 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో మున్సిపల్ లో జరిగిన అవినీతి పై పత్రిక సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా కొలకాని రాజు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కనుమల్ల విజయమాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూజమ్మికుంట మున్సిపల్ లో జరిగిన అవినీతిని స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎందుకు ఖండించడం లేదనిఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు ప్రణవ్ బాబు పట్టించుకోకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు కౌన్సిల్ తీర్మానం లేకుండా కింది స్థాయి అధికారులు నిధులు దుర్వినియోగం చేసినట్లయితే దానికి కమిషనర్ మున్సిపల్ చైర్మన్ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా బాధ్యులు అవుతారని మున్సిపాలిటీ నిధులకు కమిషనర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సి ఈ ఓ) గా వ్యవహరిస్తారని తీర్మానం లేని బిల్లులు అక్రమ చెల్లింపులు లేదా ఫండ్ విడుదలపై నిఘా పెట్టడం కమిషనర్ ప్రాథమిక విధిఅప్పటి కమీషనర్ చైర్మన్ లకి తెలియకుండా కోట్ల రూపాయల నిధులు దుర్వినియోగం అయ్యే అవకాశం లేదని వారిపై చర్యలు తీసుకోకుండా కింది స్థాయి సిబ్బంది పై చర్యలు తీసుకోవడంలో ఏసీబీ విజిలెన్స్ అధికారులపై అనుమానాలు వ్యక్తం చేశారు కోట్ల రూపాయల అవినీతి పై విజిలెన్స్ అధికారులు విచారణ పేరుతో ఆరునెలల పాటు కాలయాపన చేసి కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఉందని ఎద్దేవా చేశారు కేవలం 32 లక్షల రూపాయలు మాత్రమే రికవరీ చేయాలని కింది స్థాయి సిబ్బందిని బాధ్యులు చేయడం ద్వారా అప్పటి కమీషనర్ చైర్మన్ లకి విజిలెన్స్ అధికారులకు ఏమైనా లోపాయికారీ ఒప్పందం కుదిరిందా అని అనుమానం వ్యక్తం చేశారుజమ్మికుంట మున్సిపాలిటీలో జరిగిన భారీ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ మున్సిపాలిటీని అవినీతి కూపంగా మార్చితే ఊరుకునేది లేదని తక్షణమే ఈ నిధుల దుర్వినియోగంపై ప్రభుత్వం కలెక్టర్ స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా ముట్టడి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారుఈకార్యక్రమంలో జిల్లా ఓబిసి అధ్యక్షులు ఆకుల రాజేందర్ బచ్చు శివన్న కైలాసకోటి గణేష్ రాచపల్లి ప్రశాంత్ ఆడువాల శ్రీధర్ కేస స్వరూప గరెపల్లి నిరూపరాణి ఆకుల తిరుపతి పల్లపు రవి కొండ్లె నగేష్ గంగాభవాని పుల్లూరి ప్రశాంత్ రాయబారపు సురేష్ బల్సుకూరి రాజేష్, శ్రీవర్తి అఖిల్ అప్పాల రవిందర్ ముకుందా సుధాకర్ యాంసాని సమ్మయ్య పోలు వెంకటేష్ నెల్లి రాజు సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గణేష్ ఉత్సవాలకు పోలీసుల పకడ్బందీ భద్రత

- మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం..
- నిబంధనలు పాటించాలని ఎస్ ఐ సూచన.




**కొండాపూర్, సెప్టెంబర్ 8 (ప్రజావాణి):**గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు కొండాపూర్ పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. మండలంలోని అన్ని గణేష్ మండపాల నిర్వాహకులతో మంగళవారం సాయంత్రం కొండాపూర్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కొండాపూర్ సర్కిల్ సీఐ సుమన్ ఆధ్వర్యంలో సాయంత్రం 4 గంటలకు జరిగిన ఈ సమావేశంలో గణేష్ మండపాల నిర్వాహకులకు పలు కీలక సూచనలు చేశారు. ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా నిర్వాహకులు పోలీసులకు పూర్తిగా సహకరించాలని కోరారు.

“భక్తి భావంతో ఉత్సవాలు.. బాధ్యతతో నిర్వహణ”

ఈ సందర్భంగా కొండాపూర్ ఎస్ ఐ సోమేశ్వరి మాట్లాడుతూ, గణేష్ మండపాల నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.మండపాల వద్ద విద్యుత్ వైర్లు, విద్యుత్ పరికరాల విషయంలో జాగ్రత్తలు పాటించాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. అలాగే ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని, ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా రోడ్లను పూర్తిగా ఆక్రమించవద్దని సూచించారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

నిమజ్జనంపై ప్రత్యేక దృష్టి

గణేష్ నిమజ్జనం సమయంలో భారీగా ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున నిర్వాహకులు పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ తెలిపారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.“గణేష్ ఉత్సవాలు అందరి పండుగ. భక్తి, ఆనందంతో ఉత్సవాలు జరుపుకోవడంతో పాటు ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. పోలీసుల సూచనలు పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి” అని ఎస్ ఐ సోమేశ్వరి సూచించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ తరపున అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో కొండాపూర్ మండలంలోని అన్ని గ్రామాల వివిధ గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ లో వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
- ఏ సి పి మాధవి సీఐ రామక్రిష్ణ ఎస్సై మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి




**జమ్మికుంట సెప్టెంబర్ 8 ప్రజావాణి** జమ్మికుంట పట్టణ పరిధిలో రానున్న వినాయక చవితి పురస్కరించుకొని పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల నిర్వహుకలతో సమావేశమైన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ పరిధిలో ఏర్పాటు చేయనున్న మండపాల నిర్వాహకులు పోలీస్ స్టేషన్ లో కరెంట్ ఆఫిస్ లో తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్వాహకులు మీయొక్క మండపాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని నవరాత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించిన గణనాధుని నిమర్జన ఊరేగింపు తొందరగా ప్రారంభించి అందరూ మీ మీ యొక్క గణనాధుని దర్శించుకుని ఉండాలని అందరూ సంతోషకరమైన వాతావరణంలో నిమర్జనం పూర్తయ్యేల చూడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్ ఏ సి పి మాధవి సీఐ రామక్రిష్ణ ఎస్సైమున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఎమ్మార్వోగడ్డం సుధాకర్,సానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్, కరెంట్ డిపార్మెంట్ ఏ ఈఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాసన మండలి నుంచి తాతా మధును బర్తరఫ్ చేయాలి

- తాతా మధు దిష్టిబొమ్మ దగ్ధం, అడ్డుకున్న పోలీసులు





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, సెప్టెంబర్ 08(ప్రజా వాణి )** ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మను దహనం చేస్తూ గార్ల మండల కేంద్రంలోని నెహ్రూ సెంటర్లో నిరసన,బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.అసెంబ్లీ స్పీకర్గా గౌరవప్రదమైన రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ప్రజాప్రతి నిధులు తీవ్రంగా ఖండించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ స్పీకర్ పదవికి అత్యంత గౌరవం, హోదా ఉంటుందని, అలాంటి ఉన్నత స్థానంలో ఉన్న దళిత బిడ్డపై వ్యక్తిగతంగా అవమానకర వ్యాఖ్యలు చేయడం తాత మధు రాజకీయ సంస్కారానికి అద్దం పడుతోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణ గౌడ్,ఇల్లందు మాజీ మార్కెట్ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావులు మండిపడ్డారు.రాజకీయ విమర్శలకు హద్దులు ఉంటాయని, పదవిలో ఉన్న వ్యక్తిని కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని అన్నారు. అధికారాన్ని కోల్పోయిన అక్కసుతో రాజ్యాంగబద్ధ పదవులపై బురదజల్లే ప్రయత్నాలు చేయడం ప్రజలు సహించరని హెచ్చరించారు.దళిత సమాజానికి చెందిన వ్యక్తి రాష్ట్ర శాసనసభ స్పీకర్గా అత్యున్నత స్థానంలో ఉండటాన్ని జీర్ణించుకోలేకనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారా అని ప్రశ్నించారు.స్పీకర్పై చేసిన వ్యాఖ్యలకు తాత మధు వెంటనే బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు వడ్లమూడి దుర్గాప్రసాద్, గంగావత్ రాంసింగ్ నాయక్, గుగులోత్ భద్రు నాయక్, మాజీ జడ్పీటీసీ ఝాన్సీ లక్ష్మి, శంషాద్ బేగం, యాకుబ్ పాషా, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర కార్మిక సంఘాల సలహా బోర్డు నుంచి సంఘాలను తొలగించడం సరికాదు

- సీఐటీయూ జిల్లా నాయకులు షేక్ యాకూబ్



**గరిడేపల్లి, సెప్టెంబర్ 8 (ప్రజావాణి):** కేంద్ర కార్మిక సంఘాల సలహా బోర్డు నుంచి సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ వంటి ముఖ్యమైన కార్మిక సంఘాలను తొలగించి సలహా మండలిని నడపడం కార్మికుల హక్కులను దెబ్బతీసే విధంగా ఉందని సీఐటీయూ జిల్లా నాయకులు షేక్ యాకూబ్ అన్నారు.మంగళవారం గరిడేపల్లి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ యాకూబ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక సంఘాలను సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం వల్ల కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరుగుతోందన్నారు.కేంద్ర కార్మిక సంఘాల సలహా బోర్డులో దేశంలోని ప్రధాన కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని ప్రభుత్వ అనుకూల సంఘాలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ మిగతా ముఖ్యమైన కార్మిక సంఘాలను పక్కన పెట్టడం ప్రజాస్వామ్య విధానాలకు విరుద్ధమని విమర్శించారు.వెంటనే సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ తదితర కేంద్ర కార్మిక సంఘాలకు సలహా బోర్డులో యథావిధిగా ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని షేక్ యాకూబ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జీపీ యూనియన్ అధ్యక్షులు కొండ సైదులు, గౌరవ అధ్యక్షులు గోపగాని సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రావుల వెంకన్న, బొంత వెంకటరెడ్డి, మండాది ఉమా, మచ్చ సైదమ్మ, మేకపోతుల సైదులు, లక్ష్మమ్మ, పాండు, భాస్కర్, నెహ్రూ, వెంకటేశ్వర్లు, సరిత తదితర కార్మికులు పాల్గొన్నారు.

# స్పీకర్పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తాతా మధు దిష్టిబొమ్మ దహనానికి యత్నం:

- అశ్వారావుపేటలో కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన
- స్పీకర్ పదవిని అవమానించే వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన
- దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్న పోలీసులు
- కాంగ్రెస్ కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాటతో కొంతసేపు ఉద్రిక్తత



**అశ్వారావుపేట,ప్రజావాణి న్యూస్ సెప్టెంబర్ 8:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలో ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మ దహనానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రయత్నించడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్పై ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆరోపిస్తూ కాంగ్రెస్ శ్రేణులు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకులు పేర్కొంటూ తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలో ధర్నా నిర్వహిస్తూ ఎమ్మెల్సీ తాతా మధుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్పీకర్పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, స్పీకర్ పదవికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.

**స్పీకర్ పదవికి గౌరవం ఉండాలి**

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... శాసనసభ స్పీకర్ పదవి రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవుల్లో ఒకటని, ఆ పదవిలో ఉన్న వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు తగదని అన్నారు. రాజకీయ విమర్శలు చేయడంలో అభ్యంతరం లేకపోయినా, రాజ్యాంగబద్ధమైన పదవుల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు చేసినట్లు ఆరోపిస్తున్న వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉన్నాయని కాంగ్రెస్ శ్రేణులు విమర్శించాయి. ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నం**

నిరసనలో భాగంగా కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మను తీసుకువచ్చి దహనం చేసేందుకు ప్రయత్నించారు. అయితే దిష్టిబొమ్మ దహనానికి పోలీసుల నుంచి అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేస్తూ ఆందోళనకారులను అడ్డుకున్నారు. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దిష్టిబొమ్మను దహనం చేసేందుకు కార్యకర్తలు ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని నిలువరించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది.

**అప్రమత్తమైన పోలీసులు**

పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు. ఆందోళనకారులను అదుపు చేస్తూ దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్నారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. కొంతసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొన్నప్పటికీ... పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకురావడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తమ నిరసనను కొనసాగించి ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.

**తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్**

స్పీకర్పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. అవసరమైతే ఎమ్మెల్సీని వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన శాసనసభ స్పీకర్ పదవికి గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని అన్నారు. స్పీకర్ పదవిని అవమానించే విధంగా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే ప్రభుత్వం ఉపేక్షించకూడదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరారు.

**నినాదాలతో హోరెత్తిన అశ్వారావుపేట**

నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో అశ్వారావుపేట పట్టణంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. తాతా మధు వ్యాఖ్యలను ఖండిస్తూ, ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కార్యకర్తలు నినాదాలు చేశారు. దిష్టిబొమ్మ దహనానికి పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో కొంతసేపు ఆందోళన కొనసాగింది. కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవడం, ఇరువర్గాల మధ్య తోపులాట జరగడంతో అక్కడ ఉద్రిక్తత ఏర్పడింది.అయితే పోలీసులు పరిస్థితిని సమర్థవంతంగా అదుపులోకి తీసుకురావడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదు. అనంతరం నిరసన కార్యక్రమం ముగిసింది.

**ప్రభుత్వం స్పందించాలన్న కాంగ్రెస్**

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మరోసారి తమ డిమాండ్ను స్పష్టం చేశారు. శాసనసభ స్పీకర్పై చేసినట్లు ఆరోపిస్తున్న అనుచిత వ్యాఖ్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. ఎమ్మెల్సీ తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్తులో రాజ్యాంగబద్ధ పదవులను కించపరిచే వ్యాఖ్యలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల అధ్యక్షుడు చెన్నంశెట్టి సత్యనారాయణ, అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవెల్లి వీరభద్రం, తుమ్మ రాంబాబు, నండ్రు రమేష్, జూపల్లి ప్రమోద్, కౌన్సిలర్లు మిండా హరిబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, అల్లాడి రామారావు,తిరుమల శెట్టి వెంకన్న బాబు, దండ బత్తుల ఆదిలక్ష్మి, రాజేశ్వరి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలకు ఆన్ లైన్ అనుమతి తప్పనిసరి

- అనుమతి లేకుండా విగ్రహాలు పెట్టవద్దు
- పట్టణ ఎస్ఐ గోపతి నరేష్



**మన ప్రజావాణి, మందమర్రి:- ఆగస్టు 08** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గణేష్ విగ్రహాల ఏర్పాటు, పండల్ల నిర్వహణకు ఆన్ లైన్ అనుమతి తప్పనిసరని పట్టణ ఎస్ఐ గోపతి నరేష్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణ ప్రజలు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు రాబోయే గణేష్ చతుర్థి పండుగకు విగ్రహాలను ప్రతిష్టించాలనుకునే వారు తప్పనిసరిగా పోలీసు శాఖ నుండి ముందస్తు అనుమతి పొందాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడటంలో భాగంగా ప్రతి ఒక్కరూ పోలీసులు సూచించిన నియమాలను పాటించాలని సూచించారు. వినాయక విగ్రహాల ప్రతిష్ట, మండపాల ఏర్పాటు కోసం ముందుగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, ఆన్ లైన్ దరఖాస్తును పరిశీలించిన అనంతరం పోలీసు శాఖ ఇచ్చే అధికారిక అనుమతి పత్రాన్ని పొందాలని, అనుమతి పత్రం వచ్చిన తర్వాత మాత్రమే వినాయక మండపాలు, మైక్ సెట్లు, ఇతర ఏర్పాట్లు చేసుకోవాలని వివరించారు. వినాయక విగ్రహాల ప్రతిష్టకు, మండపాల ఏర్పాటుకు ఆన్ లైన్ ద్వారా పోలీసు శాఖ అనుమతి పొందడం తప్పనిసరి, ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి విగ్రహాలను ప్రతిష్టించరాదని స్పష్టం చేశారు. సురక్షితమైన, సంతోషకరమైన వాతావరణంలో వినాయక చతుర్థి ఉత్సవాలను జరుపుకోవడానికి ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

# పెళ్లి వేడుకకు పాలాయి శ్రీనివాస్.. నూతన జంటకు శుభాశీస్సులు



**చెన్నారావుపేట సెప్టెంబర్ 08 ప్రజావాణి** మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు తప్పేట కార్తీక్ సోదరి రచన--సురేష్ల వివాహ వేడుకకు నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ హాజరయ్యారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన రమేష్తో కలిసి నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వివాహ వేడుక సందర్భంగా నూతన జంటను పలకరించిన పాలాయి శ్రీనివాస్.. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, ఆత్మీయులతో కలిసి కొద్దిసేపు గడిపి వేడుకలో ఉత్సాహాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మొగిలి వెంకట్రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ సర్పంచ్ తప్పేట రమేష్, సొసైటీ డైరెక్టర్ మంద యాకయ్యగౌడ్, నర్సంపేట మండల ప్రధాన కార్యదర్శి గజ్జి రాజు, అమీనాబాద్ సర్పంచ్ దార రంజిత్, మాజీ సర్పంచ్ మందాటి కుమారస్వామి, ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బండి హరీష్, లింగాపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మచ్చిక కుమారస్వామి, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి స్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యాల శ్రీనివాస్, మాడిశెట్టి మొగిలి, యువ నాయకులు తప్పేట అఖిల్, కడిదెల రాజ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పత్రిలో బాధితులను పరామర్శించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి

- ఆరోగ్య పరిస్థితిపై ఆరా.. త్వరగాద కోలుకోవాలని ఆకాంక్ష
- "బాధితుల ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యం.. వారు సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి చేరే వరకు అండగా ఉంటాం"
- "అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ధైర్యం చెప్పడం మన బాధ్యత.. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదు"
- "ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ భాగస్వామిగా ఉంటాం.
- బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా నిలుస్తాం"
- "వైద్యులు అందిస్తున్న చికిత్సతో బాధితులు త్వరగా కోలుకోవాలి.
- ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఉండాలి"
- "ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ..
- బాధితుల కుటుంబాలకు నా పూర్తి భరోసా"









**మెదక్ జిల్లా బ్యూరో ప్రజావాణి సెప్టెంబర్ 8** గజ్వేల్: ఒంటిమామిడి లక్ష్మక్కపల్లి ఆర్వీఎం ఆస్పత్రిలో వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న పలువురిని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి మంగళవారం పరామర్శించారు.మల్లుపల్లి గ్రామ సర్పంచ్ ఇమ్మడి నరేష్ తండ్రి బాలయ్య, జంగారాయి మాజీ సర్పంచ్ బందేల జ్యోతి ప్రభాకర్ మేనల్లుడు, బూరుగుపల్లి గ్రామ వార్డు సభ్యుడు బందేల బాబు, గజగట్లపల్లి సర్పంచ్ బండారు నాగభూషణం బంధువు రాములు తదితరులను ఆమె పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులను కలిసి బాధితులకు అందుతున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు. వారు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి చేరుకోవాలని పద్మా దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో శంకరంపేట ఆర్ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, మండల ప్రధాన కార్యదర్శి బండారు స్వామిరాజు, గవ్వలపల్లి మాజీ ఉప సర్పంచ్ సూరెడ్డి రామ్రెడ్డి, యువ నాయకులు సాయి వర్ధన్ గౌడ్, నాయకులు రమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోకాంగ్రెస్ ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం

- పట్టణ అధ్యక్షుడు కొమ్ము నరేష్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో





**జమ్మికుంట సెప్టెంబర్ 8 (ప్రజావాణి)** బిఆర్ఎస్ వి జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో జమ్మికుంటపట్టణ అధ్యక్షుడు కొమ్ము నరేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల మీద నిన్న కేటీఆర్ ఆధ్వర్యంలో అసెంబ్లీ కి నిరసన తెలిపేందుకు ప్రతిపక్ష హోదాలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెళితే బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పైన అనుచితంగా ఆడ ఎమ్మెల్యేను చూడకుండా ఇష్టం వచ్చినట్టుగా చేయడం దాని తీవ్రంగా ఖండిస్తూ బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు కొమ్ము నరేష్ జి అనిల్ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేసే ప్రయత్నంలో పోలీసులకు బిఆర్ఎస్వి నాయకులు తోపులాట జరిగింది 6 గ్యారంటీలు 420 హామీలు నెరవేర్చక పోగా ఈరోజు మా బిఆర్ఎస్వి నాయకులు కానీ మా బిఆర్ఎస్ లీడర్లను కార్యకర్తలను అరెస్ట్ చేయడం దీని తీవ్రంగా ఖండిస్తున్నాం మీరు ఎన్ని అరెస్టులు చేసినా లాటి దాడులు చేసిన భయపడే ప్రసక్తి లేదు తెలంగాణ ఉద్యమంలో ఎట్లైతే బర్గీరిచి కొట్లాడేమో చీమల దండగ కదిలి కేసిఆర్ పిలుపుమేరకు తెలంగాణ వచ్చుడు కేసీఆర్ చర్చుడో ఆ రోజుల్లోనే తెలంగాణ కోసం కొట్లాడిన వ్యక్తులం మీరు కాంగ్రెస్ అధికారంలోకి రావాలని విద్యార్థులకు నిరుద్యోగులకు కావచ్చు సబ్బండ వర్గాలకు ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుంటే మీ గాంధీభవన్ ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో నల్లగాసే హరీష్ బి ప్రశాంత్ వార్డు అధ్యక్షులు సలీం మల్లికార్జున్ శ్రీనివాస్ అబ్రార్ సన్నీ రాజు సిద్ధూ రమేష్ కౌశిక్ వినయ్ శివ తదితరులు పాల్గొనడం జరిగింది

# ఎస్సీ కాలనీవాసుల త్రాగునీటి సమస్య తీర్చిన కోదాడ శాసనసభ సభ్యులు పద్మావతి రెడ్డి




**ప్రజావాణి మోతే సెప్టెంబర్ 08:** మోతే మండలం తుమ్మగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీవాసులు త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు ఈ సమస్యను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజన్న ఎస్సీ కాలనీ వాసులు కోదాడ శాసనసభ సభ్యులు పద్మావతి రెడ్డికి విన్నపించుకోగా వారు తక్షణమే స్పందించి బోరు మోటర్ వేయించి పైప్ లైన్ శాంక్షన్ చేయించారు . వారి విశాల హృదయానికి కోటి దండాలని కాలనీవాసులు కొనియాడారు. ఇంతటి మేలు చేసిన పద్మావతి గారికి మరియు కాంగ్రెస్ పార్టీకి మా జీవితాంతం రుణపడి ఉంటామని చెప్పినారు. ఈ కార్యక్రమంలో ఉబ్బపల్లి వెంకన్న, ఉబ్బపల్లి మధుసూదన్, హుస్సేన్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతుకలను ఆపలేరు

● బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో



మన ప్రజావాణి మందమర్రి:- ఆగస్టు 08 బిఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ ప్రభుత్వ కీచక పర్వానికి నిరసనగా పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ముందుగా పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానం సమీపం లోని అంబేద్కర్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం కోల్ బెల్ట్ రహదారి పై రాస్తారోకో నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులను పట్టణ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈసందర్భంగా బిఆర్ఎస్, టిబిజికేఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, బండారి సూరిబాబు లు మాట్లాడుతూ, ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా సమస్యలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకుల గొంతులను అరెస్టులతో అణచివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, ప్రజా సమస్యలపై పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులైనా హామీలను అమలు చేయడం లేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అరాచక పాలనకు వ్యతిరేకంగా, ప్రజా సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ, విద్యార్థి, యువజన, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఒక క్వింటా బియ్యం పంపిణీ



చెన్నారావుపేట సెప్టెంబర్ 08 ప్రజావాణి ఇటీవల మృతి చెందిన చెన్నారావుపేట గ్రామంలోని నల్లాల ప్రతాప్ రెడ్డి కుటుంబాన్ని మంగళవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు 100 కిలోల బియ్యాన్ని అందజేశారు. మృతుని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, పార్టీ పరంగా ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కంధి కృష్ణ చైతన్య రెడ్డి, ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ కోరె కుమారస్వామి, సొసైటీ డైరెక్టర్ మహేందర్ రెడ్డి,జోరు వీరయ్య, పింగిలి రామ్ రెడ్డి, రుద్రమ చారి, బిక్షపతి, సాయి రెడ్డి, ఉప్పునూతుల రాజు, తాడక రాజు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధి కి సమష్టి కృషి చేయాలి

● మున్సిపల్ చైర్మన్ కొణతం వెంకటరెడ్డి



ప్రజా వాణి /నేరేడుచర్ల, సెప్టెంబర్ 8:నేరేడుచర్ల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ కొణతం వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సమావేశంలో 17 అంశాలకు సంబంధించి రూ. 18.75 లక్షల అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.సమావేశంలో కౌన్సిలర్లు తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు, తాగునీరు, చేతిపంపుల మరమ్మతులు, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, చెత్త సేకరణ వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రజల సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని చైర్మన్ సూచించారు.మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో నేరేడుచర్లలో సుమారు రూ.15 కోట్లతో అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పాత నేరేడుచర్లలోని డంపింగ్ యార్డును మార్చేందుకు స్థల సేకరణ చర్యలు కొనసాగుతున్నాయని, వైకుంఠధామం పనులను త్వరగా పూర్తి చేస్తామని చెప్పారు.పట్టణంలో వీధి కుక్కల సమస్యను నియంత్రించేందుకు కుక్కలను పట్టుకుని ఏబీసీ సెంటర్‌కు తరలించే చర్యలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని చైర్మన్ పేర్కొన్నారు.సమావేశంలో వైస్ చైర్మన్ నూకల సందీప్‌రెడ్డి, కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేసీఆర్‌పై వ్యాఖ్యలు.. ఎమ్మెల్యేపై ఫిర్యాదు

● వీర్లపల్లి శంకర్‌పై కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ నేతల డిమాండ్



చిన్నంబావి, ప్రజావాణి సెప్టెంబరు 8:తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై బీఆర్ఎస్ నాయకులు చిన్నంబావి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసీఆర్ చావు కోరుతూ, వెయ్యి డప్పుల ర్యాలీ నిర్వహిస్తామని ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేయడం సరికాదని వారు ఖండించారు. వెంటనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన కేసీఆర్‌ను ఆయన వయసు, హోదాను దృష్టిలో ఉంచుకుని గౌరవించాలని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్‌యాదవ్, మాజీ సర్పంచ్ రంజిత్‌కుమార్, కొప్పునూరు కుర్మయ్య, వడ్డెమాన్ రామకృష్ణ, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వినాయకచవితి విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తీసుకోవాలి

● ఎస్సై రామన్ గౌడ్



చిన్నంబావి, ప్రజావాణి సెప్టెంబర్ 08. చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసే వినాయక విగ్రహాలకు పోలీసుల అనుమతులు తప్పక తీసుకోవాలని ఎస్సై రామన్ గౌడ్ తెలిపారు. ముందుగా వినాయక ఉత్సవ కమీటీలను ఏర్పాటు చేసుకుని కమీటీల ద్వారా ఆన్ లైన్ లో అనుమతులు పొందాలన్నారు. మంటపాలు ఏర్పాటు చేసే సమయంలో విద్యుత్తు సౌకర్యం సరిగా ఉండేలా చూసుకోవాలని, "డిజేలకు "దూరంగా ఉండాలన్నారు. వినాయక ఉత్సవాలను చిన్నంబావి మండల వ్యాప్తంగా ప్రశాంతంగా జరుపుకునేందుకు గ్రామాల ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# ఎక్స్‌ప్రెస్ బస్సుల కోసం బీజేపీ సమరశంఖం

● హసన్‌పర్తిలో మహాధర్నా.. బస్సులు ఆపకుంటే ఉద్యమం ఉధృతం



హసన్‌పర్తి: రిపోర్టర్ ప్రణయ్ గౌర్రె,హసన్‌పర్తి బస్టాండ్‌లో ఎక్స్‌ప్రెస్ బస్సులను నిలపాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. బీజేపీ తాజా మాజీ 66వ డివిజన్ కార్పొరేటర్, రాష్ట్ర నాయకులు గురుమూర్తి శివకుమార్, హసన్‌పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.హసన్‌పర్తి మీదుగా ప్రతిరోజూ అనేక ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, ఎక్స్‌ప్రెస్ బస్సులు హసన్‌పర్తి బస్టాండ్‌లో నిలవకపోవడంతో స్థానిక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, రోజువారీ కూలీలు, వ్యాపారులు, వివిధ పనుల నిమిత్తం వరంగల్ తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు ఎక్స్‌ప్రెస్ బస్సులను వినియోగించుకోలేకపోతున్నారు.

ఎక్స్‌ప్రెస్ బస్సులు హసన్‌పర్తిలో ఆగకపోవడంతో ప్రయాణికులు ఇతర బస్సుల కోసం ఎక్కువ సమయం వేచి చూడాల్సి రావడం, అవసరమైన సమయానికి గమ్యస్థానాలకు చేరుకోలేకపోవడం, అదనపు సమయం మరియు ప్రయాణ ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతోందని బీజేపీ నాయకులు తెలిపారు. హసన్‌పర్తి పరిసర ప్రాంతాల్లో జనాభా, విద్యార్థులు, ఉద్యోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో స్థానిక ప్రయాణ అవసరాలకు అనుగుణంగా ఎక్స్‌ప్రెస్ బస్సులకు స్టాప్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

ఈ సమస్యపై బీజేపీ నాయకులు ఇప్పటికే ఆర్టీసీ డిపో మేనేజర్, రీజినల్ మేనేజర్‌లకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి కూడా సమస్యను పలుమార్లు తీసుకెళ్లి హసన్‌పర్తిలో ఎక్స్‌ప్రెస్ బస్సులు నిలిచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాకపోవడంతో బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

"ప్రజల ప్రయాణ కష్టాలు పట్టవా?"

మహాధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ.. హసన్‌పర్తి మీదుగా వెళ్లే ఎక్స్‌ప్రెస్ బస్సులకు ఇక్కడ స్టాప్ కల్పించకపోవడం వల్ల వందలాది మంది ప్రయాణికులు ప్రతిరోజూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే రవాణా సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ, ఆర్టీసీ అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు.

"హసన్‌పర్తి జంక్షన్‌లో ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపడం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, సాధారణ ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఈ సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం చూపకపోవడం సరికాదు" అని అన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని గంట రవికుమార్ విమర్శించారు. తక్షణమే హసన్‌పర్తి జంక్షన్‌లో ఎక్స్‌ప్రెస్ బస్సులు నిలిచేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ మహాధర్నాలో బీజేపీ మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చాడ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జలగం రంజిత్ రావు,









సిద్ధం నరేష్, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి, జనగాం జిల్లా కిసాన్ మోర్చా ఇన్‌చార్జి ముత్తిరెడ్డి కేశవ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాంచందర్ రెడ్డి, పెంబర్తి సర్పంచ్ కుమారస్వామి, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండల బీజేపీ నాయకులు సారంగపాణి, పిట్టల కుమారస్వామి, దాసరి రాజు, చకీలం రాజేశ్వరరావు, పబ్బా ఉమాదేవి, గోపాలపురం మండల అధ్యక్షులు హరీష్, గంట సత్యం, పెద్దమ్మ శ్రీనివాసు, ప్రభాకర్ రెడ్డితో పాటు వివిధ గ్రామాల నాయకులు, పదాధికారులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

# ప్రశ్నించే గొంతులను అక్రమ అరెస్టులతో ఆపలేరు

■ బి ఆర్ ఎస్ నేతలపై దాడులు రేవంత్ రెడ్డి నియంత పాలనకు నిదర్శనం

■ కాంగ్రెస్ ఇచ్చిన 420 హా మీలు నెరవేర్చేవరకు పోరాటం ఆగదు

■ పీర్జాదిగూడ బి.ఆర్.ఎస్ ప్రధాన కార్యదర్శి, ఎడవల్లి రఘువర్ధన్ రెడ్డి





మేడిపల్లి, సెప్టెంబర్ 08 (మన ప్రజావాణి)కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తూ, అసెంబ్లీలో ప్రజా గొంతును వినిపించే బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలను అక్రమ అరెస్టులు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తన నియంత పరిపాలన కొనసాగిస్తుందని పీర్జాదిగూడ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రఘువర్ధన్ రెడ్డి మండిపడ్డారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బి.ఆర్.ఎస్ నేతలను హౌస్ అరెస్ట్ చేసి నిర్బంధించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఖండిస్తూ కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు సహా ప్రజా ప్రతినిధులపై అసెంబ్లీ వద్ద పోలీసులు జరిపిన దాష్టీకం, అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న బి ఆర్ ఎస్ నాయకుల గొంతు నొక్కుతూ, రాష్ట్రవ్యాప్తంగా అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేయడం రేవంత్ రెడ్డి నిరంకుశ పోకడలకు నిదర్శనమని, బి ఆర్ ఎస్ శ్రేణులు అరెస్టులకు, కేసులకు భయపడమని కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు తమ పోరాటం ఆగదని, రేవంత్ రెడ్డి సర్కార్ పతనం ప్రారంభమైందని రఘువర్ధన్ రెడ్డి హెచ్చరించారు.

# లింగ నిర్ధారణ ద్వారా ఆడ శిశువులపై వివక్ష కు పాల్పడితే ఉపేక్షించేది లేదు

● మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా వైద్యాధికారి డా ఆనంద్





మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 8 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి ) పీసీపీఎన్‌డీటీ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు భ్రూణ లింగ నిర్ధారణ ద్వారా ఆడ శిశువులపై వివక్ష, దోపిడీకి పాల్పడితే ఉపేక్షించేది లేదు డాక్టర్ కె. ఆనంద్‌రాష్ట్ర స్థాయి పీసీపీఎన్‌డీటీ టాస్క్‌ఫోర్స్ అధికారులు నిర్వహించిన తనిఖీలలో గుర్తించిన నిబంధనల ఉల్లంఘనల నేపథ్యంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ఆనంద్ జోడిమెట్ల ఎక్స్ రోడ్, పోచారం ప్రాంతంలోని అన్ష్ ఆసుపత్రిని తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న పీసీపీఎన్‌డీటీకి సంబంధించిన చట్టబద్ధమైన రికార్డులు, నెలవారీ నివేదికలు, తప్పనిసరి రిజిస్టర్లు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, నిర్దేశిత ప్రమాణాలు, ప్రోటోకాల్స్ తదితరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కేంద్రం నిబంధనల ప్రకారం పనిచేస్తున్నదా, రిజిస్ట్రేషన్ చెల్లుబాటు, తప్పనిసరి రికార్డుల నిర్వహణతో పాటు పీసీపీఎన్‌డీటీ చట్టం, నిబంధనలను పూర్తిగా పాటిస్తున్నారా అనే అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ కె. ఆనంద్ మాట్లాడుతూ గర్భస్థ శిశువు లింగాన్ని నిర్ధారించి వెల్లడించడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని, తద్వారా ఆడ శిశువులపై వివక్ష, భ్రూణహత్యలకు దారితీసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. వైద్య సేవలను ఆసరాగా చేసుకుని ప్రజలను, ముఖ్యంగా మహిళలను దోపిడీ చేసే విధానాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

పీసీపీఎన్‌డీటీ చట్టంలోని అన్ని నిబంధనలు, నిర్దేశిత ప్రమాణాలు మరియు ప్రోటోకాల్స్‌ను ప్రతి రిజిస్టర్డ్ కేంద్రం తప్పనిసరిగా పాటించాలని డాక్టర్ కె. ఆనంద్ సూచించారు. ప్రజా ప్రయోజనాలను కాపాడటం, లింగ వివక్షను అరికట్టడం, ఆడ శిశువుల రక్షణకు భరోసా కల్పించడం లక్ష్యంగా జిల్లాలో పీసీపీఎన్‌డీటీ చట్ట అమలుపై నిరంతర తనిఖీలు, పర్యవేక్షణ కొనసాగుతాయని తెలిపారు.

ఈ తనిఖీలో సీఐఏ /పీసీపీఎన్డీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ గీతా ప్రసాద్, డిప్యూటీ డెమో వసంత రెడ్డి పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్టించాలి

● పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి ● మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్





ప్రజావాణి మెదక్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 8 పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి, సహజ రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను మాత్రమే ప్రతిష్ఠించాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ప్రజలకు సూచించారు.మంగళవారం మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ), మెదక్ జిల్లా ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన గోడపత్రికలను అదనపు కలెక్టర్ నగేష్, డీఆర్వో అంబదాస్ రాజేశ్వర్, కాలుష్య నియంత్రణ మండలి అధికారి మాధురి, హౌసింగ్ పీడీ మాణిక్యం, మెప్మా పీడీ హనుమంత్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ), రసాయన రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. తద్వారా నీటి కాలుష్యం ఏర్పడి పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వివరించారు.ప్రజలు పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను వినియోగించడం ద్వారా నీటి వనరులను, ప్రకృతిని కాపాడేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. వినాయక చవితి సందర్భంగా భక్తి భావంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. సహజంగా కలిసిపోయే మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పండుగను పర్యావరణహితంగా.నిర్వహించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీపీఆర్వో రామచంద్ర రాజు, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా గిరిజన బిడ్డకు డాక్టరేట్

**● ఉస్మానియా యూనివర్సిటీ 85వ కాన్వొకేషన్‌లో పీహెచ్‌డీ పట్టా అందుకున్న మోహన్ నాయక్**

**మెదక్ జిల్లా బ్యూరో ప్రజా వాణిసెప్టెంబర్ 8**పల్లె నుంచి ఉస్మానియా యూనివర్సిటీ వరకు విజయ ప్రస్థానం సర్పంచ్‌గా ప్రజాసేవ.. కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నాయకత్వం.. ఇప్పుడు డాక్టరేట్‌తో మరో ఘనత

చిన్న శంకరంపేట, సెప్టెంబర్ 8:

పల్లె నుంచి పట్నం.. ప్రజాసేవ నుంచి ఉన్నత విద్య వరకు సాగిన గిరిజన మోహన్ నాయక్ విజయ ప్రస్థానం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. సాధారణ గ్రామీణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ఆయన పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసించి ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ అందుకున్నారు.

తాజాగా ఉస్మానియా యూనివర్సిటీ 85వ కాన్వొకేషన్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సలర్ శ్రీ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టా అందుకోవడం ఆయన ప్రస్థానంలో ప్రతిష్ఠాత్మక మైలురాయిగా నిలిచింది.

గిరిజన బిడ్డకు ఉస్మానియా డాక్టరేట్ గౌరవం

గవర్నర్ చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టా అందుకున్న గిరిజన మోహన్ నాయక్

పల్లె నుంచి ఉస్మానియా యూనివర్సిటీ వరకు విజయ ప్రస్థానం–గవర్నర్ చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టా

-- సర్పంచ్‌గా గ్రామ ప్రజలకు సేవ

- కాంగ్రెస్ చిన్న శంకరంపేట మండల అధ్యక్షుడిగా బాధ్యతలు

- ప్రజాసేవతో పాటు ఉన్నత విద్యలోనూ రాణింపు– గ్రామీణ యువతకు ఆదర్శంగా నిలిచిన ప్రస్థానం

యువతకు ఆదర్శంగా..

చదువు, ప్రజాసేవ, నాయకత్వం.. మూడు విభిన్న రంగాలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్న మోహన్ నాయక్ ప్రస్థానం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆయన విజయగాథ చాటి చెబుతోంది.

పల్లె బిడ్డ.. డాక్టర్‌గా ఎదిగిన వేళ

సాధారణ పల్లెటూరి నేపథ్యం నుంచి మొదలైన అడుగులు..

ప్రజాసేవలో సర్పంచ్‌గా.. రాజకీయాల్లో మండల అధ్యక్షుడిగా..

విద్యారంగంలో పరిశోధకుడిగా..

గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకునే స్థాయికి చేరడం



గిరిజన మోహన్ నాయక్ విజయ ప్రస్థానానికి నిదర్శనం.

చిన్న శంకరంపేట మండలానికి గర్వకారణంగా నిలిచిన ఈ ఘనత. గ్రామీణ యువతలో కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలకు స్ఫూర్తినిస్తోంది.సర్పంచ్‌గా ప్రజాసేవ.. కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నాయకత్వం.. ఇప్పుడు డాక్టరేట్‌తో మరో ఘనత

చిన్న శంకరంపేట:పల్లె నుంచి పట్నం.. పట్నం నుంచి ఉస్మానియా విశ్వవిద్యాలయం.. ప్రజాసేవ నుంచి డాక్టరేట్ వరకు గిరిజన మోహన్ నాయక్ సాగించిన విజయ ప్రస్థానం ప్రత్యేకంగా నిలిచింది. సాధారణ గ్రామీణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ఆయన పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసించి పీహెచ్‌డీ సాధించడమే కాకుండా.. సర్పంచ్‌గా ప్రజలకు సేవలందించి.. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా రాజకీయ బాధ్యతలు నిర్వర్తిస్తూ బహుముఖ ప్రతిభను చాటుకున్నారు. తాజాగా ఉస్మానియా యూనివర్సిటీ 85వ కాన్వొకేషన్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సలర్ శ్రీ శివ్ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టా అందుకోవడం ఆయన ప్రస్థానంలో ప్రతిష్ఠాత్మక మైలురాయిగా నిలిచింది.

గ్రామీణ నేపథ్యం నుంచి.. ఉన్నత విద్య శిఖరాలకు

పల్లెటూరి వాతావరణంలో ప్రారంభమైన మోహన్ నాయక్ విద్యా ప్రస్థానం.. ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ ఉస్మానియా యూనివర్సిటీ వరకు చేరింది. ఉన్నత విద్యపై ఉన్న ఆసక్తి, పరిశోధనపై ఉన్న పట్టుదలతో ఆయన డాక్టరేట్ సాధించారు. అవకాశాలు పరిమితమైనా.. లక్ష్యం పెద్దదైతే విజయాన్ని సాధించవచ్చని ఆయన ప్రయాణం చాటి చెబుతోంది. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన వ్యక్తి ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ సాధించడం స్థానికంగా హర్షం వ్యక్తమయ్యేలా చేసింది.



సర్పంచ్‌గా.. ప్రజల మధ్యలో

చదువుతో పాటు ప్రజలతో మమేకమైన మోహన్ నాయక్ ప్రజా జీవితంలోకి అడుగుపెట్టారు. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టి గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేశారు.ప్రజలకు అందుబాటులో ఉండటం.. గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం.. అభివృద్ధి అంశాలపై దృష్టి సారించడం ద్వారా ప్రజాప్రతినిధిగా తనదైన గుర్తింపు తెచ్చుకున్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా కీలక బాధ్యతలు

ప్రజా జీవితంలో చురుకైన పాత్ర పోషించిన మోహన్ నాయక్‌కు కాంగ్రెస్ పార్టీ చిన్న శంకరంపేట మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించింది.

మండల స్థాయిలో పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేస్తూ నాయకులు, కార్యకర్తలను కలుపుకుని ముందుకు సాగుతున్నారు. రాజకీయ బాధ్యతలు, ప్రజాసేవతో పాటు విద్యా రంగంలో పరిశోధన కొనసాగించడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది.

గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ మోహన్ నాయక్ విద్యా ప్రస్థానానికి తాజాగా ప్రతిష్ఠాత్మక గుర్తింపు లభించింది. ఉస్మానియా యూనివర్సిటీ 85వ కాన్వొకేషన్‌లో గవర్నర్ చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు.తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఉస్మానియా యూనివర్సిటీ ఛాన్సలర్ శ్రీ శివ్ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకోవడం ఆయనకు అరుదైన గౌరవంగా నిలిచింది.ఈ కార్యక్రమానికి భారత్ బయోటెక్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ కృష్ణ ఎం. ఎల్లా చీఫ్ గెస్ట్‌గా హాజరయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎం. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులతో ఆశా ఉద్యమాన్ని ఆపలేరు



**చిన్నంబావి, ప్రజావాణి సెప్టెంబరు 8:**ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 'చలో హైదరాబాద్' కార్యక్రమానికి వెళ్తున్న ఆశా కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని సీఐటీయు సీనియర్ నాయకుడు ఆశన్న ఖండించారు. వీపనగండ్ల పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి అరెస్టయిన ఆశా కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. అరెస్టులతో ఉద్యమాలను అణచలేరని, వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆశా వర్కర్లకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్‌సీడీ ఆన్‌లైన్, ఏఎన్‌సీ, పీఎన్‌సీ తదితర టార్గెట్లను రద్దు చేయాలని కోరారు. అర్హత ఉన్న సీనియర్ ఆశా వర్కర్లకు ఏఎన్ఎం, జీఎన్ఎం పోస్టుల్లో అవకాశం కల్పించాలని అన్నారు.చిన్నంబావి మండలంలో లక్ష్మీదేవి, యశోదాభాయి, రామచంద్రమ్మ, పుష్ప, వేణమ్మ, లక్ష్మి, భాగ్యమ్మలను అరెస్టు చేశారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అరెస్టయిన ఆశా వర్కర్లను వెంటనే విడుదల చేయాలని, డిమాండ్లు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# కేసీఆర్ మరణాన్ని కోరుతూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



**ప్రజావాణి శాయంపేట** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మరణాన్ని కోరుతూ షాద్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే కె. శంకరయ్య చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ పార్టీ శాయంపేట మండల నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ వ్యాఖ్యలు అత్యంత బాధ్యతారహితమైనవని, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. రాజకీయ భేదాలు ఉన్నప్పటికీ వ్యక్తిగతంగా ఒక ప్రజా నాయకుడి మరణాన్ని కోరడం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు.ఈ నేపథ్యంలో కె. శంకరయ్య చేసిన వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శాయంపేట పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఫిర్యాదు చేశారు. సంబంధిత వ్యాఖ్యలను పరిశీలించి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. రాజకీయాల్లోహుందాతనం, సంస్కారం పాటించాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు.ప్రజాస్వామ్యంలో రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలి.. కానీ ఒక ప్రజా నాయకుడి మరణాన్ని కోరడం వంటి వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు" అని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శాయంపేట మండల నాయకులు గాదె రాజేందర్, మారపెల్లి నందం, మారపెల్లి మోహన్, గడిపె విజయ్, పసుల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి లీడర్షిప్ కాంక్లేవ్ లో పాల్గొన్న మంత్రి సవిత



**అనంత పురం సెప్టెంబర్ 08 ప్రజా వాణి** మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న తెలుగుదేశం లీడర్ షిప్ కాంక్లేవ్ కార్యక్రమంలో రెండోరోజైన మంగళవారం సీఎం చంద్రబాబు, పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ నారా లోకేశ్ తో పాటు పాల్గొన్న రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్.సవిత, ఇతర రాష్ట్ర మంత్రులు, కేంద్రమంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పొలిట్ బ్యూరో సభ్యులు, టీడీపీ నాయకులు... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశా నిర్దేశం చేసిన సీఎం చంద్రబాబు... భోజన విరామ సమయంలో తెలుగుదేశం పార్టీ టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్, ఇతర రాష్ట్ర మంత్రులు, కేంద్రమంత్రులతో కలిసి మంత్రి సవిత ఉత్సహంగా సందడి చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల దగా పాలనపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

**● 6 గ్యారంటీలు, 13 డిక్లరేషన్ లు, 42 0 హామీలను తక్షణమే అమలు చేయాలని శాయంపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్**

**ప్రజావాణి శాయంపేట** భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాజీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశానుసారం...100 రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజులు పూర్తి అయినా ఇప్పటి దాకా ఒక్క హామీ పూర్తిగా అమలు చేయలేదు. ఇందులో ప్రధానంగా:కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను అమలు చేయాలి.మహిళలకు హామీ ఇచ్చిన ? 2500/- ఆర్థిక సహాయాన్ని అమలు చేయాలి.గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలి.రైతులకు సాగునీరు, ఉచిత విద్యుత్ మరియు అవసరమైన ఎరువులు యాప్ తొలగించి సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలి.ఆడబిడ్డలకి మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, తులం బంగారం, స్కూటీ అందించాలి.ఆడబిడ్డలకు రక్షణ కల్పించాలి.రైతన్నలందరికీ ప్రతి పంటకు రైతు భరోసా, రైతు బీమా, యాప్ తొలగించి కొరత లేకుండా ఎరువుల పంపిణీ, పంటలకు బోనస్, 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ రైతు కూలీలకు సంవత్సరానికి



రూ.12,000 సహాయం.ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు.అర్హులైన నిరుద్యోగ యువతకు, నిరుద్యోగ భృతి, ఉద్యోగం, జాబ్ క్యాలెండర్ అమలు.విద్యార్థులకు విద్యా భరోసా, పెండింగ్ ఫీజు బకాయిల చెల్లింపు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులకు పెంచిన 4 వేల పింఛన్.దివ్యాంగులకు 6000/-పింఛన్.ఆటో అన్నలకి ఏడాదికి 12,000 రూపాయలు అందించాలి.బిసి,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ, విద్యార్థి, యువజన, రైతు వంటి వర్గాలకు ఇచ్చిన అన్ని డిక్లరేషన్ల హామీలు, గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి.అంబేద్కర్ కలలు కన్న సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ప్రతి ఒక్కరికీ అందేలా ప్రభుత్వాలు పనిచేయాలి. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా



ఇచ్చిన హామీలను విస్మరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అందువల్ల తెలంగాణ ప్రజల తరఫున కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేసి, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, కార్మికులు, పేదలు మరియు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో దాసి శ్రావణ్ కుమార్, మేకల వెంకటేశ్వర్లు, చెన్నబోయిన అజయ్ కుమార్, మారపల్లి నందం, సవాసి రమేష్, కలువాల నరేందర్, నర్ర రాజు, దైనంపల్లి కరుణ్ బాబు, కొమ్ముల శివ, విద్యాసాగర్, రంగు మహేందర్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మర్రిపాడు పాఠశాలలో మర్గుదొడ్ల నిర్మాణానికి భూమిపూజ.

**● ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశాలతో అభివృద్ధి పనులకు శ్రీకారం.**





**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలోని పలాస నియోజకవర్గం వర్గము వజ్రపుకొత్తూరు మండలం గరుడబద్ర పంచాయతీ పరిధిలోని మర్రిపాడు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మర్గుదొడ్ల నిర్మాణ పనులకు నేడు భూమిపూజ నిర్వహించారు. ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశాల మేరకు మంజూరైన మర్గుదొడ్ల నిర్మాణ పనులను పంచాయతీ పెద్దల సమక్షంలో ప్రారంభించారు.పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో భాగంగా మర్గుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో గ్రామస్థులు, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు ఈ నిర్మాణాలు ఎంతగానో ఉపయోగపడతాయని వారు తెలిపారు.ఎమ్మెల్యే గౌతు శిరీష గ్రామీణ ప్రాంతాల్లో విద్య, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారని పంచాయతీ పెద్దలు పేర్కొన్నారు. మంజూరైన పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగంగా పూర్తి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ అధ్యక్షుడు కోనారి గణపతి, పిఎసియస్ డైరెక్టర్ రాపాక శాంతమూర్తి,మాజీ అధ్యక్షుడు మురిపింటి నారాయణ, కె. మోహనరావు, కె. వల్లభరావు, యస్ భీమా రావు,కె. గణపతి తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు 9 గంటల కరెంటు ఎక్కడ?

- రాప్తాడు నియోజకవర్గంలో 3 గంటలకు మించి సరఫరా చేయడం లేదు
- ఈ 3 గంటల సరఫరాతో పంటలు ఎలా కాపాడాలి?
- రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి
- రైతుల పంటలను కాపాడేందుకు కనీసం 7 గంటల నిరంతర విద్యుత్ ఇవ్వాలి
- రాప్తాడు మండలం హంపాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట రైతులతో కలిసి ధర్నా

**అనంత పురం బ్యూరో సెప్టెంబర్ 08** నేటి శుభోదయ విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది.. సరఫరా ఎందుకు పెరగడం లేదు? జూలై 15న విద్యుత్ డిమాండ్ 285 మిలియన్ యూనిట్లు.. రోజువారీ సగటు 269 మిలియన్ యూనిట్లుగా ఉంది. డిమాండ్‌కు తగ్గట్టు విద్యుత్ సరఫరా పెంచడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్వహణకు నిధులు కేటాయించకపోవడంతో ఉత్పత్తి తగ్గుతోంది.విద్యుత్ కొరతతో




రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ సీజన్‌లో రైతులకు 9 గంటల విద్యుత్ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. రాప్తాడు నియోజకవర్గంలో 9 గంటలకు బదులు కేవలం 3 గంటలే కరెంటు ఇస్తున్నారు. కనీసం 7 గంటలైనా తగ్గకుండా విద్యుత్ సరఫరా చేయాలి.విద్యుత్ ఉత్పత్తి చేసుకోలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉంది. విద్యుత్ కొనుగోలు చేసేందుకు కూడా డబ్బులు లేవని ప్రభుత్వ పెద్దలే చెబుతున్నారు.రైతుల పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో విద్యుత్ సరఫరానే చెబుతోంది రైతులను ప్రభుత్వం చులకనగా చూస్తోంది. అమరావతి నిర్మాణానికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నారు. దీని వెనుక పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతోంది. మరి రైతు కష్టాలపై ఎందుకు



స్పందించడం లేదు?. రైతు భరోసా కింద ఏటా రూ.20 వేలు ఇస్తామని చెప్పి.. బకాయిలు ఎందుకు చెల్లించడం లేదు?. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వాటాగా రావాల్సిన రూ.14 వేల సాయం కూడా రైతులకు ఇంకా పూర్తిగా అందలేదు. ఈ ఏడాదికి సంబంధించి కూడా రూ.9 వేల వరకు పెండింగ్‌లో ఉంది.ఎల్‌నినో వంటి ప్రతికూల పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాల్సింది పోయి రాజకీయాలతో కాలయాపన చేస్తున్నారు. పనికిమాలిన అంశాలతో ప్రజల దృష్టిని మళ్లించే రాజకీయాలు మానుకోవాలి.ఇప్పటికే వేలాది ఎకరాల్లో పంటలు సాగు చేశారు.. కరెంటు కోతలతో పంటలు ఎండిపోతే రైతుల పరిస్థితి ఏంటి? జిల్లా విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా పెంచాలి.

# ఏపీ జెఎసి ఆధ్వర్యంలో బ్లాక్ మాస్క్ ప్రొటెస్ట్





**అనంత పురం సెప్టెంబర్ 08** నేటి శుభోదయ ఏపీ జెఎసి, మెడికల్ అండ్ హెల్త్, ఆధ్వర్యంలో ఈరోజు 30 రోజుల కార్యచరణలో భాగంగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ లో బ్లాక్ మాస్క్ ప్రొటెస్ట్ కార్యక్రమాన్ని స్టాఫ్ నర్స్ పారామెడికల్ స్టాఫ్ అందరు కలిసి నిర్వహించారు.. ఈ సందర్భంగా ఏపీజిసియన్ డిస్టిక్ ప్రెసిడెంట్ శ్రీదేవి మాట్లాడుతూ, గవర్నమెంట్ మాకు ఇచ్చిన 30 రోజుల గడువులో మాకు గవర్నమెంట్ న్యాయం చేస్తుందని 16 సంవత్సరాల మా కలను నెరవేరేలా ఈ గవర్నమెంట్ చేస్తుందని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నామని మా నమ్మకాన్ని ఈ గవర్నమెంట్ వోమ్ము చేయదని ఆశిస్తున్నామని చెప్పారు.. ఏపీ జేఏసీ కన్వీనర్ లావణ్య మాట్లాడుతూ, కరోనా వంటి సమయంలో ప్రాణాలకు తెగించి పోరాడేమని చెప్పారు. ఎపిజిసిసి ఎన్ని సభ్యురాలు అనిత మాట్లాడుతూ, ప్రజలకు ఎంతో సేవ చేస్తున్న మాకు న్యాయం జరిగేలాగా గవర్నమెంట్ చూడాలని మాకు న్యాయం చేయాలని మాట్లాడారు .ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ శరత్, ఏపీ జి సి ఎన్ ఏ వైస్ ప్రెసిడెంట్ ఎర్రిస్వామి, కెఫా సునీత, మెడికల్ అండ్ స్టాఫ్ నర్స్ పాల్గొన్నారు.

## ఇండియాతో చారిత్రాత్మక పోరుకు
# జపాన్ జట్టు ప్రకటన



ప్రస్తుత టీ20 ప్రపంచ ఛాంపియన్, ఐసీసీ నంబర్ వన్ ర్యాంకర్ అయిన టీమ్ ఇండియాతో సెప్టెంబర్ 22న టోచిగిలోని సానో ఇంటర్నేషనల్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే చారిత్రాత్మక టీ20 సమరానికి జపాన్ క్రికెట్ బోర్డు.. తమ జట్టును అధికారికంగా అనౌన్స్ చేసింది. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) నివేదిక ప్రకారం, ఈ మ్యాచ్ ముగిసిన రెండు రోజులకే నగోయాలో ఆరంభమయ్యే స్వదేశీ ఆసియా క్రీడల కోసం ఎంపిక చేసిన స్క్వాడ్‌నే ఈ మ్యాచ్ బరిలోకి దింపుతున్నారు. జపాన్ తరఫున అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడు కెండల్ కడోవాకి-ఫ్లెమింగ్ ఈ జట్టు పగ్గాలు చేపట్టనున్నాడు. అతడితో పాటు 50కి పైగా టీ20 మ్యాచ్‌లు ఆడిన అనుభవజ్ఞులైన ఇబ్రహీం తకాహాషి, డెక్లాన్ సుజుకి-మెక్‌కాంబ్ జట్టులో కీలకం కానున్నారు. ఆసియా క్రీడల నిబంధనలను దృష్టిలో ఉంచుకుని ఈ జట్టును సెలెక్ట్ చేయడంతో, ఐసీసీ అర్హత ఉన్నప్పటికీ గేమ్స్ నిబంధనల పరిధిలోకి రాని కొంతమంది ఆటగాళ్లను తప్పించాల్సి వచ్చిందని తెలుస్తోంది. ఈ పరిణామం దేశవాళీ క్రికెట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచిన యువ స్పిన్ ఆల్‌రౌండర్ జేక్ కుసుడ-నైర్న్‌కు మార్గం సుగమం చేసింది. 2013లో మొదటిసారి జపాన్‌కు ప్రాతినిధ్యం వహించిన సీనియర్ ఆటగాడు సుయోషి తకాడా మళ్లీ జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. స్కూల్ క్రికెట్ బుకాట్సు ప్రోగ్రామ్‌ల ద్వారా వెలుగులోకి వచ్చిన వతారు మియాచి, మకోటో తానియామాలు ఈ లైనప్‌లో చోటు దక్కించుకున్నారు. ఆస్ట్రేలియా దిగ్గజం షేన్ వార్న్ బౌలింగ్ వీడియోలు చూస్తూ లెగ్ స్పిన్ నేర్చుకున్న తానియామా, తన ఆరాధ్య క్రికెటర్ జెర్సీ నంబర్ 23 ధరించి ఆడనున్నారు. ఈ అరుదైన మ్యాచ్ భారత్, జపాన్ దేశాల ద్వైపాక్షిక సంబంధాల 75 సంవత్సరాల వేడుకల్లో భాగంగా 'స్పోర్ట్ 75' పేరుతో నిర్వహిస్తున్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, జపాన్ ప్రధాని సనాయ్ తకైచిల మధ్య కుదిరిన ఒప్పందం మేరకు ఇరు దేశాల ప్రజల మధ్య క్రీడా సంబంధాలను విస్తరించడానికి ఈ వేదిక ఉపయోగపడనుంది. భారత్‌తో పోరుకు ముందు జపాన్ సెప్టెంబర్ 19, 20 తేదీల్లో హాంకాంగ్‌తో రెండు టీ20లలో అమీతుమీ తేల్చుకోనుంది. ఆ తర్వాత ఆసియా క్రీడల్లో భాగంగా సెప్టెంబర్ 24న అఫ్గానిస్తాన్, 26న నేపాల్‌తో తలపడనుంది. మరోవైపు టీమ్ ఇండియా ఈ చారిత్రక పోరు కోసం శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, శివం దూబే, తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, వైభవ్ సూర్యవంశీలతో కూడిన దుర్భేధ్యమైన జట్టును ప్రకటించింది.

## రూమర్లకు చెక్ పెట్టిన
# రాహుల్..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2027 మినీ వేలానికి ముందు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ భవితవ్యంపై నెలకొన్న ఎండ్ కార్డు పడింది. గత 2026 సీజన్ ముగిసిన నాటి నుంచి ఫ్రాంచైజీల మధ్య ఆటగాళ్ల ట్రేడింగ్ గురించి పలు రకాల ప్రచారాలు జరిగాయి. ఇప్పటికే రిషభ్ పంత్ తిరిగి ఢిల్లీ క్యాపిటల్స్ గూటికి చేరగా, స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ లక్నో సూపర్ జెయింట్స్ జట్టులోకి వెళ్లే భారీ ట్రేడ్ అధికారికంగా స్పష్టమైంది. ఈ పరిణామాల నేపథ్యంలో రాహుల్ కూడా వేరే ఫ్రాంచైజీలోకి వెళ్తాడనే ఊహాగానాలు జోరందుకున్నాయి. అయితే రాబోయే సీజన్‌లో తాను ఢిల్లీ క్యాపిటల్స్ తరఫునే బరిలోకి దిగుతానని రాహుల్ స్వయంగా తేల్చిచెప్పాడు. ఢిల్లీ క్యాపిటల్స్ సహ యజమాని పార్థ్ జిందాల్ సోషల్ మీడియా వేదికగా రాహుల్‌ను ప్రశంసిస్తూ పెట్టిన పోస్ట్‌తో ఈ చర్చలకు తెరపడింది. రాహుల్‌ను అత్యుత్తమ క్లచ్ ప్లేయర్‌గా అభివర్ణించిన జిందాల్, ఫ్రాంచైజీతో ఇంకా సాధించాల్సింది చాలా ఉందని రాసుకొచ్చాడు. "కేఎల్ రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు నిజమైన ఆస్తి. జట్టు ప్రయోజనాలను ఎల్లప్పుడూ ముందుంచే వ్యక్తి. రాబోయే సీజన్‌లో ఢిల్లీని గర్వపడేలా చేయడానికి కలిసి శ్రమిస్తాం" అని జిందాల్ పేర్కొన్నాడు. దీనికి రాహుల్ స్పందిస్తూ "థ్యాంక్స్, వచ్చే సీజన్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా" అని బదులిచ్చాడు. దీంతో అతడు ఢిల్లీ క్యాపిటల్స్ జెర్సీలోనే కొనసాగుతాడన్న విషయం అధికారికంగా రూఢీ అయింది. 2025 సీజన్‌లో రూ. 14 కోట్లకు ఢిల్లీలో చేరిన రాహుల్, తొలి ఏడాది 539 రన్స్, 2026 సీజన్‌లో 593 రన్స్ చేసి అద్భుత ఫామ్ కనబరిచాడు. మరోవైపు ముంబై ఇండియన్స్ స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ట్రేడింగ్ వ్యవహారంలో కీలక మలుపు తిరిగింది. సరైన డీల్ కుదరకపోవడంతో హార్దిక్ మరో ఏడాది పాటు ముంబై ఇండియన్స్ జట్టులోనే కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే 2027 సీజన్ కోసం జట్టు నాయకత్వంలో మార్పులు జరగనున్నాయని, కొత్త కెప్టెన్ ఎంపిక ప్రక్రియలో మాజీ సారథి రోహిత్ శర్మ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాడని తెలుస్తోంది. కెప్టెన్సీ కోల్పోయి నప్పటికీ హార్దిక్ జట్టులో ఒక ఆటగాడిగా కొనసాగే అవకాశాలను ఫ్రాంచైజీ పరిశీలిస్తోంది. ఫ్రాంచైజీలు తమ కోర్ గ్రూప్‌ను పటిష్టం చేసుకునే క్రమంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయి. రిషభ్ పంత్ రీఎంట్రీ, రాహుల్ కొనసాగింపుతో ఢిల్లీ క్యాపిటల్స్ మరింత బలంగా మారగా, మిగిలిన జట్లు సైతం సమతుల్యత కోసం ట్రేడింగ్ మార్గాలను అన్వేషిస్తున్నాయి.



# భారత్‌ను చూసి నేర్చుకోండి



### ఆ దేశ మాజీ టెస్టు కెప్టెన్ మిస్బా ఉల్ హక్ సూచన

పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అనుసరిస్తున్న తప్పుడు విధానాలపై ఆ దేశ మాజీ టెస్టు కెప్టెన్ మిస్బా ఉల్ హక్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న జట్టు నుంచి ఏడుమంది ప్లేయర్లు, ఇద్దరు కోచ్‌లను ఆకస్మికంగా స్వదేశానికి రప్పించాలన్న బోర్డు నిర్ణయాన్ని తప్పుపట్టారు. ఈ అనూహ్య పరిణామాల నేపథ్యంలోనే ఆయన సెలెక్టర్ పదవికి సైతం రాజీనామా చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. సెలెక్షన్ కమిటీ సభ్యులందరికీ పీసీబీ షోకాజ్ నోటీసులు జారీ చేయడంపై మిస్బా తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రతికూల పరిస్థితులలో కూడా హెడ్ కోచ్ సర్ఫరాజ్ అహ్మద్, బౌలింగ్ కోచ్ ఉమర్ గుల్‌ను బాధ్యతల నుంచి తప్పించడం సరికాదని అన్నారు. ఓటమి ఎదురైన ప్రతిసారీ వ్యవస్థలో లోపాలను సరిదిద్దకుండా తాత్కాలిక మార్పులకే బోర్డు ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. విదేశాల నుంచి వచ్చే కోచ్‌లకు బోర్డు అపరిమితమైన అధికారాలను ఇస్తోందని, ఒకవేళ జట్టు విఫలమైనా వారిపై ఎలాంటి బాధ్యతను మోపట్లేదని మండిపడ్డారు. అదే సమయంలో సొంత కోచ్‌లకు మాత్రం కనీస మద్దతు ఇవ్వట్లేదని, ప్రతి చిన్న దానికి వారిని బోనులో నిలబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను విదేశీ కోచ్‌ల నియామకాన్ని తప్పుబట్టట్లేదని, విదేశీ కోచ్‌ల పట్ల కొంత సాఫ్ట్ కార్నర్ ఉంటోందని వ్యాఖ్యానించారు. అదే స్థానిక కోచ్‌ల విషయానికి వస్తే ప్రతి ఒక్కరూ వారిని విమర్శించడమే పనిగా పెట్టుకుంటారని చెప్పారు. ఈ సందర్భంగా భారత క్రికెట్ బోర్డు అనుసరిస్తోన్న విధానాలను మిస్బా ఉదహరించారు. భారత జట్టు ప్రస్తుతం ప్రపంచ క్రికెట్‌లో అగ్రస్థానంలో కొనసాగడం వెనుక దశాబ్దాల కఠోర శ్రమ ఉందని అన్నారు. 1990ల నుంచి భారత్ తమ క్రికెట్ నిర్మాణంపై దృష్టి పెడుతూ వచ్చిందని, దాని ఫలితాల వల్లే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి గొప్ప ఆటగాళ్లు పుట్టుకొచ్చారని గుర్తుచేశారు. పాకిస్తాన్ క్రికెట్‌లో ప్రస్తుతం యువ ఆటగాళ్లకు టెస్ట్ క్రికెట్ ఆడే అవకాశం చాలా తక్కువగా లభిస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నేటి తరం ఆటగాళ్లు ఎక్కువగా పరిమిత ఓవర్ల క్రికెట్‌కే ప్రాధాన్యత ఇస్తోన్నారని, దీనివల్ల టెస్ట్ ఫార్మట్ లో రాణించే నైపుణ్యాలు కొరవడుతున్నాయని విశ్లేషించారు. ఒత్తిడిని తట్టుకోలేకపోవడానికి ఫస్ట్ క్లాస్ క్రికెట్ ఆడకపోవడమే కారణమని చెప్పారు. పాకిస్తాన్ క్రికెట్ పూర్వవైభవాన్ని సంతరించుకోవాలంటే పీసీబీ తన విధానాలను మార్చుకోవాల్సి ఉంటుందని మిస్బా సూచించారు. ఆకస్మిక మార్పులతో ఆటగాళ్లలో భయాందోళనలు పెరుగుతాయే ఒరిగేదేమీ ఉండదని, యువ ఆటగాళ్లకు ఎక్కువ టెస్టు మ్యాచ్‌లు ఆడేలా ప్రోత్సహించాలని చెప్పారు.

# 27న పింక్ పవర్ రన్



### • పాల్గొననున్న 20 వేల మంది రన్నర్లు

**హైదరాబాద్ :** ఈ నెల 27న హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో జరుగనుందని నిర్వాహకులు ఎంఈఐఎల్ డైరెక్టర్ సుధా రెడ్డి వెల్లడించారు. ఎంఈఐఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పింక్ పవర్ రన్ మూడో ఎడిషన్‌లో సుమారు 20 వేల మంది రన్నర్లు పోటీపడతారని, రూ.75 లక్షల భారీ నగదు బహుమతి అందించనున్నారు. పింక్ పవర్ రన్‌లో తొలిసారి హాఫ్ మారథాన్ (21.097 కిమీ) నిర్వహించనున్నారు. 10కె, 5కె, 3కె ఈవెంట్లు సైతం ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో 2025 మిస్ వరల్డ్ ఒపల్ సుచతా చువాంత్, రొమ్ము క్యాన్సర్ సర్జన్ డాక్టర్ ప్రజ్ఞ చిగురుపాటితో కలిసి సుధా రెడ్డి పింక్ పవర్ రన్ జెర్సీ, మెడల్స్ ఆవిష్కరించారు.

# పట్టుబిగించిన ఈస్ట్ జోన్..

దులీప్ ట్రోఫీ 2026 ఫైనల్లో ఇషాన్ కిషన్ సారథ్యంలోని ఈస్ట్ జోన్ పట్టుబిగించింది. ముందుగా బ్యాటింగ్‌లో సత్తా చాటి కొండంత స్కోర్ చేసిన ఈస్ట్ జోన్.. ఆ తర్వాత బౌలింగ్‌తో సౌత్ జోన్ పని పట్టింది. దాంతో చెన్నై వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఈస్ట్ జోన్ విజయం దిశగా దూసుకెళ్తోంది. ఈస్ట్ జోన్ బౌలర్లు మహమ్మద్ షమీ(2/17), ముఖేష్ కుమార్(2/36) నిప్పులు చెరగడంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి సౌత్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 80 ఓవర్లలో 6 వికెట్లకు 242 పరుగులే చేసింది. క్రీజులో తిలక్ వర్మ(133 బంతుల్లో 5 ఫోర్లతో 56 బ్యాటింగ్), సీవీ మిలింద్(2 బ్యాటింగ్) ఉన్నారు. ఈస్ట్ జోన్ బౌలర్లలో షమీ, ముఖేష్ కుమార్‌తో పాటు ఖురైషి, శిఖర్ మోహన్ తలో వికెట్ తీసారు. సౌత్ జోన్ ఇంకా 466 పరుగుల వెనుకంజలో ఉంది. ఈస్ట్ జోన్ నిర్దేశించిన 708 పరుగుల భారీ స్కోర్‌ను అధిగమించేందుకు మూడో రోజు తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌత్ జోన్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు.



బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై సౌత్ జోన్ బ్యాటర్లు తీవ్రంగా నిరాశపర్చారు. ఓపెనర్ రికీ భుయ్(1) ఆరంభంలోనే వెనుదిరగ్గా.. నారయణ్ జగదీషన్, దేవదత్ పడిక్కల్ ఆచితూచి ఆడారు. హాఫ్ సెంచరీ దిశగా సాగిన నారయణ్ జగదీషన్(32)ను శిఖర్ మోహన్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. మరోవైపు షేక్ రషీద్‌తో కలిసి పడిక్కల్ 65 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దాంతో సౌత్ జోన్ 115/2 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్ ఆరంభంలోనే షేక్ రషీద్(27)ను మహమ్మద్ షమీ వికెట్ల ముందు బోల్తా కొట్టించగా.. సెంచరీ దిశగా సాగిన పడిక్కల్‌ను ముఖేష్ కుమార్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో 3 పరుగుల వ్యవధిలోనే సౌత్ జోన్ రెండు వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో తిలక్ వర్మ, రవిచంద్రన్ స్మరణ్ ఆచితూచి ఆడే ప్రయత్నం చేశారు. క్రీజులో సెట్ అయిన ఈ జోడీని షమీ విడదీసాడు. రవిచంద్రన్(23) కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. అనంతరం శ్రేయస్ గోపాల్ క్రీజులోకి రాగా.. తిలక్ వర్మ ఆచితూచి ఆడటంతో సౌత్ జోన్ 176/5 టీ బ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లో సమయోచితంగా బ్యాటింగ్ చేసిన ఈ జోడీ ఇన్నింగ్స్ నిలబెట్టే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో తిలక్ వర్మ 123 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆచితూచి ఆడిన శ్రేయస్ గోపాల్‌ను ఖురైషి ఔట్ చేసి ఆరో వికెట్‌కు నమోదైన 66 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. చామ మిలింద్‌తో కలిసి తిలక్ వర్మ ఒంటరి పోరాటం చేశాడు. అసలు సిసలు టెస్ట్ బ్యాటింగ్‌తో ఈస్ట్ జోన్ బౌలర్ల సహనాన్ని పరీక్షించాడు. మరో వికెట్ పోకుండా మూడో రోజు ఆటను ముగించాడు.



# చిరు కూతురు 'అమ్ములు'గా అనశ్వర..

## 'కాకా' నుంచి ఫస్ట్ లుక్ విడుదల

మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న భారీ చిత్రం 'కాకా' నుంచి కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో చిరంజీవి కూతురిగా నటిస్తున్న మలయాళ నటి అనశ్వర రాజన్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. నేడు ఆమె పుట్టినరోజు సందర్భంగా 'అమ్ములు' పాత్రను పరిచయం చేస్తూ ఈ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.విడుదలైన పోస్టర్‌లో అనశ్వర రాజన్ మెడికల్ కాలేజీ విద్యార్థినిగా అమాయకమైన లుక్‌లో ఆకట్టుకుంటున్నారు. ఆమె నవ్వుతూ కనిపిస్తుండగా, వెనుక రక్షణ కవచంలా మెగాస్టార్ చిరంజీవి నీడ కనిపిస్తోంది. ఈ పోస్టర్ కూతురి జీవితంలో తండ్రి ప్రాముఖ్యతను, వారి మధ్య ఉండే బలమైన అనుబంధాన్ని తెలియజేసేలా ఉంది. సినిమాలో ఆమె పాత్ర కథాగమనంలో చాలా కీలకమని చిత్ర యూనిట్ పేర్కొంది.తన సహజ నటనతో మలయాళంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న అనశ్వర రాజన్, 'ఛాంపియన్' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఇప్పుడు ఏకంగా మెగాస్టార్ సినిమాలో అత్యంత ముఖ్యమైన పాత్రను దక్కించుకోవడం ఆమె కెరీర్‌కు పెద్ద ప్లస్ కానుంది.

బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో కీలక సన్నివేశాల చిత్రీకరణ వేగంగా జరుగుతోంది. తండ్రీకూతుళ్ల భావోద్వేగాలతో పాటు మాస్ యాక్షన్ అంశాలతో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2027 జనవరి 13న సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు

# చరిత్రలో తొలిసారి..

## ఢిల్లీ దాటుతున్న జాతీయ చలనచిత్ర అవార్డుల వేడుక




జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం విషయంలో దశాబ్దాలుగా పాటిస్తున్న సంప్రదాయానికి ఈ ఏడాది తెరపడనుంది. చరిత్రలో తొలిసారిగా ఈ ప్రతిష్ఠాత్మక వేడుకను దేశ రాజధాని ఢిల్లీ నుంచి తరలిస్తున్నారు. 72వ జాతీయ చలనచిత్ర అవార్డుల కార్యక్రమాన్ని గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. స్టాట్యూ ఆఫ్ యూనిటీ ఉన్న ప్రదేశం ఇదే కావడం గమనార్హం.

ఈ నెలలో గుజరాత్ పర్యటనకు వెళ్లనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, అక్కడే అవార్డులను ప్రదానం చేస్తారని తెలుస్తోంది. పర్యటనలో భాగంగా ఆమె ఏక్తా నగర్‌కు వెళ్లి విజేతలకు పురస్కారాలు అందజేయనున్నట్టు సమాచారం. సాధారణంగా ఏటా ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుంది. అయితే, ఈసారి అందుకు భిన్నంగా వేదికను మార్చడం ప్రాధాన్యం సంతరించుకుంది.

2024 సంవత్సరానికి గాను 72వ జాతీయ చలనచిత్ర అవార్డులను జులై నెలలో ఢిల్లీలో ప్రకటించారు. 'ఆర్టికల్ 370' ఉత్తమ చిత్రంగా నిలవగా, యామీ గౌతమ్ ఉత్తమ నటి అవార్డును గెలుచుకుంది. మలయాళ అగ్రనటుడు మమ్ముట్టి, బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ ఉత్తమ నటుడి అవార్డును పంచుకున్నారు. కాగా, 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ – ఏక్తా కా ప్రతీక్' అనే చిత్రానికి గాను దర్శకుడు ఆనంద్ ఎల్. రాయ్ నాన్-ఫీచర్ విభాగంలో ఉత్తమ దర్శకత్వ పురస్కారం అందుకోవడం విశేషం.



# చీరకట్టులో ఆకట్టుకుంటున్న ఆషికా రంగనాథ్..

కన్నడ నటిగా పాపులారిటీ అందుకున్న ఆషికా రంగనాథ్ తొలిసారి కళ్యాణ్ రామ్ కథానాయకుడిగా వచ్చిన అమీగోస్ అనే చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించింది. సినిమా డిజాస్టర్ గా నిలిచినా అందరి దృష్టి అమ్మడి పైనే. తన నటనతో, అందంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె.. మళ్లీ 2026లో భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే సినిమాలో నటించింది . ఈ సినిమా కూడా పెద్దగా ప్రేక్షకులను ఆకట్టుకోలేదు. ప్రస్తుతం వశిష్ట మల్లిడి దర్శకత్వంలో విశ్వంభర అనే సినిమా చేస్తోంది. కానీ ఈ సినిమా విడుదలకు నోచుకోలేదు. దీంతో రూట్ మార్చిన ఈమె.. తమిళంలో తాజాగా నటిస్తున్న చిత్రం సర్దార్ 2 . సెప్టెంబర్ 10వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో అటు ప్రమోషనల్ కార్యక్రమాలతో పాటు ఇటు సోషల్ మీడియా వేదికగా సందడి చేస్తూ అలరిస్తోంది. ఈ మేరకు తాజాగా చీరకట్టులో ఆడియన్స్ ను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది ఆషికా రంగనాథ్. బ్లాక్ అండ్ వైట్ జీబ్రా కలర్స్ తో డిజైన్ చేసిన జార్జెట్ చీర కట్టుకున్న ఈమె.. దీనికి కాంబినేషన్లో పోల్కా డాటెడ్ తో డిజైన్ చేసిన డీప్ రౌండ్ నెక్ కలిగిన బ్లౌజ్ ధరించి తన అందాలను ఫుల్ ఫిల్ చేసుకుందిహైదరాబాదులో సెప్టెంబర్ 7న జరిగిన సర్దార్- 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ కోసం ఇలా ముస్తాబయింది ఈ ముద్దుగుమ్మ. చీర కట్టులో నడుము అందాలతో చక్కగా ప్రేక్షకులను మైమరిపింప చేసిన ఆషికా రంగనాథ్ ఈ ఫోటోలకు క్యాప్షన్ గా సినిమాటిక్ గా ఉందా? హైదరాబాదులో సర్దార్ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ కోసం ఈ లుక్ అంటూ షేర్ చేసిన క్యాప్షన్ ఆకట్టుకుంటుంది. మొత్తానికి అయితే ఆషికా రంగనాథ్ షేర్ చేసిన ఈ లేటెస్ట్ అవుట్ ఫిట్ ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఇకపోతే ప్రీ రిలీజ్ ఈవెంట్లో తన అంద చందాలతో ఆషికా ఆకట్టుకున్న విషయం తెలిసిందే

పిఎస్ మిత్రాన్ దర్శకత్వంలో గతంలో వచ్చిన సర్దార్ మూవీకి సీక్వెల్ గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. తమిళ్ భాష స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీగా రాబోతున్న ఈ చిత్రాన్ని ప్రిన్స్ పిక్చర్స్, ఐవి ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై నిర్మించారు. ఇందులో కార్తీ సరసన రజీషా విజయన్ తన మునుపటి పాత్రనే తిరిగి పోషిస్తుండగా.. మాళవిక మోహనన్.. ఆషికా రంగనాథ్ ఈ చిత్రంలో అదనంగా చేరారు.. ఈ చిత్రానికి సిఎస్ సంగీతాన్ని అందిస్తుండగా .. జార్జ్ సి విలియమ్స్ సినిమాటోగ్రఫీ అందించారు. విజయ్ వెళకుట్టి ఎడిటింగ్ నిర్వహించారు. భారీ అంచనాల మధ్య సెప్టెంబర్ 10న రాబోతున్న ఈ సర్దార్ 2.. సర్దార్ కు మించి సక్సెస్ అందుకోవాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# 75 ఏళ్ల వయసులోనూ ఫిట్‌నెస్ ఐకాన్..

## మమ్ముట్టి యంగ్ లుక్



మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి సెప్టెంబర్ 7న 75వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ వయసులోనూ ఆయన ఫిట్‌నెస్, యంగ్ లుక్ చూసి సినీ పరిశ్రమ, అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. కండరాల బలం, శారీరక చురుకుదనం సహజంగా తగ్గే వయసులో కూడా ఆయన ఎంతో ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండటం వెనుక ఒక క్రమశిక్షణతో కూడిన జీవనశైలి ఉంది. పరిమితంగా ఆహారం తీసుకోవడం, క్రమం తప్పని వ్యాయామం, సరైన నిద్ర వంటి అలవాట్లే ఆయన ఫిట్‌నెస్ రహస్యాలుగా తెలుస్తోంది.

**సూర్యకు స్ఫూర్తినిచ్చిన మమ్ముట్టి**

తమిళ స్టార్ హీరో సూర్య సైతం మమ్ముట్టి ఆహారపు అలవాట్ల నుంచి స్ఫూర్తి పొందినట్లు గతంలో ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. "ఇష్టమైనది ఏదైనా తినొచ్చు, కానీ ఇష్టమొచ్చినంత తినకూడదు, కడుపు సగం నిండే వరకే తినాలి" అని మమ్ముట్టి తనకు సలహా ఇచ్చినట్లు సూర్య గుర్తుచేసుకున్నారు. పూర్తిగా మానేయడం కంటే, పరిమితంగా తినడమే మమ్ముట్టి డైట్‌లో కీలక సూత్రం.

**డైట్ ప్లాన్ ఎలా ఉంటుంది?**

కొన్ని నివేదికల ప్రకారం, మమ్ముట్టి నూనెలో వేయించిన పదార్థాలకు, చక్కెర, కొవ్వు ఎక్కువగా ఉండే ఆహారానికి దూరంగా ఉంటారు. పండ్లు, కూరగాయలు, గుడ్లు, చేపలు, నట్స్ వంటి పోషకాహారానికి ప్రాధాన్యత ఇస్తారు. ఉదయం అల్పాహారంలో ఓట్స్ జావ, గుడ్డులోని తెల్లసొన, బొప్పాయి, నానబెట్టిన బాదం వంటివి తీసుకుంటారు. మధ్యాహ్నం అన్నానికి బదులుగా ఓట్స్ పుట్టుతో పాటు తక్కువ మసాలాతో వండిన చేపల కూర తింటారు. రాత్రిపూట గోధుమ లేదా ఓట్స్ దోశలతో చికెన్ లేదా చేపల కూర తీసుకుని, తేలికపాటి ఆహారంతో సరిపెడతారు. ఆయన వ్యక్తిగత చెఫ్ చెప్పిన ప్రకారం, వేయించిన చేపల కంటే చేపల పులుసునే ఆయన ఇష్టపడతారు.

**వ్యాయామం, నిద్రకు అధిక ప్రాధాన్యం**

ఆహార నియమాలతో పాటు, మమ్ముట్టి రోజూ జిమ్‌లో వర్కౌట్లు చేస్తారు. వయసు పెరిగేకొద్దీ కండరాల బలం తగ్గకుండా ఉండేందుకు స్ట్రెంత్ ట్రైనింగ్, కార్డియో వ్యాయామాలు చేస్తుంటారు. ఫిట్‌నెస్ విషయంలో వ్యాయామం ఎంత ముఖ్యమో, శరీరానికి సరైన విశ్రాంతి కూడా అంతే అవసరమని ఆయన నమ్ముతారు. అందుకే, షూటింగ్ షెడ్యూల్స్ ఎంత బిజీగా ఉన్నా, సరైన సమయానికి నిద్రపోవడానికి అధిక ప్రాధాన్యం ఇస్తారు.

మమ్ముట్టి 75వ పుట్టినరోజు సందర్భంగా ఆయన కొత్త చిత్రం 'మేళా' టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఒకవైపు నటుడిగా రాణిస్తూనే, మరోవైపు ఆరోగ్యకరమైన జీవనశైలితో ఆయన ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

# పిఠాపురంలో అలా మొదలైంది..

## మళ్లీ ఫ్యామిలీ కథతో మహేష్ చంద్ర



ప్రేయసి రావే సినిమాతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న మహేష్ చంద్ర ఇప్పుడు మరో ఫ్యామిలీ కథతో వస్తున్నారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన పిఠాపురంలో అలా మొదలైంది సెప్టెంబర్ 18న థియేటర్లలోకి రానుంది. ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తోంది. టైటిల్ నుంచే కథకు పిఠాపురం నేపథ్యం ఉందని అర్థమవుతోంది. ప్రేమ, కుటుంబం, సరదా సన్నివేశాలతో పాటు తండ్రి, కూతురు మధ్య అనుబంధం ఈ కథలో ముఖ్యంగా ఉండబోతోంది. 00:05 / 02:25 రాజేంద్ర ప్రసాద్ ఇందులో కీలక పాత్రలో నటించారు. పృథ్వీరాజ్, కేదార్ శంకర్, మణిచందన, అన్నపూర్ణమ్మతో పాటు సన్నీ అఖిల్, విరాట్, జూనియర్ పవన్ కల్యాణ్, సాయి ప్రణీత్, శ్రీలు, ప్రత్యూష, రెహానా ఇతర




పాత్రల్లో కనిపించనున్నారు. ఒక కుటుంబంలో మనకు రోజూ ఎదురయ్యే మనుషులు, పరిస్థితులకు దగ్గరగా పాత్రలను రాసినట్టు దర్శకుడు చెబుతున్నారు. ఇప్పటి యువతకు చెప్పాల్సిన ఒక విషయాన్ని కూడా కథలో భాగంగా తీసుకున్నారట. మహేష్ చంద్ర పేరు చెప్పగానే చాలామందికి ప్రేయసి రావే గుర్తుకొస్తుంది. ప్రేమకథతో పాటు ఫ్యామిలీ ఎమోషన్స్ తో వచ్చిన ఆ సినిమా అప్పట్లో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పుడు కూడా ఆయన పూర్తిగా కుటుంబ కథనే ఎంచుకున్నారు. కాకపోతే ఈసారి తండ్రి, కూతురు బంధాన్ని కథలో హైలెట్ చేశారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌లో కూడా ఇంట్లో జరిగే సరదా గొడవలు, పెళ్లి చుట్టూ వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com